

# గ్రూప్ 2 పరీక్షలు ప్రశాంతం

వివరాలు లోపలి పేజీల్లో..

వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
సోమవారం 16, డిసెంబర్ 2024 16 పేజీలు

# వరి కొయ్యలకు నిప్పు.. భూసారానికి.. ముప్పు



నిప్పు పెట్టడంతో భూమిలో నశిస్తున్న వాన పాములు,సూక్ష్మజీవులు, పోషకాలు...

పర్యావరణానికి పెనుముప్పు వాటిల్లుతోందని పర్యావరణ వేత్తల ఆవేదన...

వరి కొయ్యలకు నిప్పంటించబోయి ఒళ్ళు కాలి ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న గిరిజన మహిళ..

రైతులకు అవగాహన కల్పించడంలో వ్యవసాయ శాఖ అధికారులు విఫలమయ్యారని ప్రజల ఆరోపణలు..


## పెరుగుతున్న కాలుష్యం...

**ములుగు జిల్లా, ప్రభాతవార్త :** ఖరీఫ్ పంటలో వరి సాగు చేసిన రైతులు ఖరీఫ్ పంట నూర్పిడి అనంతరం పంటచేలో ఉన్న వరి కొయ్యలను కాల్చి వేస్తున్నారు.ఇలా కాల్చివేయడంతో భూమిలో ఉండే వానపాములతో సహా అనేక సూక్ష్మ పోషకాల సమతుల్యం దెబ్బతినే ప్రమాదం అధికంగా ఉంది. ఇప్పటికే జిల్లాలోని రైతులు అనేక విధాలుగా రసాయనిక ఎరువులు వాడి భూమి నిస్సారమయ్యే విధంగా అవగాహన రాహిత్యంతో వ్యవసాయం చేస్తున్నారు. జిల్లాలో వ్యవ సాయ శాఖ అధికారులు ఉన్న మాటే కానీ వరి కొయ్యలని కాల్చకుండా భూమిలోనే అంతర కృషితో కలియదున్ని ఎరువుగా ఎలా మార్చుకోవాలో తెలియజెప్పే సమా వేశాలు పెద్దగా నిర్వహించడం లేదని ఆరోప ణలు రైతుల నుంచి వినపడు తున్నాయి. పూర్తి గిరిజనుల ప్రాంతమైన ములుగు జిల్లాలో వ్యవసాయ శాఖ అధికారులు తీరు ఉత్సవ విగ్రహాలను తలపిస్తోందని ఆరోపణలు వినబడుతున్నాయి.

వరి కొయ్యలను రైతులు కాల్చడంతో అనేక సమస్యలు వస్తున్నాయి. వాయుకాలుష్యం ఏర్పడి ఊపిరితిత్తుల సమస్యలు తలెత్తుతున్నాయి.పొగతో ఊపిరి ఆడక రైతులు అస్వస్థ పాలైన సందర్భాలూ ఉన్నాయి. పర్యావరణ సమతుల్యం దెబ్బ తిని, భూసారానికి ముప్పుగా మారుతోందని నిపుణులు చెబుతున్నారు.పైగా పంటలకు ఉపయోగపడే సూక్ష్మ క్రిములు నశించి పోతున్నాయని శాస్త్రవేత్తలు అంటున్నారు. ములుగు జిల్లాలో వానాకాలం సీజన్ కోతలు ముగిసిపోవడంతో యాసంగి సాగుకు రైతులు సిద్ధమవుతున్నారు.ఈ ఖరీఫ్ సీజన్ లో జిల్లాలో లక్ష ఎకరాలకు పైగా వరి సాగు సాగు చేశారని ఆఫీసర్లు ఖరీఫ్ ప్రారంభంలో అంచనా వేశారు. ప్రస్తుతం రబీ సాగు పంటలలో భాగంగా మడికట్లలో వరి కొయ్యలు మురిగిపోయేందుకు కొందరు రైతులు సింగిల్ సూపర్ పాస్పోట్ వాడుతున్నారు. పర్యావరణం, భూమిలో సూక్ష్మ పోషకాల పరిరక్షణ పై అవగాహన లేని

2 లో..

3వ పేజీలో...



# ఆర్థిక సంక్షోభంలో.. రైస్ మిల్లర్లు

యాసంగిలో సైతం సన్నధాన్యం సాగు అంటుండటంతో ఆందోళనలో మిల్లర్లు

మిల్లర్ల పై వచ్చే అపవాదు ఎవరి పాపం ?

ధాన్యం కోతలు విధిస్తున్నారనీ విమర్శలు



6వ పేజీలో...

# మెడి(కిల్)కల్.. దందా..?

## పేరుమోసిన మందుల షాపులో.. నకిలీ మందుల విక్రయాలు ?

నమ్మకం ముసుగులో భారీ మోసం

బ్రాండెడ్ మందుల పేరుతో జనరిక్ మందులు

అమాయకులకు అంటగడుతున్న మార్కెట్ మందులు

మందుల కొనుగోళ్లకు బిల్లులు ఇవ్వని నిర్వాహకులు

విచ్చల విడిగా షెడ్యూల్ హెచ్ డ్రగ్స్ అమ్మకాలు

మామూళ్ల మత్తులో ములుగు జిల్లా డ్రగ్ అధికారులు

**ములుగు, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలో ఓ పేరు మోసిన మందుల షాపులో నిర్వాహకులు నకిలీ మందులు విక్రయిస్తున్నారనే ప్రచారం జరుగుతుంది. నమ్మకం ముసుగులో రోగులకు నకిలీ మందులు విక్రయించి ప్రజల ఆరోగ్యంతో మెడికల్ దందా చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. అర్హత లేని వ్యక్తులు కొంత మంది మందుల షాపులో పనిచేస్తూ తమ ఇష్టానురీతిలో రోగులకు మందులు ఇస్తున్నారని తెలిసింది. ఎప్పటికప్పుడు డ్రగ్ ఇన్స్పెక్టర్ మెడికల్ షాపులను తనిఖీ చేయాల్సి ఉండగా వారు ఇచ్చే మాముళ్ల మత్తులో తూగుతున్నారు.

# వరి కొయ్యలకు నిప్పు... భూసారానికి ముప్పు...

## (మొదటి పేజీ తరువాయి..)

మరికొందరు రైతులు వాటిని కాల్చి వేస్తున్నారు. ఇలా వరి కొయ్యలను కాల్చి వేయడం మంచిది కాదని అగ్రికల్చర్ ఆఫీసర్లు క్షేత్రస్థాయిలో సమావేశ నిర్వహించి చిన్నకారు,సన్నకారు గిరిజన రైతులకి అవగాహన కల్పించే దిశగా అడుగులు పడడం లేదని విమర్శలు వెలువెత్తుతున్నాయి.దీంతో ఆ రైతులకు లాభం కంటే నష్టాలే ఎక్కువని శాస్త్రవేత్తలు అంటున్నారు.పంటకి మేలు చేసే వాన పాముల వంటి సూక్ష్మజీవులు చనిపోతాయి...వరి కొయ్యలను కాల్చడం వల్ల భూమిలో ఉన్న వానపాములు చనిపోతాయి. అంతేకాకుండా వాయు కాలుష్యం ఏర్పడుతోంది. ఈ కొయ్యలు కాల్చిన సమయంలో వచ్చిన పొగతో రైతులకు ఊపిరితిత్తుల సమస్యలతో అనారోగ్యం కలుగుతుంది.ఈ వేడి కారణంగా నేలలోని నత్రజని, ఫాస్పరస్, పొటాషియం వంటి పోషకాలు ఆవిరైపోతాయని, భవిష్యత్లో పండించే పంటలకు ఇవి అందుబాటులో ఉండవని పేర్కొంటున్నారు.మట్టిలోని సూక్ష్మ జీవులు నాశనమై భూమి సమతుల్యం కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.నేలలో తేమ శాతం తగ్గిపోయి,నీటి నిల్వ సామర్థంపై ప్రభావం చూపుతుందని అంటున్నారు.వరి కొయ్యలను భూమిలో కలియ దున్నితేనే మేలు..వరి కొయ్యలను కాల్చకుండా కలియ దున్నితేనే నేలలో పోషకాలతో పాటు సేంద్రియ కర్బన శాతం పెరిగి నేలలో సారం మరింత పెరుగుతుంది. వరి కొయ్యలను కుళ్లిపోయేలా చేస్తే పంటలకు సేంద్రీయ ఎరువుగా పని చేస్తుంది. ఇందుకోసం ఎకరం పొలానికి 150 కిలోల సింగిల్ సూపర్ ఫాస్పేట్(ఎస్ఎస్పీ)ను ఎకరం పొలంలో చల్లి కలియ దున్నితే తొందరగా కొయ్యలు మురిగి నేల సారవంతమవుతుంది. వరి గడ్డిని సేకరించి, ముడి పదార్థంగా చేసుకొని కంపోస్ట్ పద్ధతిలో సేంద్రియ ఎరువుగా మార్చుకోవచ్చని కొన్ని సందర్భాలలో అగ్రికల్చర్ ఆఫీసర్లు చెప్పారని రైతులు అంటున్నారు.వరి కొయ్యల వంటి పంటల అవశేషాలతో నేలలో సారం పెరగడంతో పాటు పర్యావరణ సమతుల్యత దెబ్బతినకుండా కాపాడవచ్చు.జిల్లాలో పలుచోట్ల రైతులు వరి పంట అవశేషాలను కాల్చి వేస్తున్న ఘటనలపై ప్రభాత వార్త ప్రతినిధి వ్యవసాయ శాఖ అధికారుల నుండి సమాచార సేకరణకు చరవాణిలో పలమార్లు ప్రయత్నించగా అధికారులు ఎవరు అందుబాటులోకి రాలేదు.వరి కొయ్యలకు నిప్పు పెట్టబోయి ప్రమాదంలో పడ్డ గిరిజన మహిళ రైతు పరిస్థితి దారుణం.. కొర్స.నరసింహమూర్తి, ఆదివాసి నవనిర్మాణ సేన వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు.వరి పొలంలో మహిళకు నిప్పు అంటుకొని తీవ్ర గాయాలు అయ్యాయి.మెరుగైన చిత్స కోసం ములుగు ఆసుపత్రికి తరలించారు. యాసంగి పంట వేసుకునే సమయం కావడంతో రైతులు త్వరిత గతిన కోతలు కోయడం జరుగుతోంది. ఈ క్రమంలో బర్లగూడెం గ్రామానికి చెందిన చిచ్చడి కళావతి (55) డిసెంబర్ 11న తన పొలంలో ఉన్న వరి గడ్డిని కాల్చడానికి నిప్పు పెట్టడం జరిగింది. తమ పొలానికి ఆనుకోని మరొక రైతు పొలం ఉంది. అందులో ఆ రైతు వరి కోసి తన పొలంలోనే ప్లాస్టిక్ బరకంలో పోసి కనబడకుండా గడ్డి పై నుండి వేశారు. ఇది గమనించని మహిళా రైతు కళావతి తన పొలంలో నిప్పు పెట్టింది. నిప్పు మండుకుంటూ ప్రక్కనే ఉన్న వేరొక రైతు పొలానికి పాకి వరి దాన్యానికి అంటుకున్నది. ఇది గమనించిన కళావతి దాన్యానికి అంటుకున్న మంటను ఆర్పే క్రమంలో ప్లాస్టిక్ బరకానికి ఉన్న మంట కళావతికి అంటుకున్నది. దీనితో కళావతి శరీరంతో పాటు పొట్ట భాగం తీవ్రంగా కాలిపోయింది.ప్రాథమిక చికిత్స కోసం సమీపంలోని వెంకటాపురం ప్రభుత్వ తరలిస్తే,పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం ప్రయత్నిస్తున్నారు.వరి కొయ్యలకు నిప్పు పెట్టబోయి ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని ఒళ్ళు కాలిన సంఘటన దారుణం.వరి కొయ్యలను నిప్పు పెట్టవద్దని ప్రజలకు తెలియజేయడంలో వ్యవసాయ శాఖ అధికారులు విఫలం. అధికారుల నిర్లక్ష్య ధోరణి వలనే నిరక్షరాస గిరిజన మహిళ రైతు వరి కొయ్యలకు నిప్పు పెట్టబోయి, ప్రమాదంలో ఒళ్ళు కాలి ప్రాణాలతో కొట్టుమిట్టాడుతోంది.ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు గ్రామాలలో వరి కొయ్యలను కాల్చి వేయకుండా భూమిలో కలియదున్నితే వచ్చే లాభాలను గిరిజన, చిన్న కారు సన్న కారు రైతులకు క్షేత్రస్థాయిలో వివరిస్తే కొంత మార్పు వచ్చే అవకాశం ఉంది.వ్యవసాయ అధికారులు రైతులకు ఎప్పటికప్పుడు వ్యవసాయంలో శాస్త్రీయ విధానాల పైన అవగాహనా కలిగించాలి. ఆధునిక వ్యవసాయం లో అన్నదాతలకు మెలుకువలు నేర్పించాలి. రసాయన ఎరువులు వాడకాన్ని తగ్గిస్తూ,సేంద్రియ పద్ధతుల్లో ఎలా సాగు చేయాలనేది రైతులకు సూచనలు ఇవ్వాలి.వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలి. తుమ్మల.వెంకటరెడ్డి తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు..క్షేత్రస్థాయిలో గ్రామాలలో రైతులకు వరి కొయ్యలను తగలపెట్టకుండా రైతులకు అవగాహన కల్పించాలి.తెలంగాణ రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించకపోవడంతో, రైతులకు తెలియక వరి కొయ్యలను తగలబెడుతున్నారు. ఇతర రాష్ట్రాలలో ఢిల్లీ హర్యానా పంజాబ్ రాష్ట్రాలలో కాలుష్యం పెరుగుతుందని అక్కడ రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అవగాహన కల్పిస్తున్నారు.తగలబెట్టడం వలన, రైతులకు దిగబడి కూడా రావట్లేదు. భూమిలో సారవంతం అంతా పోయి చౌడు తేలడం వలన రైతులకు దిగుబడి రాక ఆర్థికంగా నష్టపోతున్నారు.ఈ దిశగా వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాలలో సమావేశాలు నిర్వహించాలి.పూర్తి ఏజెన్సీ ప్రాంతమైన జిల్లాలో రైతులకి క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తే వరి కొయ్యలను తగలబెట్టడం వంటి సంఘటనలు పునరావృతం కావు.



# ఆదివాసి సాంప్రదాయ సంస్కృతులు ఉట్టిపడేలా టూరిజం అభివృద్ధి

### ఆదివాసి వంటకాలను రుచిచూసిన జిల్లా కలెక్టర్

### ఆదివాసీలతో కలిసి సాంప్రదాయ నృత్యంలో పాల్గొన్న కలెక్టర్ జితేష్ వి పాటిల్

దుమ్ముగూడెం. ప్రభాతవార్త



ఆదివాసి సాంస్కృతి సాంప్రదాయాలం ఉట్టిపడేలా దుమ్ముగూడెం మండలంలోని బొజ్జికుప్ప పాత నారాయణరావుపేట గ్రామాల్లో టూరిజం అభివృద్ధి చెందేలా కృషి చేస్తామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు ఆదివారం సాయంత్రం దుమ్ము గూడెం మం డలంలోని మారు మూల గ్రామాలైన



బొజ్జికుప్ప నారాయణ రావుపేట గ్రామాలను ఆయన సందర్శించారు ఈ ప్రాంతంలో టూరిజం అభివృద్ధికి ఎంతో అవకాశం ఉందని ఆదివాసి సాంప్రదాయాల ప్రకారం అప్పటి వంటకాలు మట్టి ఇల్లు చేపల చెరువులు విల్లంబులు గిరిజన నృత్యాలు తో టూరిస్టులను ఆకర్షించేలా ఈ ప్రాంతం అభివృద్ధి చేసుకోవాలని అందుకు ప్రభుత్వ సహాయ సహకారాలు ఉంటాయని ఆ గ్రామాల ప్రజలకు తెలిపారు వచ్చే ముక్కోటి సంక్రాంతి పర్వదినాల సందర్భంగా భద్రాచలం పర్ణశాల వచ్చే యాత్రికులు బొజ్జికుప్ప నారాయణరావుపేట వచ్చే విధంగా ప్రయత్నం చేస్తామని ఈ లోపు ఈ ప్రాంతంలోని టూరిస్టులను ఆకర్షించేలా పలు అభివృద్ధి పనులు చేయాలని ఆయన గ్రామస్తులకు అధికారులకు తెలిపారు తొలుత ఆ గ్రామాలకు వచ్చిన జిల్లా కలెక్టర్ కు సాంప్రదాయ ఆదివాసి కొమ్ము నృత్యాలు తో ఆదివాసీలు స్వాగతం పలికారు వారితో కలిసి జిల్లా కలెక్టర్ ఆదివాసి సాంప్రదాయ నృత్యాన్ని చేశారు ఆదివాసీలు జరుపుకునే విధంగా మంటలు వేసి మంటల చుట్టూ వారితో కలిసి నృత్యం చేశారు అనంతరం ఆదివాసీలు వంటకాలు అయిన రాగి జావ జొన్న జావ గటక పచ్చికూర బొద్దు కూర అలిచంద పప్పు పచ్చిపులుసు పెసరపప్పు బొద్దుకూరలో ఎండి చేపలు పచ్చిచేపల పులుసు తదితర సాంప్రదాయ వంటకాలను ఆయన రుచి చూశారు గిరిజనులు తయారు చేసిన విల్లంబులు మంచెలు ఉయ్యాల బొజ్జకుప్ప చెరువులో బోటు షికారు జిల్లా కలెక్టర్ ను ఆకర్షించాయి ఈ ప్రాంతం టూరిస్టులను ఆకర్షించేలా రేలా పాటలు పరిశుభ్రమైన వంటకాలు అందించాలని గ్రామస్తులకు తెలిపారు కలెక్టర్ సూచన మేరకు ఆ గ్రామాల్లో చేపల చెరువులు మంచెలు ఉయ్యాల మట్టి ఇల్లు నిర్మించుకుంటున్నారు టూరిజం అభివృద్ధి చెందితే ఈ ప్రాంత ప్రజలు కూడా ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని ఆయన గ్రామస్తులకు తెలిపారు ఈ కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీవో హేమంతి ని గిరిదావర్ కల్లూరి వెంకటేశ్వరరావు గ్రామ పెద్దలు కూరం బొర్రయ్య కూరం వెంకటేష్ కొమరం ముద్దరాజు పలువురు బొజ్జకుప్ప పాత నారాయణరావుపేట గ్రామస్తులు పాల్గొన్నారు

# ఛత్తీస్‌గఢ్ ఆదివాసి గ్రామాలపై డ్రోన్ దాడుల కలకలం

### ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ గిరిజనుల జీవనం

చర్ల : డిసెంబర్ 15, ప్రభాతవార్త :

ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో మావోయిస్టులకు భద్రతా బలగాల మధ్య నిత్యం భీకర పోరు సాగుతుంది. మావోయిస్టుల ఉనికి తెలుసుకునేందుకు అక్కడ పోలీసు అధికారులు డ్రోన్లను ఉపయోగిస్తున్నారు. మావోయిస్టుల స్థావరాలనే లక్ష్యంగా చేసుకొని డ్రోన్ దాడులకు పాల్పడుతున్నారు. ఈ డ్రోన్ దాడుల కారణంగా ఆదివాసి గ్రామాల ప్రజలు భయాందోళనలకు గురౌతున్నారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం లోని సుక్మా, బీజాపూర్ జిల్లాలలో ఆదివాసి గ్రామాలపై భద్రతా బలగాలు నిత్యం డ్రోన్ రాకెట్ లాంచర్లతో దాడులు నిర్వహిస్తుండటంతో అక్కడి ఆదివాసీలు భయాందోళన నడుమ జీవనం సాగిస్తున్నారు. సుక్మా జిల్లాలోని రాయగూడెం బీజాపూర్ జిల్లా పామేడు పోలీస్ స్టేషన్ పరిధిలోని గొమ్ముగూడెం గ్రామాలలో నూతనంగా ఏర్పాటు చేసిన బేస్ క్యాంపుల నుండి పెద్ద ఎత్తున రాత్రి పగలు తేడా లేకుండా డ్రోన్ల రాకెట్ లాంచర్లతో ఆదివాసి గ్రామాలపై దాడులకు పాల్పడుతున్నారని ఆదివాసీలు



అందోళన చెందుతున్నారు. ఏకపక్షంగా వ్యవహరిస్తూ అడవులను ఆదివాసీలకు కాకుండా చేయడం ఎంత వరకు సమంజసమని నిలదీస్తు న్నారు. బాంబ్ దాడుల వల్ల పంట పొలాలు నాశనం అవుతున్నాయని వాపోతున్నారు. అత్యంత దారుణంగా గ్రామాలపై పడి ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆదివాసీలు వాపోతున్నారు. మావోయిస్టులతో ఎటువంటి సంబంధాలు లేని వారిని సైతం బేస్ క్యాంపుల దగ్గరకు తీసుకువెళ్లి రోజుల తరబడి అదుపులో ఉంచి పోలీసులు నానా చిత్రహింసలకు గురి చేస్తున్నారని ఆయా



గ్రామాల ఆదివాసీలు ఆరోపిస్తున్నారు. రాకెట్ లాంచర్లతో మరు భూమిని యుద్ధభూమిగా మారుస్తున్నారని స్వతంత్ర భారతావనిలో స్వేచ్ఛగా బ్రతకలేక గిరిజనులు నలిగిపోతున్నారని ఆదివాసీ సం ఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. కరువ మం టే కప్ప కోపం విడువ మంటే పాము కోపం అన్న చందంగా అటవీ గ్రామాల ప్రజల జీవితా లు అటు పోలీసులకు ఇటు మావోయి స్టులకు మధ్య నలిగిపోతున్నాయని ఇకనైనా ఉన్నతాధి కారులు చొరవచూపి అడవితల్లిని నమ్ముకొని జీవనం సాగిస్తున్న ఆదివాసీలను కాపాడాలని కోరుతున్నారు.

# డిసెంబర్ 19 ఛలో హైదరాబాద్ జయప్రదం చేయండి

**-జిఎంపిఎస్ జిల్లా**

**కార్యదర్శి పరికి మధుకర్**

*నెక్కొండ, డిసెంబర్ 15, ప్రభాతవార్త*

గొల్లకురుమల హక్కుల సాధనకై డిసెంబర్ 19 ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గొర్రెల మేకల పెంపకందార్ల సంఘం(జిఎంపిఎస్) జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ గొల్లకురుమలకు పిలుపునిచ్చారు. ఆదివారం వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని గెస్ట్ హౌస్ దగ్గర గొల్లకురుమలకు రెండు లక్షల రూపాయల నగదు బదిలీ చేయాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 19న ఇందిరా పార్క్ ముందు నిర్వహించే ధర్నాకు సంబంధించిన కరపత్రాలను జిల్లా కార్యదర్శి పరికి మధుకర్, మండల ముఖ్య నాయకులతో ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో జిల్లా పిఎంపిఎస్ కార్యదర్శి పరికి మధుకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే గొల్లకురుమలకు రెండు లక్షల రూపాయలు నగదు బదిలీ చేస్తామని హామీ ఇచ్చిందని, హామీని మరిచిందని అన్నారు. ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తదితర సమస్యలు



పరిష్కరించాలని గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం ఆధ్వర్యంలో డిసెంబర్ 19న ఇందిరా పార్క్ ముందు ధర్నా నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి గొల్ల కురుమలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గొర్రెల, మేకల పెంపకందార్ల సంఘం జిల్లా కమిటీ సభ్యులు కంచ ఐలయ్య, నెక్కొండ మాజీ ఉపసర్పంచ్ దేవనబోయిన వీరభద్రయ్య, బోళ్ల భూపాల్, బండారి ఐలయ్య, బీరం రమేష్, కేశబోయిన కుమార్, రేకుల అశోక్, బండారి రాకేష్, రాపాక విజేందర్, కుక్కల రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సంక్షోభంలో రైస్ మిల్లర్లు ?

**యాసంగిలో సైతం సన్నధాన్యం సాగు**
**అంటుండటంతో ఆందోళన లో మిల్లర్లు**
**మిల్లర్ల పై వచ్చే అపవాదు ఎవరి పాపం ?**
**ధాన్యం కోతలు**
**విధిస్తున్నారనీ విమర్శలు**
**67 కిలోల బియ్యం**
**సాధ్యమయ్యే పనేనా ?**
**కేంద్ర ప్రభుత్వ విధానాలతో**
**నష్టాల ఊబిలో**
**కూరుకు పోతున్నామంటున్న**
**రైస్ మిల్లర్ల యజమానులు**

*ములుగు, డిసెంబర్ 15, ప్రభాతవార్త :*

కేంద్ర ప్రభుత్వ విధానాల కారణంగా రైస్ మిల్లర్లు ఆర్థిక సంక్షోభంలో కూరుపోతున్నారు. ఈ మేరకు రైస్ మిల్లర్ల దీన పరిస్థితిని రైస్ మిల్లర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకుపోతున్నారు. రాష్ట్రంలోనే ములుగు రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్ కుమార్ గత నెలలో సివిల్ సప్లై కమీషనర్‌కు మిల్లర్ల దుస్థితిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకుపోయారు. ప్రభుత్వం ఇటీవల మిల్లర్లపై పెట్టిన ఆంక్షలతో బెంబేలెత్తిన మిల్లర్లు కొద్ది రోజులు సిఎంఆర్ ధాన్యం దిగుమతి చేసుకోమని చేతులెత్తారు. ములుగు జిల్లాలో ఖరీఫ్ సీజన్‌లో రైతులు 1638, 1224 సన్నరకం ధాన్యం అధిక మొత్తంలో సాగుచేయడం జరిగింది. అయితే ఈ రకం ధాన్యం తెగుళ్ల సోకడం, అకాల వర్షాలు కురువడంతో నూక శాతం ఎక్కువగా వస్తుండటంతో మిల్లర్లు ఈ ధాన్యం దించుకోవడంలో విముఖంగా ఉన్నారు. అసోసియేషన్ అధ్యక్షులు సన్న ధాన్యం నూక అవుతుందనే విషయంలో అధికారులు సైతం పరీక్షలు నిర్వహించి ప్రభుత్వానికి నివేదికలు అందజేసినట్లు సమాచారం. దీనితో మిల్లర్ల పరిస్థితిని ప్రభుత్వం అర్థం చేసుకొని వారికి న్యాయం చేస్తుందా అనేది చర్చనీయాంశం. 1638, ఎంటియు 1224 సన్న రకాల కారణంగా నూక శాతం అధికంగా వస్తుందని తెలంగాణ రాష్ట్రంలోనే ములుగు జిల్లాలో మిల్లర్లు సిఎంఆర్ ధాన్యం తీసుకోమని కొద్ది రోజులు ఖరాఖండిగా ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల మిల్లర్లు కలిసి రాకపోవడంతో



ఎట్టకేలకు ప్రభుత్వ అధికార యంత్రాంగం మిల్లర్లను సిఎంఆర్ ధాన్యం దించుకోవాలని కోరడంతో వారు సమ్మతించారు. సన్న ధాన్యం క్వింటాలు ధాన్యంకు 67 కిలోల బియ్యం పెట్టాలని ప్రభుత్వం ఆదేశం మేరకు సివిల్ సప్లై అధికారులు మిల్లర్లను ఆదేశించడంతో మిల్లర్లు ఆందోళన చెందుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో మిల్లింగ్ చార్జీలు కోట్లాది రూపాయలు మిల్లర్లకు చెల్లించాల్సి ఉండగా, ఆ బకాయిలను ఇంత వరకు చెల్లించకపోవడంతో మిల్లర్లు ఆర్థికంగా నష్టపోతున్నామని ఆవేదన చెందుతున్నారు. కోట్లాది రూపాయలు బ్యాంకు రుణాలు తీసుకొని మిల్లులు ఏర్పాటు చేసిన తరుణంలో కేంద్ర ప్రభుత్వ విధి విధానాల కారణంగా మిల్లర్లు ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నికల ముందు ఇచ్చిన వడ్లకు బోనస్ హామీని నిలుపుకుంటుంది. ఈ మేరకు ధాన్యం డబ్బులు రైతుల ఖాతాలో పడిన వెంటనే బోనస్ డబ్బులు రూ. 500 రైతుల ఖాతాల్లో జమ అవుతుండటంతో రైతుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిస్తుంది. అయితే ఈ ఖరీఫ్ సీజన్‌లో సన్న ధాన్యం తెగుళ్ల బారిన పడటం, అకాల వర్షం కారణంగా వడ్లు నూక కావడం , కాయ తాలు కావడంతో రైతులు సిఎంఆర్ సెంటర్‌కు తీసుకురాగా ఆ ధాన్యం కాంటా వేసి మిల్లర్లకు తరలించగా ధాన్యం ఎఫ్ఏక్యూ నిబంధనల ప్రకారం లేకపోవడం, నూకలు కావడంతో మిల్లర్లు క్వింటాలుకు కనిష్టంగా మూడు కిలోల నుండి గరిష్టంగా 6 కిలోల వరకు కోతలు విధిస్తున్నారు. అయితే ఈ విషయంలో రైతులు, రైతు సంఘాలతో పాటు అధికారులు సైతం మిల్లర్లు రైతులను దోపిడి చేస్తున్నారని అనడంతో ఈ పాపం ఎవరిదని వారు ప్రశ్నిస్తున్నారు. మెజార్టీ రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యం వరికోతలు చేసిన సమయంలో వడ్లను పాడి క్లీనర్ల ద్వారా పరిశుభ్రంగా తయారు చేసి, కాయతాలు, చెత్త చెదారం ఉన్నప్పటికీ వాటిని తొలగించక కొద్దిపాటి నిర్లక్ష్యానికి భారీ మూల్యం చెల్లించక తప్పడం లేదు. అయితే ధాన్యం నుండి క్వింటాలుకు 67 కిలోల బియ్యం రాకపోవడంతో తాము నష్టపోయే పరిస్థితి నెలకొందని మిల్లర్లు ఆవేదన చెందుతున్నారు. సిఎంఆర్ ధాన్యం విషయంలో కేంద్ర ప్రభుత్వ విధి విధానాల వలన రైస్ మిల్లర్లు ఆర్థికంగా నష్టపోయే దుస్థితి నెలకొంది. తమ సమస్యను పట్టించుకోక తమపై ప్రతి ఒక్కరు రైతులను దోపిడి చేస్తున్నారని పేర్కొంటుండటం తమను బాధిస్తుందని రైస్ మిల్లర్లు అంటున్నారు. ఈ నేపథ్యంలో ములుగు జిల్లాలో కొంత మంది మిల్లర్లకు తరుగు లోటు వచ్చిన ధాన్యం కొనుగోలు చేసి అందులో కలిపిన మిల్లర్లు సైతం ఉన్నారు. సిఎంఆర్ ప్రారంభమైనప్పటి నుండి రైస్ మిల్లర్లకు మిల్లింగ్ చార్జీలు చెల్లించకపోవడంతో మిల్లర్లు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. కొంత మంది రైస్ మిల్లర్లు ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక బ్యాంకు కిస్తీలు చెల్లించలేకపోతున్నామని, అప్పులు చేయాల్సి వస్తుందని వారు ఆవేదన చెందుతున్నారు.

**రైస్ మిల్లర్లను ప్రభుత్వాలు ఆదుకోవాలి**
**సిఎంఆర్ మిల్లింగ్ చార్జీలు వెంటనే చెల్లించాలి**
**రైతులకు బోనస్ రూ.500లు చెల్లించడం హర్షణీయం**
**రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్**



రైస్ మిల్లర్లకు రావాల్సిన మిల్లింగ్ చార్జీల బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని ములుగు జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్ కోరారు. ఒక్కొక్క మిల్లుకు అధిక మొత్తం మిల్లింగ్ చార్జీలు పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. ప్రభుత్వం ఖరీఫ్ సీజన్‌లో పండించిన సన్న రకం ధాన్యం కు ఇచ్చిన మాట ప్రకారం రైతులకు బోనస్ చెల్లించడం హర్షణీయమని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో యాసంగిలో పండించే సన్నాలను ప్రజలు తినరని, సన్నాల సాగు విషయంలో ప్రభుత్వం పునరాలోచించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. యాసంగిలో దొడ్డు వడ్లు 1010 రకం సాగు చేస్తే రైతులకు సాగు ఖర్చు తక్కువగా వస్తుందని, దిగుబడి ఎక్కువగా వచ్చి రైతులు ఆర్థికంగా నిలదొక్కుకుంటారని అన్నారు. అలాగే మిల్లర్లు కూడా వేరే దేశాలకు ఎక్స్‌పోర్టు చేసుకునే అవకాశం ఉంటుందని ప్రవీణ్ తెలిపారు. యాసంగి సాగులో సన్న రకం ధాన్యం విషయంలో ప్రభుత్వం పునరాలోచించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి

*నెక్కొండ, డిసెంబర్ 15, ప్రభాతవార్త*



నెక్కొండ మండలం మడిపల్లి గ్రామానికి చెందిన నరేష్ నవ్యల వివాహ రిసెప్షన్ వేడుకకి హాజరై నూతన వధూవరులను నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నెక్కొండ పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, పెండెం రామానంద్, మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పట్టణ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట కోర్టు ఏజీపీ బండి శివకుమార్, మండల పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు, ఈదునూరి సాయికృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రావుల మహిపాల్ రెడ్డి, బొమ్మెరబోయిన రమేష్, ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు మాదాటి శ్రీనివాస్, పోలిశెట్టి భాను తదితరులు పాల్గొన్నారు.

## అట్రాసిటి కేసులో నిందితులను వెంటనే అరెస్టు చేయాలి

**-ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ధర్నా**

**శాంతింప చేసిన నూతన ఎస్ఐ**

*నల్లబెల్లి, డిసెంబర్ 15, ప్రభాతవార్త*



ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసులో నిందితులను అరెస్టు చేయకుండా పోలీస్ శాఖ జాప్యం చేస్తుందని ఆరోపిస్తూ మండల కేంద్రంలోని ఆదివారం ప్రధాన రహదారిపై ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులు బట్టు సాంబయ్య, బొట్ల నరేష్, బొట్ల ప్రతాప్ మాట్లాడుతూ గత మూడు నెలల క్రితం దసరా పండుగ ఊరేగింపు కార్యక్రమంలో మండలంలోని కన్నారావుపేట గ్రామానికి చెందిన మాదిగ సామాజిక వర్గానికి చెందిన కలకోటి గణేష్, కలకోటి రాజేష్ అశోక్‌లపై ఇదే గ్రామానికి చెందిన పసుల సహదేవ్‌తో పాటు మరికొందరు కులం పేరుతో దూషించి దళితులపై దాడి చేసిన సంఘటనపై అప్పుడే కేసు నమోదు అయినప్పటికి ఇప్పటి వరకు పోలీస్ శాఖ ఉన్నతాధికారులు సంబంధిత నింధితులను అరెస్టు చేయకపోవడం పట్ల ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నించారు. నిందితులను వెంటనే అరెస్టు చేయకపోయినట్లయితే నిరసన కార్యక్రమంతో పాటు దశల వారిగా ధర్నాలు నిర్వహిస్తామని వారు పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్ఐ వీ.గోవర్ధన్ ధర్నా చేస్తున్న కార్యక్రమం వద్దకు వెళ్లి బాదితులతో పాటు ప్రజా సంఘాల నాయకులతో మాట్లాడి శాంతింప చేశారు. తక్షణమే పోలీసు ఉన్నతాధికారులు నింధితులను అరెస్టు చేయాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రవి ప్రశాంత్, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## జయముఖిలో ముగిసిన వర్క్‌షాప్

*చెన్నారావుపేట, డిసెంబర్ 15, ప్రభాతవార్త*

జయముఖి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏఈఐసిటిఈ అటల్ ఈఈఈడిపార్టెంట్ సంయుక్త ఆధ్వర్యంలో ఆధ్యాపకులకు నూతన ఆవిష్కరణ అయినా ఆర్గిపిషియల్ ఇంటలిజెంట్ అప్లికేషన్ ఇన్ రైనబుల్ ఎనర్జీ సోర్స్‌పై జరిగిన అన్లైన్ వర్క్‌షాప్ ఘనంగా ముగిసింది, ఈ సందర్భంగా డాక్టర్ ఎంఎం ఇర్ఫాన్ మాట్లాడుతూ ఎక్స్‌ప్లైనబుల్ ఏఐ రెన్వేబుల్ ఎనర్జ మీద పరవ్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ప్రొ.యోగేష్ మాట్లాడుతూ డెవలప్మెంట్ ఏఐ/ఎంఎల్ మోడల్స్ ఫర్ రిన్వేబుల్ ఎనర్జీ అప్టిమైజేషన్‌పై అధ్యాపకులకు క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో జయముఖి కళాశాల యాజమాన్యం చంద్రశేఖర్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ వీ.జానకి, వైస్ ప్రిన్సిపాల్ డా.పి.శ్రీనివాసరావు, డీన్ అకడమిక్ హమీద్‌పాషా, సియస్ ఈహెడ్ డాక్టర్ సోసేమేరి, డాటా సైన్స్ హెడ్ డా.పున్నం చందర్, వరుణన, డా.సంధ్యారాణి, డా.జవహార్, డా.పున్నంచందర్, డా.విష్ణు, అనిల్, కన్వీనర్ రాజు, డా.శ్రీరామ్, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.




## వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ సెక్రటరీగా కలికోట శ్రీనివాస్

*కాటారం, డిసెంబర్ 15, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలకేంద్రానికి చెందిన కలికోట శ్రీనివాస్‌ను 2025సంవత్సరంనకు వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ జాయింట్ సెక్రటరీగా కలికోట శ్రీనివాస్‌ను ఆదివారం తమిళనాడు రాష్ట్రం మధురైలోని తముక్కం పంక్షన్ హల్‌లో జరిగిన ఇంటర్నేషనల్ కన్వెక్షన్‌లో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ నూతన అధ్యక్షునిగా ప్రమాణ స్వీకారం చేసిన ఇరుకుళ్ల రామకృష్ణ కలికోట శ్రీనివాస్తఓ ప్రమాణ స్వీకారం చేయించారు. తమిళనాడులోని మదురైలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ కన్వెక్షన్ అంగరంగ వైభవంగా జరిగింది. జాయింట్ సెక్రటరీ పదవి రావడంతో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ సంస్థకు సహకరించిన వాసవి నాయకులకు శ్రీనివాస్ ధన్యవాదాలు తెలియజేశారు. ఈపదవితో వాపై బాధ్యత ఇంకొంచెం పెరిగిందని కలికోట శ్రీనివాస్ పేర్కొన్నారు. వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ద్వారా సేవా కార్యక్రమాలలో నావంతుగా కృషి చేస్తానని తెలిపారు. వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్‌లో ఉన్నత పదవి పొందిన కలికోట శ్రీనివాస్‌ను పలువురు అభినందించారు.

## అయ్యప్ప ధీక్షాపరులచే సురేష్ హస్పిటల్ క్యాలెండర్ ఆవిష్కరణ

*కాటారం, డిసెంబర్ 15, ప్రభాతవార్త*



కాటారం మండలకేంద్రంలోని గారెపల్లిలో గల ఆనంద ధర్మ శాస్త్ర శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం ఆవరణలో ఆదివారం కాటారం మండలంకు చెందిన సురేష్ హస్పిటల్ యజమాని వెన్నపురెడ్డి సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో అయ్యప్ప ధీక్షా పరుల చేతుల మీదుగా 2025సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరింపజేశారు. అయ్యప్ప స్వామి అనుగ్రహం ఆశీస్సులతో సురేష్ ఆసుపత్రి ఎప్పటికప్పుడూ రోగులకు నిత్య నూతన సేవలు అందిస్తూ ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. నూతన సంవత్సర-2025 క్యాలెండర్‌ను ఆవిష్కరించిన అయ్యప్ప ధీక్షాపరులకు సురేష్ హస్పిటల్ యజమాని వెన్నపురెడ్డి సురేష్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో అయ్యప్ప ధీక్షాపరులు పీచర రామకృష్ణ రావు, బచ్చు ప్రకాష్, నాయిని శ్రీనివాస్, కామిడి వెంకట్ రెడ్డి, జక్కు రాకేష్, పసుల రామచంద్రం, మద్ది నవీన్, గంగిరెడ్డి లచ్చిరెడ్డి, చీమల సత్యం, చీమల శ్రీనివాస్, గద్దె చిన్న సమ్మిరెడ్డి, సత్యం, రాజశేఖర్, బొల్లం రాజబాపు తదితరులు పాల్గొన్నారు.

## నాగభూషణం మృతి పట్ల కొత్వాల సంతాపం

*పాల్వంచ క్రైం, డిసెంబర్ 15 - ప్రభాతవార్త:*

పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని పేటచెర్వు గ్రామస్థులు, రైతు ఎల్లంకి నాగభూషణం మృతి పట్ల రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు సంతాపం తెలిపారు. ఆదివారం పేటచెర్వులోని ఆయన స్వగృహంలో ఉంచిన భౌతికకాయానికి కొత్వాల పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో నాగభూషణం కుమారుడు అన్వేష్, సొసైటీ డైరెక్టర్ జరబన సీతారాంబాబు, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, అజిత్, నర్సిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రామచంద్రాపూర్ కేంద్రంగా రైతులను నిలువు దోపిడి

**ఓ వైపు స్నేహ రైతు సంఘం కొనుగోలు కేంద్రం**

**మరోవైపు వి.ఎన్.రెడ్డి రైస్ మిల్లు కుమ్మక్కై క్వింటాలు కు 6 కిలోల 500 గ్రాముల ధాన్యం కోతలు**

**బలవంతంగా రైతులతో అగ్రిమెంట్ చేసుకున్న సెంటర్ నిర్వాహకులు**

**రైతుల ధాన్యం కోతలు విధించిన మిల్లర్లు తిరిగి వాపసు ఇవ్వాలి**

**ఎంసిపిఐ (యు) పార్టీ అనుబంధ రైతు సంఘం అఖిల భారత కిసాన్ ఫెడరేషన్ రాష్ట్ర కోశాధికారి గుండెబోయిన చంద్రయ్య**

*ములుగు, డిసెంబర్ 15, ప్రభాతవార్త :*

రైతుల అమాయకత్వాన్ని, నిస్సహాయతను ఆసరగా చేసుకొని రామచంద్రాపూర్ కేంద్రంగా రైతుల ధాన్యం లో కోతలు విధిస్తూ కొంత మంది రైస్ మిల్లర్లు రైతులను నిలువు దోపిడి చేస్తున్నారని ఎంసిపిఐ (యు) పార్టీ అనుబంధ రైతు సంఘం అఖిల భారత కిసాన్ ఫెడరేషన్ రాష్ట్ర కోశాధికారి గుండెబోయిన చంద్రయ్య అన్నారు. స్థానికంగా ఉన్న వి.ఎన్. రెడ్డి రైస్ మిల్లు యజమానితో పాటు జిల్లాలోని మరో మూడు రైస్ మిల్లర్లు ఒక్కో క్వింటాలుకు 6 కిలోల నుండి 7 కిలోలు ధాన్యం కోతలు విధిస్తున్నారుని తమ విచారణలో వెల్లడైందని సంఘం ప్రతినిధులు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. దీనితో ఆరుగాలం శ్రమించి పండించిన రైతుల ధాన్యంను మిల్లర్లు దోపిడి చేస్తున్నారని ఎంసిపిఐ యు అనుబంధ రైతు సంఘం జిల్లా కార్యదర్శి గుండెబోయిన చంద్రయ్యతో పాటు రైతు సంఘం నాయకులు తెలిపారు. రైతుల నుండి కోతలు విధించి రైతులను దోపిడి చేసిన ధాన్యంను తిరిగి



రైతులకు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. నాబార్డు బ్యాంకు సహకారంతో నడిచే స్నేహ రైతు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెంటర్‌లో వరి ధాన్యం కొనుగోలు చేపట్టారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు రైతుల నుండి అగ్రిమెంట్ చేసుకొని, ధాన్యం కోతలకు ఒప్పందం చేసుకున్నారని అనడం విడ్డూరంగా ఉందని సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు. రైతు సంఘం ఆధ్వర్యంలో నాయకులు ఆదివారం రామచంద్రాపూర్ గ్రామానికి చేరుకొని రైతుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నామని, వారితో సమావేశం ఏర్పాటు చేయగా రైతులు పలు విషయాలను ఎంతో ఆవేదనతో తమకు వివరించారని వారు తెలిపారు. ఈ సమావేశంలో నమ్ము రాజిరెడ్డి అనే రైతు 318 బస్తాలు సంఘం ద్వారా, కంది రాజిరెడ్డి అనే రైతు 566 బస్తాలు స్నేహ కొనుగోలు కేంద్రం ద్వారా అమ్మినారు. నంబు రాజిరెడ్డి వరి ధాన్యంను జిల్లా కేంద్రానికి చెందిన ఓ రైస్ మిల్లు వారు క్వింటాలుకు 6 కిలోలు కోత విధించినట్లు తన ఆవేదన వ్యక్తం చేశారని అన్నారు. కంది రాజిరెడ్డి ధాన్యం క్వింటాలుకు 6 కిలోల 500 గ్రాములు మిల్లర్లు కటింగ్ చేసినట్లు వివరించారు. స్నేహ రైతు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో సుమారు 6000 క్వింటాల ధాన్యం అమ్మినట్లు స్నేహ రైతు సంఘం సీఈఓ చాంద్ పాషా తెలిపినట్లు రైతు సంఘం నాయకులు తెలిపారు. ఇట్టి ధాన్యంను స్థానికంగా రామచంద్రాపూర్ గ్రామంలో ఉన్న వి.ఎన్ రెడ్డి రైస్ మిల్లుతో పాటు ములుగు జిల్లా లో ఉన్న మరికొన్ని రైస్ మిల్లులకు ధాన్యం తరలించారని అన్నారు. ధాన్యం కోతల్లో జరిగిన అన్యాయాన్ని వివరిస్తు నంబు రాజిరెడ్డి అనే రైతు ములుగు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా సెంటర్ నిర్వాహకులు రైతులపై ఒత్తిడి తీసుకువచ్చి భయభ్రాంతులకు గురిచేసి, తోటి రైతులతో ఇబ్బందులు పెట్టించి తమ దోపిడిని యధావిధిగా కొనసాగించారని రైతులను నోరు మూయించారని రైతు సంఘం నాయకులు గెండెబోయిన చంద్రయ్య, రాస రాజన్న, వేముల శ్రీనాథ్, రవి లు పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో మిల్లర్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు కుమ్మక్కై రైతుల ధాన్యం కోతలు విధించారని, అప్పట్లో వారిని ఎవరు ప్రశ్నించిన వారు లేరని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వంలో అదే దోపడి పునరావృతం అవుతుందని, రైతులకు ఏ మాత్రం అన్యాయం జరిగిన తమ సంఘం ఆధ్వర్యంలో రైతుల పక్షాన పోరాటం చేస్తామని సంఘం ప్రతినిధులు స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు తమ పార్టీ అధికారంలోకి వచ్చాక న్యాయం చేస్తామందని, అయినప్పటికీ రైతులకు న్యాయం జరుగడం లేదని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదవీ బాధ్యతలు చేపట్టిన తరువాత ముఖ్యమంత్రితో పాటు వ్యవసాయ శాఖ మంత్రి రైస్ మిల్లర్లకు రైతుల ధాన్యంలో ఎలాంటి కోతలు విధించవద్దని ఆదేశాలు ఇచ్చినప్పటికీ మిల్లర్ల దోపిడి ఆగడం లేదని వారు తెలిపారు.

**భయం గుప్పిట్లో యువ రైతు**
**188 క్వింటాల ధాన్యంకు**
**10 క్వింటాల 50 కిలోలు కోతలు**

రామచంద్రాపూర్ గ్రామానికి చెందిన ఇంజనీరింగ్ చదివి ఈ సంవత్సరమే వ్యవసాయం ప్రారంభించిన ఓ దళిత యువకుడు తనకు జరిగిన అన్యాయాన్ని బయటకు చెప్పడానికి వెనుకడుగు వేస్తున్నాడు. ఈ సంవత్సరం తన తండ్రి నుండి వారసత్వంగా వచ్చిన వ్యవసాయ భూమిలో బిపిటి 5204 రకం ధాన్యం పండించాడు. తాను పండించిన ధాన్యంను 188 క్వింటాల 50 కిలోలు కొనుగోలు కేంద్రం ద్వారా గ్రామంలోని వి.ఎన్ రెడ్డి రైస్ మిల్లుకు తరలించగా సదరు మిల్లు యజమాని క్వింటాలుకు 6 కిలోల చొప్పున కటింగ్ చేశారని, మొత్తంగా తాను 10 క్వింటాల 50 కిలోలు (సుమారు 30 వేల రూపాయలు) నష్టపోయానని తెలిపారు. తన ధాన్యం ఎఫ్ఏక్యూ నిబంధనల ప్రకారం ఉన్నాయని మరి ఎందుకు కోతలు విధించారని మిల్లర్‌ను యువ రైతు ప్రశ్నించగా, మీ ఒక్కరివే కటింగ్ చేయడం లేదని, చాలా మంది రైతులవి కటింగ్ చేస్తున్నామని అనడంతో సదరు యువ రైతు నిస్సహాయుడై వెళ్లిపోయాడు. ఈ విషయాన్ని ఇటీవల గ్రామానికి చెందిన కొంత మంది రైతుల సమక్షంలో సదరు యువ రైతు ప్రభాతవార్త కు తన ఆవేదనను తెలిపారు.

# ఒంటరి జీవితం కత్తిపై సాము లాంటిది

**-రోజు పనిచేస్తేనే పూట గడుస్తుంది**

**-చాలీచాలని డబ్బుతో కుటుంబం గడిచేదెట్ల**

**-చిరువ్యాపారస్థులను ప్రభుత్వం ఆదుకోవాలి**

*మహబూబాబాద్,డిసెంబర్15,ప్రభాతవార్త:*

నేటి సమాజంలో ఒంటరి మహిళ జీవితం కొనసాగించడం కత్తిమీద సాములా మారింది. పట్టణంలోని స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో మహిళ లకావత్ పవిత్ర తన భర్త గుడుంబాకు బానిసై గత రెండు సంవత్సరాల క్రితం మరణించడంతో కుటుంబ బాధ్యతలను తన భుజాన వేసుకుంది. కుటుంబ పోషణ కోరకు మున్సిపాలిటి పరిధిలోని బాబునాయక్ తండాకు చెందిన సదరు మహిళ గత రెండు సంవత్సరాల నుండి ప్రతిరోజు అంబేద్కర్ సెంటర్‌లో జొన్నరొట్టెలు చేసి వాటిని విక్రయించి తన కుటుంబాన్ని పోషించుకుంటుంది. తనకు ఇద్దరు చిన్నచిన్న కుమార్తెలు ఉండడంతో వారిని పాఠశాలకు పంపిస్తూ తాను బండి పెట్టి రొట్టెలను చేస్తూ జీవనం సాగిస్తుంది. ఒక్కరోజు బండి పెట్టకపోతే ఆ రోజు పస్తులు ఉండే దుస్థితి ఏర్పడుతుందని ఆమె ఆవేదన వ్యక్తం చేస్తుంది. ఇంటి దగ్గర గుంటభూమి లేకపోవడంతో రెక్కలపైనే ఆధారపడి కుటుంబ బారాన్ని మోస్తున్నానని తెలిపారు. రొటిలు అమ్మడం ద్వారా వచ్చే ఆదాయం సరిపోక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని అన్నారు. తనకు ప్రభుత్వం నుండి ఏదైనా సాయం అందిస్తే తన చిరువ్యాపారాన్ని మెరుగుపర్చుకొని కుటుంబాన్ని పోషించుకుంటానని ఆమె కోరుతున్నారు.

**-ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడుస్తున్నా పెన్షన్ రాకపాయె..**

రాష్ట్రంలో నూతన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి అయినా రాష్ట్రంలో ఒంటరి మహిళలకు, వితంతువులకు, దివ్యాంగులకు, వృద్దులకు పెన్షన్‌లు ఎప్పుడు వస్తాయో అని వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారు. మద్యలో భర్తలు చనిపోయిన మహిళలకు వెంటనే వితంతు మహిళ కింద పెన్షన్‌లు మంజూరు చేయాలని పలువురు కోరుతున్నారు. కనీసం పెన్షన్ వస్తేనైనా వారు కుటుంబానికి ఆసరా అవుతుందని వారు అంటున్నారు.

**-ఐటిడిఏ నిధులు ఎక్కడా..? :**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్టిల కొరకు ఏర్పాటు చేసిన ఐటిడిఏ జిల్లాలో లేకపోవడంతో ఎస్టిలకు నిధులపై అవగాహన కల్పించేవారు కరువైయ్యారు. ఐటిడిఏ అధికారులు అవగాహన కార్యక్రమాలు చేపట్టకపోవడంతో జిల్లాలోని గిరిజనులు సరైన అవగాహన లేక అప్పులు తెచ్చి చిరువ్యాపారాలు ఏర్పాటు చేసుకొని వడ్డిలు కట్టలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పలువురు గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేగాకుండా ఒంటరి మహిళలు చిరువ్యాపారాలు ఏర్పాటు చేసుకున్న వారికి లోన్ సౌకర్యం కల్పిస్తే వారి కుంటుంబాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు అంటున్నారు. ఇప్పటికైనా ఎటూరు నాగారం ఐటిడిఏ ఉన్నతాధికారులు గ్రామాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి వారి అభివృద్ధికి తొడ్పడాలని పలువురు కోరుతున్నారు.

## భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి

*హసన్ పర్తి, డిసెంబర్ 15, ప్రభాతవార్త.*

మతోన్మాద శక్తుల నుండి భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఉందని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య పిలుపునిచ్చారు. సిపిఎం హనుమకొండ జిల్లా 2వ మహాసభలకు రెండో రోజు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని మార్చు వేయడం కోసం తీవ్రంగా ప్రయత్నం చేస్తుందని, ఆ ప్రయత్నాలను ప్రజలు అడ్డుకోవాలని కోరారు. ఒకే దేశం ఒకే ఎన్నిక పేరుతో ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధమని పార్లమెంటులో బిల్లును ప్రవేశ పెట్టడం కోసం బిజెపి ప్రయత్నం చేస్తుందని దీన్ని వ్యతిరేకించాలని ఆయన యావత్ ప్రజానీకానికి పిలుపునిచ్చాడు. దేశంలో గడిచిన 10 సంవత్సరాల కాలంలో మైనార్టీల మీద పెద్ద ఎత్తున దాడులు, హత్యలు, అత్యాచారాలు జరుగుతున్నాయని అన్నాడు .తినే తిండి కట్టే బట్ట కూడా తను చెప్పిన విధంగానే ఉండాలని మతోన్మాద శక్తులు దాడులు, దౌర్జన్యాలు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో కార్పొరేట్ శక్తులకు ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా కట్టబెడుతూ, ప్రజాసంపదను లూటీ చేస్తున్నారని ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం సిపిఎం పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తుందని ,ప్రజలు కూడా ఆ రకంగా తిరుగుబాటు చేయాలని ఆయన కోరాడు. పెట్టుబడిదారులకు అనుకూలంగా కార్మిక చట్టాల సవరణ చేసి, కనీస వేతనాలు ,పని భద్రతా లేకుండా చేస్తున్నాడని నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని నాగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు చట్టాలని వెనక్కి తీసుకుంటామని దేశ ప్రజల సాక్షిగా చెప్పిన ప్రధానమంత్రిని వాటిని తిరిగి అమలు చేయడం కోసం ప్రయత్నం చేస్తున్నారని ,రైతులకు గిట్టుబాటు ధర, స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని నాగయ్య డిమాండ్ చేశారు. ఈ మహాసభలో సిపిఎం జిల్లా నాయకులు గాదె ప్రభాకర్ రెడ్డి ,సారంపల్లి వాసుదేవ రెడ్డి, బోట్ల చక్రపాణి ,రాగుల రమేష్, గుమ్మడి రాజుల రాములు ,యం చుక్కయ్య, వాంకుడోతు వీరన్న, గొడుగు వెంకట్, పుల్ల అశోక్ ఎల్ దీప సుచందర్ ,డి తిరుపతి లతో పాటు అనేకమంది ప్రతినిధులు పాల్గొన్నారు.






## గురుకుల విద్యార్థి అస్వస్థత పై ప్రిన్సిపాల్ బాధ్యత వహించాలి

*రాజపేట, డిసెంబర్ 15 ప్రభాతవార్త*



రాజపేటలోని గురుకుల పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ అధికార కాంగ్రెస్ పార్టీ తొత్తుగా వ్యవహరిస్తూ, విద్యార్థుల గురుకుల సమస్యలు తెలుసుకునేందుకు వచ్చిన బిఆర్ఎస్ పార్టీ నేతలను అడ్డుకొని గేటుకు తాళం వేయడం ఎంతవరకు న్యాయమని, కామన్ డైట్ ప్రారంభం సమయంలో విద్యార్థి అస్వస్థతకు బాధ్యత వహించాలని మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ అన్నారు. రాజాపేట మండల కేంద్రంలో మండల టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశం సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ మాట్లాడుతూ కామన్ డైట్ ప్రారంభించిన సందర్భంగా శనివారం రోజున రాజపేట సాంఘిక సంక్షేమ హాస్టల్లో సమీకృత భోజనాల పేరిట చేసిన కార్యక్రమంలో అతిథులు వస్తున్న సందర్భంగా అతిథుల పైన పెట్టిన దృష్టి విద్యార్థుల పైన పెట్టకపోవడంతో, హంగు ఆర్భాటాలకు పోయి పిల్లలకు సరైన సమయంలో భోజనం ఏర్పాటు చేయకుండా ప్రభుత్వ పెద్దల మన్ననలను పొందడానికి పిల్లల కడుపు మార్చారన్నారు. ఈ సందర్భంగా ఒక విద్యార్థి సరైన సమయానికి భోజనం లేక స్పృహ తప్పి పడిపోవడం జరిగిందన్నారు. ఇది చాలా దుర్మార్గమని దీనికి ప్రిన్సిపాల్ సమాధానం చెప్పాలన్నారు . టిఆర్ఎస్ పార్టీ గురుకులాల బాట మొదలుపెట్టడంతో అప్రమత్తమై ఎక్కడ లోపాలు బయట పడతాయనని సందర్శనలకు వచ్చిన టిఆర్ఎస్ నాయకులను గేట్లకు తాళాలు వేసి బయట నుండి పంపించిన రాజపేట ప్రిన్సిపాల్ అధికార పార్టీ తొత్తుగా ప్రవర్తించడం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయులు పిల్లలకు విద్యను బోధించడంలో దృష్టి పెట్టాలి కానీ.... సమస్యలను తీర్చడానికి వచ్చిన నాయకులను లోనికి రానివ్వకుండా అడ్డుపడడం సరైనది కాదని ఇప్పటికైనా పద్ధతి మార్చుకోవాలని హితవు పలికారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే గురుకులాలకు మహర్దశ చేకూరిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ముఖ్య నాయకులు, రాజపేట పట్టణ శాఖ అధ్యక్షులు బెడిద వీరేశం, మండల పార్టీ సెక్రటరీ జనరల్ సంధిల భాస్కర్, మదర్ డైరీ మాజీ డైరెక్టర్ చింతలపూరి వెంకట్రామిరెడ్డి, మాజీ సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు ఎర్ర గోకుల జస్వంత్, బూరుగు నర్సిరెడ్డి, అంకతి సుదర్శన్, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుర్రం నరసింహులు, మాజీ ఎంపిటిసి రాజిరెడ్డి, సురేష్, గజ్జల రాజు, జిల్లా మాజీ ప్రజాప్రతినిధుల ఫోరం అధ్యక్షుడు బొంగోని ఉప్పలయ్య తదితరులు ఉన్నారు

## ఉద్యమకారుల గుర్తింపు కోసం కమిటీని ఏర్పాటు చేయాలి

*డిసెంబర్ 15, ప్రభాతవార్త బాలసముద్రం :*

వర్ధన్నపేట, వరంగల్ తూర్పు, వరంగల్ పశ్చిమ నియోజక వర్గాల ఉద్యమకారుల ముఖ్యులతో డిశంబర్ 15 ఆదివారం రోజున హనుమకొండ పబ్లిక్ గార్డెన్ లో తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర ఛైర్మెన్ గోధుమల కుమార స్వామి హాజరై ఉద్యమకారులను ఉద్దేశించి రానున్న రోజులలో ఉద్యమం బలోపేతం చేయాలని ఉద్యమ్మకారుల అందరిని వేదికలో చేర్చుకోవాలని మాట్లాడుతు ఈ శీతాకాల అసెంబ్లీ సమావేశాలలో ఉద్యమకారులను గుర్తించడానికి ఉద్యమసంఘాలతో కమిటీని ఏర్పాటు చేసి ఉద్యమకారుల కోసం ప్రత్యేక బడ్జెట్ ఏర్పాటు చేయాలని ఉద్యమకారుల కోసం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు కొరకు ప్రభుత్వం చొరువ తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రం కోసం సర్వస్వము కోల్పోయిన ఉద్యమకారులను పక్కకుపెట్టి గత ప్రభుత్వంలో లబ్ది పొందిన వారికి ఉద్యమ అవార్డులు ప్రకటించడం శోచనీయమని, మరో సారి ప్రకటించిన అవార్డుల పై పునరాలోచించి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని సమావేశానికి హాజరైన ఉద్యమకారులు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశం లొ ఆకాంక్ష వేదిక నాయకులు అంకుశవాలి, నవరత్న ఆనంద్, గోపనబోయిన రాజు, యాదగిరి, ఎమ్ డి గౌస్, యాసిన్, హాజీ, ఏస్ కె బాబు, హైమద్, కుర్షిద్, ఇసుకుమార్, హరి సింగ్, కృష్ణ, బాబు మొదలగు వారు పాల్గొన్నారు.



## కొత్త సీసాలో పాత సార చందంగా శంకుస్థాపనలు

**గత ప్రభుత్వం హాయంలో మంజూరైన పనులకే కొబ్బరికాయలు,**

**టెండర్ గడువు ముగుస్తుందనే భయంతో హడావుడి,**

**బి ఆర్ ఎస్ ప్రతిపాదనలే అమలు**

*హసన్ పర్తి, డిసెంబర్ 15, ప్రభాతవార్త.*

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజలు అభివృద్ధిపై నిలదీస్తారనే ఆలోచనతో హడావుడిగా గత ప్రభుత్వం లో ప్రతిపాదించిన పనులను హుటాహుటిన చేయుటకు శంకుస్థాపనల కార్యక్రమం శనివారం తలపెట్టిన సందర్భంగా పాత సీసాలో కొత్త సార పోసినంత చందంగా ఉందని హసన్ పర్తి 66వ డివిజన్ ప్రజలు బహిర్గతంగానే చర్చించుకోవడం పలువురిని ఆశ్చర్యానికి గురి చేసింది. శనివారం ఉదయం నుంచి దాదాపు మధ్యాహ్నం మూడు గంటల వరకు ఎమ్మెల్యే 66వ డివిజన్, ఒకటవ డివిజన్ లలో సిసి రోడ్లు, సైడ్ డ్రైన నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశాడు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రతిపాదించిన పనులకే కొబ్బరికాయలు కొట్టడం కాంగ్రెస్ కార్యకర్తలను సైతం నిరాశకు గురి చేసింది . గత ప్రభుత్వంలో మంజూరైన టెండర్లు అతి త్వరలో ముగుస్తుండడంతో హడావుడి గా ఈ కొబ్బరికాయల కార్యక్రమం చేపట్టినట్లు పలువురు చర్చించుకోవడం జరిగింది. 66వ డివిజన్ లో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా కుంటుబడడంతో డివిజన్ ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నప్పటికీ వాటి ప్రాధాన్యతను గుర్తించకుండా శంకుస్థాపన లేంటని డివిజన్ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సిసి రోడ్లు సైతం గత ప్రభుత్వంలో టీఆర్ఎస్ కార్యకర్తలు సూచించిన విధంగా ప్రతిపాదనలు ఉంటే, కనీసం వాటిని పరిశీలించి అమలు చేసే తీరిక లేకుండా సంవత్సరం గడిచిందా అని ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. డివిజన్ ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి జరగడం లేదని, ఏదో నిధులు వచ్చాయి వాటిని ఖర్చు పెట్టాలి అనే ధోరణితో కొబ్బరికాయలు కార్యక్రమం జరిగిందని డివిజన్ లో మేధావుల మాట . మూడు కోట్ల నిధులతో బస్టాండ్ లోని గాంధీ విగ్రహం దగ్గర నుంచి వెంకటేశ్వర టెంపుల్ వరకు రహదారి నిర్మాణం అత్యంత ఆవశ్యకమైనదిగా వారు పేర్కొంటున్నారు. ఇలా ప్రధాన కాలనీలు వదిలిపెట్టి బి ఆర్ ఎస్ కార్యకర్తలు సూచించిన వీధుల్లో సిసి రోడ్ల నిర్మాణం వెనుక రహస్యం ఏంటిదోనని ప్రజలు చర్చించుకుంటున్నారు. స్థానిక ఎమ్మెల్యే నాగరాజు ఇక ముందు నుంచి అయినా డివిజన్ ప్రజల ఆకాంక్ష మేరకు, డివిజన్ సంపూర్ణ అభివృద్ధికి ప్రణాళికలు తీసుకొని పనులు చేపట్టాలని, తద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, ప్రభుత్వ పాలన ప్రజా పాలన గా డివిజన్ ప్రజలు భావించి అక్కున చేర్చుకోవడం జరుగుతుందని విద్యావంతులు పేర్కొంటున్నారు.

## భక్తి శ్రద్ధలతో అయ్యప్పస్వామికి మహాపడిపూజ

*పర్వతగిరి, డిసెంబర్, ప్రభాతవార్త*

పర్వతగిరి మండల కేంద్రం రామాలయం ఆవరణం యందు గురుస్వాములు ఆధ్వర్యంలో దాతల సహాయంతో గ్రామహాపడి పూజ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అయ్యప్పస్వామి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. స్వామివారికి ఎంతో వైభవోపేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామియే శరణం అయ్యప్ప, శరణం శరణం అయ్యప్ప స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్పస్వామి నామస్మరణలతో ఊరంతా మార్మోగింది. ఈ మహాపడిపూజ మహోత్సవానికి పెద్ద ఎత్తున అయ్యప్పస్వాములు, భక్తులు పాల్గొని అయ్యప్పనామస్మరణం భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించారు. గ్రామమహాపడిపూజ కార్యక్రమానికి గురుస్వామి సంపెల్లి పరమేశ్వరరావు, చింతపట్ల మాలతి సోమేశ్వరరావు, జాటోతు శ్రీనివాస్‌నాయక్, శనిగారం రంజిత్‌కుమార్, మహాలక్ష్మి, ఫర్టిలైజర్ షాపు, కృష్ణ జువెలరీస్, లక్ష్మణాచారి, పోకల బిక్షపతి, పుల్లూరు పరమేశ్వర్, తదితరులు దాతలుగా నిలిచారు. ఈ సందర్భంగా గురుస్వాములు మాట్లాడుతూ పర్వతగిరి గ్రామ మహాసభ పడిపూజ కార్యక్రమానికి దాతలుగా నిలిచిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ వారు వారి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో కలకాలం వర్ధిల్లాలని దివెనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు, వివిధ గ్రామాల అయ్యప్పస్వాములు, గ్రామస్తులు, మహిళలు, అయ్యప్పస్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# ములుగు లో అక్రమ మెడి (కిల్) కల్ దందా ?

**పేరుమోసిన మందుల షాపులో**
**నకిలీ మందుల విక్రయాలు ?**
**నమ్మకం ముసుగులో భారీ మోసం**
**బ్రాండెడ్ మందుల పేరుతో జనరిక్ మందులు**
**అమాయకులకు అంటగడుతున్న మార్కెట్ మందులు**
**మందుల కొనుగోళ్లకు బిల్లులు ఇవ్వని నిర్వాహకులు**
**విచ్చల విడిగా షెడ్యూల్ హెచ్ డ్రగ్స్ అమ్మకాలు**
**మామూళ్ల మత్తులో ములుగు జిల్లా డ్రగ్ అధికారులు**

**ములుగు, డిసెంబర్ 15, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలో ఓ పేరు మోసిన మందుల షాపులో నిర్వాహకులు నకిలీ మందులు విక్రయిస్తున్నారనే ప్రచారం జరుగుతుంది. నమ్మకం ముసుగులో రోగులకు నకిలీ మందులు విక్రయించి ప్రజల ఆరోగ్యంతో మెడికల్ దందా చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడు తున్నారు. ఆ షాపులో మందులు కొనుగోలు చేసే కొంత మంది వ్యక్తులు, అందులో పనిచేసే కొంత మంది వ్యక్తులే ఈ వ్యవహారంను ప్రభాతవార్తకు ఉప్పందించారు. అర్హత లేని వ్యక్తులు కొంత మంది మందుల షాపులో పనిచేస్తూ తమ ఇష్టానురీతిలో రోగులకు మందులు ఇస్తున్నారని తెలిసింది. ఎప్పటికప్పుడు డ్రగ్ ఇన్స్పెక్టర్ మెడికల్ షాపులను తనిఖీ చేయాల్సి ఉండగా వారు ఇచ్చే మాముళ్ల మత్తులో తూగుతున్నారు. సదరు మెడికల్ షాపు యజమాని వైద్యులు రాసిన మందులను రోగులకు ఇస్తూ వారికి బిల్లులో కొంత తగ్గించినట్లు చేస్తూ వారిని నిలువు దోపిడి చేస్తున్నారు. గత కొన్నేళ్లుగా మెడికల్ షాపు ఏర్పాటు చేసి ములుగులో మెడికల్ దందాను మరియు ప్రముఖ వైద్యులను తమ గుప్పిట్లో ఉంచుకొని మెడికల్ దందాను జోరుగా నిర్వహిస్తున్నారు. మెడికల్ షాపుకు అటాచ్డ్‌గా ఓ వైద్యుడిని పెట్టుకొని ఆయన రాసిన హై ఆంటీబయోటిక్ మందులను ఎక్కువ రేట్లకు అమ్ముతూ రోగుల జేబులు ఖాళీ చేస్తున్నారు. సదరు వైద్యుడి వద్దకు వచ్చే రోగుల నిస్సహాయతను క్యాచ్ చేసుకుంటున్నారు. తాను రాసిన మందులలో అధిక ధరలు కలిగిన యాంటీ బయాటిక్ మందుల్లో జెనరిక్ మందులను, మార్కెట్ మందులను కలిపి రోగులకు అంటగడుతున్నారని సమాచారం. రోగులు కొనుగోలు చేసే మందులకు విధిగా బిల్లులు ఇవ్వాల్సిన మెడికల్ షాపు యజమాని ఏ రోజు బిల్లులు ఇచ్చిన దాఖలాలు లేవు. షాపులో వేరే వాళ్ల పేరున ఫార్మసీ సర్టిఫికేట్ పెట్టుకొని దందా చేస్తున్నారు. షాపులో అర్హత లేని వ్యక్తులు సుమారు ఐదుగురు వ్యక్తులు మెడిసిన్స్ ఇవ్వడానికి పెట్టుకొని షాపు నిర్వహణ చేస్తున్నారు. జీరో మెడిసిన్స్‌ను ఎక్కువ మొత్తంలో తీసుకువచ్చి వేరే చోట డంపు చేసి అవసరమైన మేరకు షాపు తీసుకు వచ్చి విక్రయాలు జరుపుతూ ప్రజారోగ్యంతో చెలగాట మాడుతున్నారు.

### విచ్చలవిడిగా షెడ్యూల్డ్ హెచ్ డ్రగ్స్ అమ్మకాలు

మెడికల్ షాపులో విచ్చల విడిగా షెడ్యూల్డ్ హెచ్ డ్రగ్స్ అమ్మకాలు చేపడుతూ రోగులు మరింత రోగగ్రస్తులయ్యేందుకు కారణ భూతులవుతున్నారు. ఎవరైనా వచ్చి ఫలాన ట్యాబ్లెట్లు కావాలని అడిగితే ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు ఇవ్వవద్దనే నిబంధనలు ఉన్నప్పటికీ నిబంధనలను సదరు మందుల షాపు యజమాని వాటిని తుంగలో తొక్కి విక్రయాలు చేస్తున్నారు. ప్రధానంగా షెడ్యూల్ హెచ్ డ్రగ్స్ సైతం ఎలాంటి ప్రిస్క్రిప్షన్ లేకుండా అమ్ముతున్నారు. అలాగే లైంగిక సామార్థ్యం పెంచేందుకు వినియోగించే వయాగ్రా, ట్యాజిల్ వంటి మందులను విచ్చల విడిగా అమ్ముతున్నట్లు సమాచారం. మానిసిక రోగులు వినియోగించే ఎసిటలోప్రం, డైజీఫాం, క్లొనజీఫాం, అల్ప్రోజోలం వంటి మందులను కూడా అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు.

### మెడికల్ షాపు అనుబంధ ఆసుపత్రిలో ల్యాబ్ దందా..,

**డిఎంఎల్‌టీ చేసిన వ్యక్తే ప్యాథలాజిస్టు అవతారం**

**నిబంధనలకు విరుద్ధంగా రక్తం, మూత్రం పరీక్షలు**

ములుగు జిల్లా కేంద్రంలో ఉన్న పేరుమోసిన ఓ మెడికల్ షాపుకు అనుబంధంగా ఉన్న ఆసుపత్రిలో ఉన్న ల్యాబ్ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్నారు. మెడికల్ ల్యాబ్ లో పాథాలజిస్టు ఉండాల్సి ఉండగా డిఎంఎల్‌టి చేసిన వ్యక్తే రక్తం, మూత్రం పరీక్షలు చేస్తూ, టెక్నీషియన్ అర్హతను అడ్డం పెట్టుకొని పాథలాజిస్టుగా అర్హత లేకున్నా అన్నీ తానై వ్యవహరిస్తున్నారు. ల్యాబ్ కు సంబంధించిన లైసెన్స్, పాథలాజిస్టు పేరును, రక్తం, ముత్రం తో పాటు వివిధ రకాల పరీక్షలకు చెందిన రేట్లను డిస్‌ప్లే చేయాల్సి ఉండగా అవేమీ లేకుండా ల్యాబ్ నిర్వహణ చేపడుతున్నారు. ఆసుపత్రికి వచ్చిన రోగులకు పరీక్షలు నిర్వహిస్తూ అధిక మొత్తంలో ల్యాబ్ యజమాని రోగుల నుండి డబ్బులు గుంజుతున్నాడని పలువురు పేర్కొంటున్నారు. పరీక్షలు నిర్వహించగా వచ్చిన ఆదాయంలో నీకు సగం నాకు సగం అన్నా చందంలా అటు వైద్యులు, ఇటు ల్యాబ్ టెక్నీషియన్ వ్యవహరిస్తున్నారు. ఆసుపత్రిలో నుండి వెళ్లిన ప్రతి ప్రిస్క్రిప్షన్ పై కొనుగోలు చేసిన మందులపై సదరు వైద్యుడికి నెల నెల పర్సెంటేజీ తీసుకుంటూ రోగులకు విచ్చల విడిగా మందులు రాస్తూ మెడికల్ షాపు యజమానికి లాభం చేకూరుస్తూ, తాను లబ్ది పొందుతున్నారు.

### జిల్లా వైద్యాధికారులు, డ్రగ్ అధికారులు ఏం చేస్తున్నట్లు ?

ములుగు జిల్లా కేంద్రంలో ఇంత మెడికిల్ దందా చేస్తున్నప్పటికీ నియంత్రించాల్సిన జిల్లా వైద్యాధికారులు, డ్రగ్ ఇన్స్పెక్టర్ ఏం చేస్తున్నట్లని పలువురు ప్రశ్నిస్తున్నారు. ములుగు జిల్లా కేంద్రంలో జిల్లా వైద్యధికారి, డిప్యూటీ డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓలు, వివిధ విభాగాలకు చెందిన వైద్యాధికారులు ఉంటున్నారు. అయినప్పటీ జిల్లా కేంద్రంలో మెడికల్ అక్రమ దందా జరుగుతున్నా ఎవరు కూడా పట్టించుకోకుండా అక్రమార్కుల కొమ్ముకాస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇటీవల జిల్లా కేంద్రంలో సరళ స్కానింగ్ సెంటర్‌లో దాడులు చేసి వారిపై చర్యలు తీసుకున్న వైద్యాధికారుల చర్యలను ప్రతి ఒక్కరు అభినందిస్తున్నారు. ఈ క్రమంలో మెడికల్ షాపులు, ఆసుపత్రులు, ల్యాబ్‌ల దందాపై సైతం దృష్టిపెట్టి తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలని పలువురు సామాజిక కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు.

## ములుగు వార్త

### కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ గ్రూప్2 పరీక్షలు ప్రారంభం

**పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు**



**ములుగు, డిసెంబర్ 14, ప్రభాతవార్త :** రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహిస్తున్న గ్రూప్2 పరీక్షలు కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఆదివారం ప్రారంభం అయ్యాయి. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షలు నిర్వహిస్తున్న తీరును నిశితంగా పరిశీలించారు. నిబంధనలు పక్కాగా పాటిస్తున్నారా లేదా అన్నది గమనించి పలు సూచనలు చేశారు. కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ సాఫీగా పరీక్షలు నిర్వహించాలని అన్నారు.

### గ్రామాభివృద్ధి కై ప్రణవ్ కు వినతి పత్రం అందజేసిన నాయకుడు

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండలం లస్మక్కపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు మద్దుల ప్రశాంత్ తన గ్రామంలోని త్రాగు నీటి కై మినరల్ వాటర్ ప్లాంట్, సిసి రోడ్డు ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి గ్రామాభివృద్ధికి సహకరించాలని హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జి వొడితల ప్రణవ్ కు ఆదివారం వినతి పత్రం అందజేశారు. ఆయన వెంట వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షుడు పోతరవేన సతీష్ కుమార్ తదితరులు ఉన్నారు.

# జిల్లా లోని అంబేద్కర్ భవన్స్ నిర్మాణాలను తాత్సారం ఎందుకు?

**మండల కేంద్రాలో అంబేద్కర్ భవనాలు కనీసం శంకుస్థాపన కరువయే?**
**..2025,ఏప్రిల్ 14 వరకన్న జిల్లాలోని అంబేద్కర్ భవన్ లను నిర్మాణాలు పూర్తిచేస్తారా ?**
**ఆవేదన వ్యక్తం చేసిన అంబేద్కర్ భవన్ విగ్రహ నిర్మాణ సమితి**
**జిల్లా చైర్మన్ దళిత రత్న నెమలి నర్సయ్యమాదిగ**

**ములుగు, డిసెంబర్ 14 ప్రభాతవార్త ;** ములుగు జిల్లా కేంద్రం లోని ఎస్సీ కమ్యూనిటి హాల్ లో మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మరాఠీ రవీందర్ మాదిగ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశమునకు ముఖ్య అతిథులు అంబేద్కర్ భవన్ విగ్రహ నిర్మాణ సమితి జిల్లా చైర్మన్ దళిత రత్న అవార్డు గ్రహీత నెమలి నర్సయ్యమాదిగ మాట్లాడుతూ.... ఉమ్మడి వరంగల్ జిల్లా కొనసాగుతున్న రోజుల్లో ములుగు డివిజన్ లో ప్రతి మండలానికి అంబేద్కర్ భవన్ లను ప్రభుత్వం నిర్మాణం చేయాలని డిమాండ్ చేసిన చరిత్ర అంబేద్కర్ భవన్ విగ్రహ నిర్మాణ సమితి దని పోరాటాల తో ఏర్పాటైన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తదుపరి ములుగు జిల్లా నిర్మాణం లో గత ప్రభుత్వం పై జిల్లాలోని ప్రతి మండల కేంద్రంలో మరియు జిల్లాలోని అత్యధిక దళిత జనాభా ఉన్న ప్రతి గ్రామానికి అంబేద్కర్ భవన్ లు నిర్మాణం చేయాలని ప్రభుత్వాన్ని ఎన్నో దపాలుగా కార్యాచరణ తో కూడిన పోరాటాలతో సాధించిన చరిత్ర అంబేద్కర్ భవన్ విగ్రహ నిర్మాణ సమితి దని ఆనాడే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీలో వెనుకబడ్డ డివిజన్ డివిజన్ అయిన ములుగు కు మాదిగ,మాల ఆదివాసీ ఉప తెగ, కులాల నుండి జిల్లా కమిటీ సభ్యులుగా నియమించాలని సామాజిక న్యాయ పోరాటాలకు ఆదేశించిన ఘనత భారత దేశ సామాజిక ఉద్యమాల వ్యవస్థాపకులు మాన్య శ్రీ మంద కృష్ణమాదిగ గారికే దక్కిందని ప్రజలకు, ప్రజాస్వామ్య వాదులకు పిలుపునిచ్చారు . గత ప్రభుత్వంలో ములుగు జిల్లాకు 14 అంబేద్కర్ భవన్ లు, ప్రతి మండల కేంద్రంతో పాటు కొన్ని అత్యధిక మాదిగ దళిత జనాభా కలిగిన గ్రామాల్లో అంబేద్కర్ భవన్ అసంపూర్తిగా నిర్మాణం చేసింది. అట్టి అంబేద్కర్ భవన్ లు మంజూరు చేయించుకునే కాడ ఎన్నో సార్లు రాష్ట్ర రాజధానిలో దళిత అభివృద్ధి శాఖకు జిల్లా కేంద్రాలకు పలు ధఫాలుగా విజ్ఞప్తు లతో సామాజిక న్యాయపంధా ను ఉపయోగించి పోరాటం చేసి భవనాలు సాధించిన చరిత్ర అంబేద్కర్ భవన్ విగ్రహ నిర్మాణ సమితి దక్కిందని ప్రజలకు పిలుపు నిచ్చారు. మంజూరైన అంబేద్కర్ భవన్ నేటీకి సంవత్సరాలు గడుస్తున్నా జిల్లాలో



అంబేద్కర్ భవన్ లు అసంపూర్తి భవ నాలుగా పూర్తిస్థాయిలో నిర్మాణం కాక జిల్లాలో కొట్టుమిట్టాడు తున్నాయని అంబేద్కర్ భవన్ లు నిర్మాణానికి తాత్సారం చేయడం వెనుక దళితులను అట్టడున ఉంచడమని సాక్ష్యంగా నిలుస్తుందని నెమలి నర్సయ్యమాదిగ, ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ భవన్ లు నేటికీ పూర్తిస్థాయి నిర్మాణం కాక దళితులు ఆదివాసీలు అణగారిన వర్గాల ప్రజలు వారి వారి సమాజాభివృద్ధి సమావేశాలు నిర్వహించుకునే కాడ ఇబ్బందులకు గురవుతున్న విషయాన్ని స్వయంగా ప్రస్తుత జిల్లా కలెక్టర్ గారికి విన్నవించడం జరిగిందని ఆ దిశగా జిల్లా పాలన యంత్రాంగం అంబేద్కర్ భవనాలు నిర్మాణం పూర్తిచేసే కాడ కాలయాపన చేయడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు వచ్చే నూతన సంవత్సరం2025, ఏప్రిల్ 14 వరకుజిల్లాలో ఏ రెండు మూడు భవనాలను పూర్తి చేసి ప్రారంభోత్సవం చేసి ప్రభుత్వం సంబరాలు చేసుకుంటే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి ఫిలాసఫీ ని అవమానించడమేని సాక్ష్యం మిగులుతుందని. మిగతా మండలాల ప్రజలు మిగతా గ్రామాల ప్రజలు అవమానించినట్టే అవుతుందని వెంటనే జిల్లా యంత్రాంగం ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి సందర్భంగా ఇప్పటికే మంజూరి అయిన అంబేద్కర్ భవన్, లను అన్ని మండల కేంద్రాల్లో తో పాటు మంజూరి అయిన అంబేద్కర్ భవన్, గ్రామాలలో ప్రభుత్వం అంబేద్కర్ భవన్ నిర్మాణ పనులు పూర్తి చేస్తూ ప్రారంభోత్సవం చేయాలని విజ్ఞప్తి చేశారు భారత దేశ సామాజిక ఉద్యమాల వ్యవస్థాపక అధ్యక్షులు మాన్య శ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆవేదన సూత్రాలతోఏర్పాటు చేసినటువంటి ఉద్యమం అంబేద్కర్ భవన్ విగ్రహ నిర్మాణ సమితి ఈ జిల్లాలో అంబేద్కర్ భవన్ లు 14 భవనాలను మంజూరు చేయించే కాడ ఏ స్థాయి లో ఉద్యమించిందో వాటిని ఏప్రిల్ 14 వరకు అన్ని భవనాలు ప్రారంభించే కాడ ఏమాత్రం కాలయాపన జరిగినా ప్రభుత్వం పై ఉద్యమిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో మహాజన సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర నాయకులు వావిలాల స్వామీమాదిగ, ఎం ఎస్ పి మహాజన సోషలిస్ట్ పార్టీ, ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్లేపల్లి రమేష్ మాదిగ, అంబేద్కర్ ఫీలసాఫీ దళిత నాయకులు నద్ధునూరి రమేష్ మాదిగ, మహాజన గుడిసె వాసుల సంఘం కో ఆర్డినేటర్ నాంపల్లి నాగరాజ్ మహాజన్ ఎమ్మార్పీఎస్ మండల నాయకులు పసుల రాజమోళి మాదిగ, అంబేద్కర్ ఫీలసాఫీస్ట్ కనకం దాస్ మాదిగ, మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా కార్యదర్శి పెండ్యాల సుందర్ మాదిగ, తదితరులు పెద్ద యెత్తున పాల్గొన్నారు.

# మినీ మేడారంపై చిన్నచూపెందుకో..?

నిధులు మంజూరైనా నిర్లక్ష్యం చూపుతున్న అధికారులు
ఇసుక వేస్తే రాలని విధంగా ఆదివారం హాజరైన భక్తులు
గద్దెలపై పెరుగుతున్న దొంగల బెడద
మేడారంలో కంట్రోల్ రూమ్,పీసీ ఉన్నప్పటికీ ఫలితమేది
దొంగల భయంతో దేవతల దర్శనం కష్టమే





**తాడ్వాయి, డిసెంబర్ 15, ప్రభాతవార్త:** లక్షలాది మంది భక్తులు సందర్శించే మేడారంపై అధికారులకు చిన్నచూపెందుకని ప్రశ్నిస్తున్నారు. ఆదివారం సెలవు దినం కావడంతో ఇసుక వేస్తే రాలని విధంగా భక్తులు వచ్చారు. గద్దెలపై భక్తుల తాకిడి పెరిగింది. ముందున్నటువంటి ఆర్చీ గేటు నుండి గద్దెల వరకు భక్తులు కిటకిటలాడారు. ఎండోమెంట్ అధికారులు లేక పోవడం ఎంత నిర్లక్ష్యమో ఇట్టే తెలుస్తుంది. ఐటిడిఎ క్యాంపు కార్యాలయం నుండి గద్దెల వరకు భక్తులు కిక్కిరిసి పోయారు. దీంతో ఇబ్బంది కరంగా మారింది. ఎండోమెంట్ అధికారులు ఉన్నట్లయితే భక్తులను క్యూలైన్‌లో పంపేవారు. కంట్రోల్ చేసే వారు ఎవరూ లేక పోవడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. ఆలయ నిర్వహణ ఏ రోజు బాగోలేదని భక్తులు వాపోతున్నారు. నిధులు మంజూరైనా అధికారులకు నిర్లక్ష్యం ఎందుకని భక్తులు ప్రశ్నిస్తున్నారు. రెండు నెలల ముందుగానే ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఐనప్పటికీ ఎనిమిది శాఖల అధికారులు నిర్లక్ష్యంగానే ఉన్నారు. మంత్రి సీతక్క ఆదేశించినా ఈ చెవితో విని ఆ చెవితో వదిలేయడం చేస్తున్నారు. ఇంకా వారం రోజులపాటు మినీ జాతర ఉందనగా, పనులపై దృష్టి పెట్టే విధంగా ఉన్నారు. భక్తుల రద్దీ పెరగడంతో దొంగల బెడద కూడా పెరిగిందని భక్తులు వాపోతున్నారు. గద్దెల వద్ద భక్తులు మొక్కులు చెల్లించుకునే సమయంలో పిక్‌పాకెట్ చేయడం, మెడలోని గొలుసులు లాక్కెలడం వంటివి జరుగుతున్నాయని, భక్తులు కేకలు వేయడంతో జనంలో కలిసి గుర్తు పట్టకుండా పారిపోతున్నారని ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు భద్రత చర్యలు చేపట్టకపోవడమే కారణమని అంటున్నారు. సమీపంలో కంట్రోల్ రూమ్ ఉంది. పోలీస్ స్టేషన్ ఉండగా, పోలీసు బలగాలు మేడారంలో తూతూ మంత్రంగా ఉండటం, భద్రత లేకపోవడమే దొంగలచొరబాటు పెరిగిందని అంటున్నారు. ఇదే అదునుగా భావించిన దొంగలు చోరీలకు పాల్పడుతున్నారని భక్తులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. మినీ మేడారం దగ్గర పడటంతో భక్తులు వేల సంఖ్యలో చేరుకుంటున్నారు. ఎక్కువ మంది పొరుగు రాష్ట్రాల నుండి వచ్చే వారే ఉన్నారు.

# రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ కి ప్రాజెక్ట్ నగర్ విద్యార్థిని ఎంపిక

రాష్ట్రస్థాయి ఎంపికని అభినందించిన ప్రధానోపాధ్యాయుడు





**గోవిందరావుపేట ప్రభాతవార్త** గోవిందరావుపేట మండలంలోని ప్రాజెక్ట్ నగర్ ఆశ్రమ పాఠశాల ఎం లహరి అనే విద్యార్థిని జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ లో అతి ఉత్తమ ప్రతిభ కనబరచడం వలన,రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ కి ఎంపిక ఇవ్వడంతో, మా పాఠశాలకు మా ఉపాధ్యాయులకు ఎంతో గర్వకారణం ఉందని, ప్రధాన ఉపాధ్యాయులు ఏం చేరాలు అన్నారు. ములుగు జిల్లా, జాకారంలో నిర్వహించిన జిల్లా స్థాయి 52వ సైన్స్ ఫెయిర్ లో విపత్తుల నిర్వహణలో భాగంగా ప్రాజెక్ట్ నగర్ ఆశ్రమ పాఠశాల నుండి, లహరి సెవెంత్ క్లాస్, విద్యార్థిని రాష్ట్రస్థాయి లో ఎంపిక జరిగింది.లహరికి అతి ఉత్తమన ప్రతిభ కనబరచన ఎంతో ప్రతిభ కనబరచడానికి ప్రోత్స హించిన సైన్స్ ఉపాధ్యాయురాలు యాకమ్మను స్కూల్ ఉపాధ్యాయులు అభినందించినారు. విపత్తుల నిర్వహణ అంశంలో జిల్లా స్థాయి ప్రదర్శనలో మొదటి స్థానం సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికైన ఎం లహరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం చరాలు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినిలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో బిజెపి జెండా ఎగరవేస్తాం



**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** భారతీయ జనతా పార్టీ జమ్మికుంట మండల శాఖ ఆధ్వర్యంలో అత్యధికంగా సభ్యత్వ నమోదు చేసి పోలింగ్ బూత్ కమిటీల నియామకంలో భాగంగా ఆదివారం జమ్మికుంట మండలంలోని మాచనపల్లి, పెద్దంపల్లి గ్రామాలలో బూత్ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బిజెపి పోలింగ్ బూతు అధ్యక్షులుగా 191 - పొలసాని సంపత్ రావు, 192 - గాండ్ల శ్రీనివాస్, 193 - వీర్ల సాంబమూర్తి, 195 - కేశిరెడ్డి రాజిరెడ్డి లను మండల ఎన్నికల అధికారి అలుగువెల్లి సమ్మిరెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు, జమ్మికుంట మాజీ జెడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు దొంతరవీణ రమేష్ యాదవ్, తదితర నాయకుల సమక్షంలో కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆకుల రాజేందర్ మాట్లాడుతూ గ్రామాలలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పథకాలను ప్రజలకు వివరిస్తూ రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేయాలని, అందుకు అనుగుణంగా కార్యకర్తలు కష్టపడి పనిచేసి బిజెపి అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని కోరారు.

# కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ గ్రూప్2 పరీక్షలు ప్రారంభం

..పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ సత్యప్రసాద్

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*

రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహిస్తున్న గ్రూప్2బి పరీక్షలు కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఆదివారం ప్రారంభం అయ్యాయి. జిల్లాలోని కోరుట్లలో అరుణోదయ కాలేజ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల పాటు జగిత్యాల ఎస్ కె ఎన్ ఆర్ కాలేజ్ , జేఎన్టీయూ కళాశాలను ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ బి,సత్య ప్రసాద్ ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షలు నిర్వహిస్తున్న తీరును నిశితంగా పరిశీలించారు. నిబంధనలు పక్కాగా పాటిస్తున్నారా లేదా అన్నది గమనించి పలు సూచనలు చేశారు. కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ సాఫీగా పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ఆదివారం ఉదయం సెషన్ లో జరిగిన పరీక్షకు జిల్లాలో మొత్తం 10,907 మంది అభ్యర్థులకు గాను, 5274 మంది హాజరు కాగా, 5633 మంది గైర్హాజరు అయ్యారని వివరించారు. ఆది, సోమవారాలలో ఉదయం, మధ్యాహ్నం చొప్పున మొత్తం నాలుగు సెషన్లలో జరిగే గ్రూప్2 పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, పకడ్బందీగా జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వెల్లడించారు.




# అటవీ గ్రామాల గుత్తి కోయ ప్రజలకు దుప్పట్లు స్వెటర్స్ పంపిణీ

సిఐ అనుముల శ్రీనివాస్.ఎస్సై తాజుద్దీన్.



**ఏటూరునాగారం రూరల్, డిసెంబర్ 15(ప్రభాతవార్త).** మండలంలోని అటవీ గ్రామాల గుత్తి కోయ ప్రజలకు 300 దుప్పట్లు, 220స్వెటర్స్, 100 మఫ్లర్స్, పీపుల్ హెల్పింగ్ 0 చిల్డ్రన్స్ సంస్థ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఆదివారం సీఐ అనుముల శ్రీనివాస్, ఎస్సై తాజుద్దీన్ గుత్తి కోయగూడాలు ముసలమ్మ తోగూడెం, మోడ్యాల తోగూడెం, చింతలపాడు, గుర్రాల బావిలో గూడెం ప్రజలకు పంపిణీ చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఎముకలు కోరికే చలి నుండి అటవీ గ్రామాల ప్రజలకు రక్షణ కల్పించడం కోసం స్వచ్ఛంద సేవా సంస్థ సహకారంతో దుప్పట్లు సామాగ్రి అందించడం జరిగిందని, గుడాలలో ఏమన్నా సమస్యలు నెలకొన్నట్లయితే తమ దృష్టికి తీసుకొని రావాలని సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు భోగం సంతోష్, శ్రీకాంత్, ప్రసన్న, అఖిల తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా బాల్య మిత్రుల ఐదవ వార్షికోత్సవ ఆత్మీయ సమ్మేళనం

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*

జమ్మికుంట జడ్పీ ఉన్నత పాఠశాల పదవ తరగతి 1983 - 84 బ్యాచ్ బాల్యమిత్రుల ఐదవ వార్షికోత్సవ ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. పదవ తరగతి చదువుకొని 40 సంవత్సరాలు అవుతున్న శుభ సందర్భంలో కలుసుకున్న బాల్య మిత్రులు ఆటపాటలతో ఆనందంగా గడిపారు. గత స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఐదు సంవత్సరాలలో బాల్య మిత్రుల సేవా సమితి ఆధ్వర్యంలో కరోనా సమయంలో ఆహార పొట్లాల పంపిణీ, ఇల్లందకుంట రామాలయం బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు నీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేశామని, సామాజిక కార్యక్రమాలను ముమ్ముందు నిర్వహించేందుకు నిర్ణయించుకున్నామని బాల్యమిత్రుల సేవా సమితి సమావేశంలో నిర్ణయించారు. సమ్మేళనంలో నూతన బాల్యమిత్రుల సేవాసమితి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కన్వీనర్ గా ముకిరాల సంపత్ రావు, కో కన్వీనర్ గా మంద వెంకటరెడ్డి, కోశాధికారిగా గుండా సురేందర్, ఆర్గనైజర్ గా బత్తిని సాంబయ్య, వట్టపల్లి ప్రకాష్, వాసుదేవరెడ్డి, గౌరవ సలహాదారుడుగా గుడిమల్ల బలరాం, సహాయ సలహాదారుడుగా రావికంటి అశోక్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



# నేటి నుండి గార్ల శ్రీలక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో ధనుర్మాసోత్సవాలు

**- 8దశాబ్దాలకు పైబడి వెలసిన శ్రీక్ష్మీనారాయణస్వామి ఆళ్వార్లు**

**- ఈనెల16 నుండి జనవరి14 వరకు ధనుర్మాసోత్సవాలు**

*గార్ల, డిసెంబర్15 ప్రభాతవార్త:*

జిల్లాలోనే చరిత్ర ప్రసిద్ధి గాంచిన గార్ల శ్రీలక్ష్మీనారాయణస్వామి దేవాలయంలో ధనుర్మాసోత్సవాలను ఈనెల 16వతేదీ నుండి జనవరి 14వతేదీ వరకు ఘనంగా నిర్వహించేందుకు ఆలయ నిర్వాహకులు అన్నిసన్నాహాలు చేస్తున్నారు. సూర్యుడు ధనురాశిలో ప్రవేశించడంతో ఆ ధను సంక్రమణ ముహూర్తంలోనే పవిత్ర ధనుర్మాస వ్రతం ఆరంభమౌతుంది. 'మాసానాం మార్గశిరోహం' మాసాలతో మార్గశిర మాసాన్ని నేను అని శ్రీకృష్ణ భగవానుడు భగవద్గీతలో ప్రకటించాడు. మార్గం అంటే దారి భగవానుడే అనే అచంచల విశ్వాసాన్ని పెంపొందింప చేసే ఇహపరాలలో కైంకర్య భాగ్యం ఇచ్చేది. మార్గశిర వ్రతం ఈ మాసం పరమ పవిత్రమైంది. ఈ కాలంలో మనం చేసే దైవసాధన ఉత్తమోత్తమ ఫలితాలను ఇస్తుంది. గోదాదేవి శ్రీకృష్ణభగవానుని పొందడం కోసం ఈమాసంలో తిరుప్పావై (ధనుర్మాస) వ్రతం ఆచరించింది. దేశంలోనే అరుదుగా ఉండే లక్ష్మీనారాయణస్వామి దేవాలయాలలో 8దశాబ్దాల క్రితం గార్లలో ఈ దేవాలయం వెలియడం విశేషం. గార్ల పట్టణ నడిబొడ్డున శ్రీవెంకటేశ్వరస్వామిని ప్రతిష్టించేందుకు దేవాలయాన్ని నిర్మించగా ఒకభక్తునికి దర్శనమిచ్చి కొత్తగానిర్మించిన ఆలయంలో ప్రతిష్ఠించరాదని స్వామి విముఖత వ్యక్తం చేయగా స్వామివారి అనుగ్రహం మెరకు ప్రతిష్ట నిలిచిపోయింది. ఇదే సమయంలో గార్ల పట్టణంలోని మెయిన్ రోడ్డులో యాదవ కులానికి చెందిన భక్తురాలు బంకుమల్లమ్మ గృహనిర్మాణానికి పూనుకోగా ఆ త్రవ్వకాలలో సుందరమైన విగ్రహాలు లభ్యమయ్యాయి. వాటిని లక్ష్మీనారాయణస్వామి,ఆళ్వార్లుగా గుర్తించి కాండూరి నరసింహచార్యుల ఇంటి వద్ద ఉంచి కొంత కాలం ధూప, దీపా నైవేధ్యాలతో పూజలు నిర్వహించారు. గార్ల పట్టణ ప్రముఖులు మాటేటి వరవరరావు దంపతులు శ్రీగోదాదేవి అమ్మవారి విగ్రహల ప్రతిష్టాపనకు నడుం బిగించారు. స్థానికంగా విరాళలు సేకరించి అప్పటి ఆలయ అర్చకులైన కాండూరినరసింహచార్యులు, భక్తుల సలహా సహకారంతో లక్ష్మీనారాయణస్వామి,భూదేవి, నీలాదేవి, గోదాదేవి ఉత్సవ విగ్రహలను తెప్పించి ఆలయంలో ప్రతిష్టించారు. కొంతకాలం తదుపరి శిధిలమవుతున్న ఈ దేవాలయాన్ని పట్టణ వర్తకప్రముఖులు పుల్లఖండం సత్యనారాయణ ఆలయ మండపం కప్పుడు స్లాబు, ఆలయ ప్రాంగణంలో నాపరాళ్ళు వేయించి తనభక్తిని చాటుకున్నారు. ప్రతి ఏటా ఈ ఆలయంలో మార్గశిర మాసంలో ధనుర్మాస ఉత్సవాలు, పూజా కార్యక్రమాలు చేస్తు భోగినాడు కళ్యాణం, చైత్రశుద్ధి పౌర్ణమినాడు శ్రీలక్ష్మీనారాయణస్వామి కళ్యాణం, ఉగాదినాడు పంచాంగ శ్రావణం, ఈశ్రావణమాసంలో గోదాలక్ష్మీకి లక్షలక్ష్మీ కుంకుమార్చనలు ఘనంగా నిర్వహించడం అనావాయితీ.

**ఆలయ విశేష కార్యక్రమములు:**

కోరుకున్న భక్తులకు కొంగు బంగారమైన శ్రీలక్ష్మీనారాయణస్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా ఈనెల 16న సోమవారం ఉ.గం.4.52లకు ధనుర్మాసంఆరంభం. ఉ.గం. 8:30లకు హనుమాన్ చాలిసా 41పర్యాయములు తీర్థప్రసాద వినియోగం. 27న శుక్రవారం ఉ.గం.10:30లకు గోదాలక్ష్మీ అమ్మవారవారికి మహిళలచే సామూహిక లక్ష్మీ సహస్రనామా కుంకుమ(కలశ) పూజలు. జనవరి1న బుధవారం ఆంగ్ల సంవత్సరాది స్వామి, అమ్మవారికి ప్రత్యేక పూజలు, 8న బుధవారం రాత్రి 6గంటలకు గోదాలక్ష్మీ అమ్మవారికి భక్తిశ్రద్ధలతో దీపోత్సవం. 10న శుక్రవారం ముక్కోటి ఏకాదశి (వైకుంట ఏకాదశి) సందర్భంగా తెల్లవారు జాము 5గం.ల నుండి భక్తులకు ఉత్తరద్వార దర్శనము. ఈరోజు నుండి 12వ తేది వరకు అద్యయనోత్సవములు. 12న ఆదివారం రాత్రి 6గం.లకు పరమపదోత్సవం. 13న సోమవారం ఉగం. 10:30లకు గోదారంగనాథుల కళ్యాణం అంగరంగ వైభవంగా జరుపబడును. 14న మంగళవారం మకర సంక్రాంతి ప్రత్యేక పూజలతో ధనుర్మాసోత్సవములు ముగుస్తాయని వంశపారంపర్య ఆలయ అర్చకులు శ్రీకాండూరి లక్ష్మీనారాయణ చార్యులు తెలిపారు. ఈ ధనుర్మాసంలో సూర్యోదయానికి ముందుగా నిద్రలేచి బ్రహ్మ మూహూర్తంలో శ్రీమహవిష్ణువును ప్రత్యేకంగా ప్రార్థిస్తారని, అందుకు పురాణాల ప్రకారం ఈమాసానికి సౌరమానంలో విశేష ప్రాదాన్యత ఉందని తెలిపారు. సకల భక్తులకు వేరువేరు దేవతలున్నా లక్ష్మీ అక్కరలేదను అనువారు ఎవరుండరని, సిరిసంపదలు, మంగళసౌభాగ్యములు ప్రసాదించేది లక్ష్మీఅమ్మవారేనని, లక్ష్మీదేవి అమ్మవారికి ప్రీతికలిగించు యజ్ఞములు, పూజలు, నిర్వహిస్తు శ్రీలక్ష్మీ నారాయణ స్వామి దేవాలయం చుట్టు 11ప్రదక్షణలు చేసి మనసులో కోరికలు కోరుకుంటే అనుగ్రహిస్తుందని భక్తుల ప్రగాఢ విశ్వాసమని తెలిపారు. ధనుర్మాస వ్రత నెలరోజులు భక్తులు గోత్రనామాలతో పూజలు జరుపబడునని, అమ్మవారికి చీరలు సమర్పించు భక్తులు ఒకరోజుముందుగా ఇవ్వాలని, భక్తులు ఈధనుర్మాసోత్సవాలకు అధికసంఖ్యలలో పాల్గొని దేవుణి కృపకు ప్రాప్తులు కాగలరని ఆయన కోరారు.



# మారేపల్లి శేఖర్ చర్చి ఫాదరా? ఆర్టీసీ వెల్ఫేర్ ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ నా ?

*డిసెంబర్ 15, ప్రభాతవార్త బాలసముద్రం :*

మారేపల్లి శేఖర్ వరంగల్ డిపో కండక్టర్. ఇతను సుమారుగా 20 సంవత్సరాల నుండి గిబిలీళిగిది ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీగా మరియు వరంగల్ రీజనల్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రీజినల్ కమిటీకి ఇంచార్జ్ ని అని చెప్పు కుంటూ , వరంగల్ రీజియన్ లో ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ నాయకులపై తన ఆధిపత్యాన్ని చెలాయిస్తున్నాడు , ఇతను రాష్ట్రంలో ఉన్నటువంటి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ లో వరంగల్ రీజియన్ నుండి రాష్ట్ర నాయకత్వానికి ప్రాతినిధ్యం ఎవరికి ఇవ్వకుండా తను ఒక్కడే నిరంకుశంగా గత 20 సంవత్సరాల నుంచి అజమాయిషీ చలాయిస్తూ ఇక్కడ ఉన్న రీజినల్ కమిటీలను సమూలంగా ఏకపక్షంగా తొలగిస్తూ కొత్త కమిటీలను నియమిస్తూ పాత కమిటీ సభ్యులను సంపూర్ణంగా తొలగిస్తూ తను మాత్రం గత 20 సంవత్సరాల నుండి ఇక్కడ తన ఆధిపత్యాన్ని చెలాయిస్తున్నాడు. అసోసియేషన్ చెప్పుకొని ఇతను కండక్టర్ అయినప్పటికీ వివిధ బస్టాండ్లలో సూపర్వైజర్ గా ఓడి డ్యూటీలు పొందుతూ రాంపూర్ లో ఉన్నటువంటి ఇండస్ట్రియల్ ఏరియాలో సొంతగా క్రిస్టియన్ చర్చిని నిర్వహిస్తూ దానికి పాస్టర్ గా వ్యవహరిస్తూ పేద మహిళలు పేద కుటుంబాల నుండి చెందాల రూపంలో డబ్బులు వసూలు చేస్తూ తన ఆస్తులు కూడా పెట్టుకుంటున్నాడు, నేను ఎస్సీ ఎస్టీ నాయకుడిని అని చెబుతూ పాస్టర్ గా చర్చిలను నిర్వహిస్తూ నేను ఎస్సీ ఎస్టీలకు నాయకున్ని అని అజామహేసి చేస్తూ ఈ వరంగల్ రీజన్ లో ఉన్న ఎస్సీ ఎస్టీ నాయకులలో విభేదాలు సృష్టిస్తూ రాష్ట్ర కమిటీని కూడా తప్పుదారి పట్టిస్తున్నాడు , ఇతను పాస్టర్ గా చర్చిలు నిర్వహించే అతను ఎస్సీ ఎస్టీ సభ్యుడు ఎలా అవుతాడు తెలియాల్సి ఉన్నది , టి జి ఎస్ ఆర్ టి సి మేనేజ్మెంటును తను రాష్ట్ర నాయకుడిని అని తప్పుదారి పట్టిస్తూ తను క్రిస్టియన్ పాస్టర్ అయినప్పటికీ ఇక్కడున్న ఎస్సీ ఎస్టీ నాయకులను మరియు ఉద్యోగులను తప్పుదారి పట్టిస్తున్నారు. ఇతనికి ఎస్సీ ఎస్టీ సంఘానికి ఎలాంటి సంబంధం ఉందో తేల్చాల్సిన అవసరం ఉంది అని, అలాగే మారేపల్లి శేఖర్ ఎస్సీ నా, ఎస్టీ నా, లేక బీసీన అనేది ఆర్టీసీ వరం గల్ రీజినల్ యాజమాన్యం కూడా తేల్చవలసి ఉందని పై పూర్వ రీజనల్ కమిటీ నాయకులైన బట్టు స్వామి, తోట శ్రీనివాస్, గడ్డం తిరుపతి, ఆకారపు మురళి, మూడు రమేష్, తదితరులు బహిరంగ లేక విడుదల చేసిన వారిలో ఉన్నారు. మారేపల్లి శేఖర్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ మాత్రమేఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం శ్రీనివాస్మారేపల్లి శేఖర్ ఆర్టీసీ ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ మాత్రమేనని అన్నారు. పై పూర్వ రీజినల్ కమిటీ ఆరోపణలలో వాస్తవం లేదని వరంగల్ జిల్లా ఇన్చార్జ్ అంటూ వారు చేసిన అభియోగం తప్పని, ఏదైనా సమస్యలు ఉంటే రాష్ట్ర కమిటీకి తెలియజేయాలని, బహిరంగంగా పత్రికల్లోకెక్కడం మంచిది కాదని ప్రభాతవార్త ద్వారా ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ తెలియజేశారు.

# ఉద్యోగుల ఐక్యతను దెబ్బతీసేందుకు కొత్త సంఘాల ఏర్పాటు

*ఐనవోలు, ప్రభాతవార్త*

రెవెన్యూ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల ఐక్యతను దెబ్బతీయడానికి కొత్త సంఘాల ఏర్పాటుతో సంఖ్యా బలం చూపించుకోవాలని విశ్వ ప్రయత్నం చేస్తున్నారని తెలంగా ణ రెవెన్యూ ఎంప్లాయిస్ నాన్ గెజి టెడ్ అసోసియేషన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు మరుపట్ల మ ల్లయ్య ఆదివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు.కొన్నేళ్ల నుండి రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న నాన్ గెజిటెడ్ ఉద్యోగులకు సంబంధించిన స మస్యలను పరిష్కరించలేని సంఘాలు ఉండడంతో తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ నాన్ గెజిటెడ్ అసో సియేషన్ సంఘంగా స్థాపించు కున్నట్లు పేర్కొన్నారు.అందులో మండల సర్వేయర్స్,ఎంపీ ఎస్వో లు, సీనియర్ సహాయకులు, గి ర్ధవర్లు, జూనియర్ సహాయకులు, జూనియర్ సహాయకులు,టైపి స్టులు ,స్టేనో కం టైపిస్టులు, ప్రభుత్వ డ్రైవర్లు, రికార్డ్ సహాయకులు, ఆఫీస్ సబార్డినెట్లు, వాచ్ మెన్ లు ఉన్నారని తెలిపారు. కొంతమంది ఉన్నతాధికారులు రెవెన్యూలో అందరం ఒక్కటిగా ఉందామని అంటూనే వాళ్లకున్న సంఘాలు రెవెన్యూలో చాలవు అన్నట్లుగా మళ్లీ కొత్త సంఘం నయాబ్ తా సిల్దారులను కలుపుకొని ఏర్పా టు చేయడంలో అంతర్యం ఏమిటో అర్థం చేసుకోవాలని కోరారు. నాన్ గెజిటెడ్ సంఘాన్ని సమిష్టి కృషితో స్థాపించుకొని ప్రణాళిక బద్దంగా ముందుకు వెళ్తుంటే కొంతమంది గెజిటెడ్ ఉద్యోగులు తెలంగాణ రె వెన్యూ ఎంప్లాయిస్ నాన్ గెజిటెడ్ అసోసియేషన్ను విచిన్నం చేసే ప్రయత్నం చేస్తున్నారని వివరిం చారు. జిల్లాల పునర్విభజన జీవో 317, జీవో 81 వల్ల రాష్ట్రంలో అందరి ఉద్యోగాలతో పాటు రెవెన్యూ ఉద్యోగులు కూడా నష్టం జరిగిన మాట వాస్తవమని పేర్కొ న్నారు. వీఆర్ఏ నుంచి జూనియర్ అసిస్టెంట్గా క్రమబద్ధీకరణ కాపాడిన ఉద్యోగుల సమస్యల వారిని సూ పర్ న్యుమరి జూనియర్ అసిస్టెంట్ గా క్రమబద్ధీకరణ చేసినారు వారి ని వెంటనే రెగ్యులర్ జూనియర్ అ సిస్టెంట్ గా అప్గ్రేడ్ చేసి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని ప్ర కటనలో పేర్కొన్నారు. రెవెన్యూ శాఖలో అనుభవమున్న వీఆర్వోలను ఇతర శాఖలకు కేటాయించిన వారిని ఎలాంటి పరీక్షలు నిర్వహించకుండా మళ్లీ గ్రామానికి రెవెన్యూ అధికారితో పాటు వీఆర్ఏలను సైతం ని యమించాలన్నారు.ప్రభుత్వ భూ ములు ఆస్తుల పరిరక్షణ, ప్రకృతి వైపరీత్యాలు సంభవించి పంట నష్టం ,ఇల్లు కూలడం ,వ్యక్తులు మరణించడం వంటి ఏ నష్టం వాటి ల్లిన వెంటనే ఉన్నతాధికారులకు తగు సమయంలో సమాచారం ఇచ్చుటకు వీలుగా ఉంటుందని పేర్కొన్నా రు. వీఆర్ఏ నుండి జూనియర్ అసి స్టెంట్ గా క్రమబద్ధీకరణ లో భాగం గా 60 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏల ను ఏ శాఖకు కేటాయించకుండా రెవెన్యూ శాఖలో ఉండబడిన వారి వారసులను గ్రా మ రెవెన్యూ అసిస్టెంట్గా నియమిం చి ఉద్యోగ భద్రత కల్పించాలన్నా రు. ప్రభుత్వ ఉద్యోగుల హక్కుల లో భాగంగా జిపిఎస్ తొలగించి జిపిఎఫ్ పద్ధతిని అమలు చేసి కొన్ని మండలాల్లో నయాబ్ తాసి ల్దార్లు కు రావలసిన ఇంక్రిమెంట్ సలిడార్ లీవ్స్ ఉద్యోగి దరఖాస్తు చేసుకున్న కూడా ఏవో సాకులు చెప్పి ఇబ్బందులు గురి చేస్తున్నా రని తెలిపారు. ఉద్యోగులకున్న హక్కులను కాలరస్తున్నారని వెంటనే ఇంక్రిమెంట్స్ సాలిడేర్ లీవ్స్ బిల్లులు చేసి ట్రెజరీ కార్యాలయంకు పంపాలని డిమాండ్ చేశారు. రెవె న్యూ ఉద్యోగులకు ఐక్యత ఎంత ముఖ్యమో ఆత్మగౌరవం అంతే ము ఖ్యమన్నారు. గతంలో తెలంగాణ ఉద్యమంలో కూడా కేవలం ఆ త్మగౌరవం కోసమే పోరాడిన సంగతి అందరికీ విధితమేనని ఆత్మకూర్మం అనేది వ్యక్తులతో పాటు సంఘానికి కూడా అంతే ముఖ్యమన్నారు. అం దుకుగాను రెవెన్యూ ఉద్యోగులం దరూ ఒకే సంఘముగా ఐక్యంగా ఉండి సమస్యలను పరిష్కరించు కుందామని ఆయన

# విద్యార్థులను పాపం అనని జ్యోతిరావుపూలే ప్రిన్సిపాల్

**-రెండుగంటల పాటు చలిలోనే వీక్షించిన విద్యార్థులు, తల్లిదండ్రులు**

**-ఆలస్యంగా వచ్చినందుకే పనిష్మెంట్ అంటున్న ప్రిన్సిపాల్**

**-కలెక్టర్ ఆదేశాలతో గేటు తెరిచిన సిబ్బంది**

*ఖానాపురం, డిసెంబర్ 15, ప్రభాతవార్త*

మండలంలోని వజినెపల్లి గ్రామంలో నెక్కొండ మండలానికి చెందిన మహాత్మగాంధీజ్యోతిరావుపూలే బాలికల గురుకుల పాఠశాలలో రెండో ఆదివారం కావడంతో తమ పిల్లలను చూసుకునేందుకు వచ్చిన తల్లిదండ్రులు కాసేపు ఆరుబయట సరదాగా గడిపి పిల్లలను సాయంత్రం సమయంలో అరగంట సమయం ఆలస్యంగా వచ్చినందుకు రెండు గంటల పాటు చలిలోనే పిల్లలు వారి తల్లిదండ్రులు నిరీక్షించిన సంఘటన జరిగింది. పూర్తి వివరాల్లోకి వెళితే ప్రతి నెల రెండో శనివారం పిల్లల తల్లిదండ్రులు వచ్చి చూసుకోవాల్సి ఉండగా ఆరోజు ప్రభుత్వపరమైన కార్యక్రమం ఉండటంతో ఆదివారం కావాలని పాఠశాల ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు మెసేజ్లు పంపించారు. తమ పిల్లలను చూసుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి పాఠశాలకు చేరుకున్న తల్లిదండ్రులు వారి పిల్లలతో ఆరుబయట కాసేపు ముచ్చటించుకొని ఆలన పాలన అడిగి తిరిగి తీసుకొచ్చే సమయానికి ఆలస్యం అయిందని పాఠశాల విద్యార్థులను అనుమతించేదే లేదని, ఉపాధ్యాయురాలు ఖరాకండిగా సమాదానం చెప్పడంతో కంగుతిన్న తల్లిదండ్రులు ఇదేంటి మేడం అని మరో మారు ఈ విధంగా జరుగకుండా చూసుకుంటామని క్షమించాలని ప్రాదేయపడిన కూడా అనుమతించకుండా రెండు గంటల పాటు వేచి ఉన్నారు. జ్యోతిరావుపూలేబాలికల పాఠశాల ముందు జనం పెద్దమొత్తంలో కానరావడంతో అటుగా వెలుతున్న పెట్రోలింగ్ పోలీస్ సిబ్బంది విషయం ఏమిటని తెలుసుకోగా పిల్లల తల్లిదండ్రులు విషయం చెప్పారు. పాఠశాల సిబ్బందితో పోలీస్ సిబ్బంది మాట్లాడి బాగా చలిగా ఉంది పిల్లలను లోనికి తీసుకోవాలని వారు కోరిన కూడా ఏమి పట్టనట్లు వ్యవహరించారు. అసలుకే రోజు బాగా లేవు చలివిపరీతంగా వేస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రాదేయపడిన కూడా పాఠశాల ప్రిన్సిపాల్ చలించలేదు. విద్యార్థులు చలిలో వణుకుతున్న విషయం జిల్లా కలెక్టర్ సత్యశారదకు దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన కలెక్టర్ జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి పుష్పలతకు విషయం తెలుపడంతో జ్యోతిరావుపూలే ప్రిన్సిపాల్పై మండిపడ్డారు. రెండు గంటల పాటు పిల్లలను చలిలో ఉంచడం ఏమిటని ప్రిన్సిపాల్పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ పిల్లలను వెంటనే లోనికి అనుమతించి జరిగిన విషయంపై పూర్తి వివరణ అడిగారు. వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ సత్యశారదకు, డీటీడబ్ల్యూవో పుష్పలతకు విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. పిల్లలతో కనీసం 15 రోజులకు ఒకసారైన కూడా ఫోన్లో మాట్లాడనివ్వరని మాట్లాడాలని ఫోన్ చేసినా కూడా దురుసుగా సమాదానం చెప్పి ఫోన్ పెట్టాస్తారని తల్లిదండ్రులు తెలిపారు.



# గ్రూప్ 2 పరీక్షా కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

*డిసెంబర్ 15, వరంగల్ కలెక్టరేట్ :*

వరంగల్ నగరంలో కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య ఆదివారం ప్రారంభమైన గ్రూప్ 2 మొదటి, రెండవ పేపర్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.టిజిపిఎస్సి ఆధ్వర్యంలో జరుగుతున్న గ్రూప్ 2 పరీక్షల నిర్వహణను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పరిశీలించారు. వరంగల్లోని రెడ్డిపాలెం ఇంఫాన్ట్ జీసస్ పాఠశాలలో నిర్వహిస్తున్న గ్రూప్ 2 పరీక్ష కేంద్రాన్నీ కలెక్టర్ పరిశీలించారు. పరీక్ష నిర్వహణ గదులను, వైద్య ఇతర సౌకర్యాలను కలెక్టర్ తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రం వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు పరిశీలించారు. పరీక్ష సమయంలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతనే పరీక్ష





కేంద్రాలకు అనుమతించాలన్నారు. ఆదేవిధంగా టీటీడీ కళ్యాణ మండపం పక్కన గల అదనపు కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములను పరిశీలించి పరీక్ష కేంద్రాలకు తరలించే ప్రక్రియను సిబ్బందిని వివరాలను అడిగి తెలుసుకున్నారు. వరంగల్ జిల్లావ్యాప్తంగా ఆదివారం జరిగి నగ్రూప్ 2 పరీక్ష మొదటి పేపర్ కు ఉదయం 11,310 అభ్యర్థులకు గాను 5,275 మంది 46.64 శాతం హాజరు, 6,035 మంది అభ్యర్థులు గైర్హాజరు,మధ్యాహ్నం గ్రూప్ 2 రెండవ పరీక్షకు 11,310 మంది అభ్యర్థులకు గాను 5,245 మంది 46.37 శాతం అభ్యర్థులు హాజరు, 6,065 అభ్యర్థులు గైరుహాజరైనారు. కలెక్టర్ వెంట ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, పరీక్షల రీజినల్ కోఆర్డినేటర్ శ్యామ్ ప్రసాద్, కలెక్టరేట్ పర్యవేక్షకులు విశ్వప్రసాద్, పరీక్షల కేంద్ర పర్యవేక్షకులు తదితరులు ఉన్నారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ లో నూతన భవనానికి శంకుస్థాపన

### కార్యక్రమంలో పాల్గొన్న నగర మేయర్ ఎమ్మెల్యే

*డిసెంబర్ 15, వరంగల్ క్రైమ్ :*



హనుమకొండ లోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ లో నూతనంగా నిర్మించనున్న భవనానికి వరంగల్ (పశ్చిమ) శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నగర మేయర్ గుండు సుధారాణి ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ న్యూ డిల్లీ లో పార్లమెంట్ ముందు గల రెడ్ క్రాస్ రోడ్డు మాదిరిగా రోడ్ నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యే గారు కోరిన మేరకు అట్టి మార్గానికి బల్దియా ద్వారా రెడ్ క్రాస్ రోడ్డు గా నామకరణం చేసేవిధంగా చర్యలు తీసుకుంటామని మేయర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ గుజ్జుల వసంత మహేందర్ రెడ్డి, ఐ ఆర్ సి ఎస్ ఛైర్మెన్ డా. పి. విజయచందర్ రెడ్డి, వైస్ ఛైర్మన్ పెద్ది వెంకటనారాయణ గౌడ్, కోశాధికారి బొమ్మిని పాపి రెడ్డి, రాష్ట్ర ఏం సి ఈ సి వై ఆర్ సి సభ్యులు ఈవి శ్రీనివాస్ రావు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**కార్పొరేటర్ కుటుంబ సభ్యులకు ఆత్మీయ పరామర్శ**


ఇటీవల గ్రేటర్ వరంగల్ నగరంలోని 22వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి మాతృమూర్తి సరోజన మరణించి ఏడవ రోజును పురస్కరించుకుని అను చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బస్వరాజు కుమారస్వామి కుటుంబ సభ్యులను ఆత్మీయంగా పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు గోపాల్ నవీన్ రాజ్, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు కోడం శివక్రిష్ణ, తోట వేణు, తోట హరీష్,మబ్బు ప్రవీణ్ కుమార్, తౌటి శ్రీనివాస్, కోటి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

*ఐనవోలు,డిసెంబరు15,ప్రభాతవార్త*

మండలంలోని కక్కిరాలపల్లి గ్రామం లోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవా లయం వద్ద ఆదివారం తాంత్రిక గు రుస్వామి ఆధ్వర్యంలో స్వామివారి మహా పడి పూజ మహోత్సవం అం గరంగ వైభవంగా నిర్వహించారు. స్వామియే శరణం అయ్యప్ప శ రణం అయ్యప్ప..స్వామి శరణం అ య్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో కక్కిరాలపల్లి మా ర్మోగింది.ఈ మహపడిపూజ మహోత్స వానికి పెద్దఎత్తున అ య్యప్ప స్వాములు,భక్తులు పాల్గొని అ య్యప్ప నామస్మరణం,భజన పా టలు,భక్తి గీతాలను ఆలపించారు. ముందుగా మొదటి పూజ శ్రీ విఘ్నే శ్వర స్వామికి ప్రారంభించి ఆనవా యితీగా అంబిమాత పూజ ని ర్వహించిన అనంతరం ధర్మశాస్త్రి అ య్యప్పకు 18 కళాశాలతో కూడిన గంగ యమునా కావేరి గోదావరి కృ ష్ణమ్మ జలలతో పాటు పాలు గంధం చందనం కుంకుమ విభూది నెయ్యి పెరుగు పాలు పలు రకాల పండ్లతో స్వామి వారికి అభిషేకం నిర్వహిం చారు. అనంతరం అన్నదాన కా ర్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం లో గురుస్వాములు గుండపు కిషన్ , చిర్ర రాజు, గాండ్ల సుమన్, రాజేం దర్, నాగరాజు,స్వామి, కంజర్ల భా స్కర్ ఉన్నారు.



## ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మైనార్టీ నాయకులు

*డిసెంబర్ 15, వరంగల్ క్రైమ్ :*

వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 36వ డివిజన్ లో ముక్తి పాలీ క్లినిక్ ఆధ్వర్యంలో డా కూరపాటి రమేష్ ప్రతి ఆదివారం పేదవారు నివసించే ప్రాంతాన్ని ఎంచుకొని అందులో హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరుగుతుంది ఇట్టి కార్యక్రమం ను వరంగల్ జిల్లా మైనారిటీ నాయకులు మొహమ్మద్ అయూబ్ గారు ప్రారంభించడం జరిగింది అయూబ్ మాట్లాడుతూ ఇలాంటి హెల్త్ క్యాంప్ లా ద్వారా పేద వారికీ లాభం జరుగుతుంది డివిజన్ లోని ప్రజలు ఉపయోగించు కోవాలి. ఇ లాంటి మంచి కార్యక్రమం చేపట్టిన డా : కూరపాటి దంపతులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు రానున్న రోజుల్లో ఈ కార్యక్రమాన్ని ప్రతి డివిజన్ ఏర్పాటు చేయాలని డాక్టర్ కూరపాటి రమేష్ దంపతులకు విన్నవించుకున్నారు కార్యక్రమంలో చింతల్ ప్రాంతానికి చెందిన మాజీ కోఆప్షన్ నెంబర్ చాంద్ గారు డివిజన్ అధ్యక్షులు సుయలు గారు సీనియర్ నాయకులు తజములు గారు అంజాద్ గారు జమాదిస్లామీ అధ్యక్షులుఅలీమ్ గారు జావీద్ డా : సురేష్ గారు తదితరులు పాల్గొన్నారు



వరంగల్ వార్త

## సహారా బాధితుల కోసం పాదయాత్ర

**బాధితుల పట్ల నిర్లక్ష్యంతో నిర్మల సీతారామన్**

**బాధితులపై చోద్యం చూస్తున్న కేంద్ర ప్రభుత్వం**

**ఆల్ ఇండియా జనా ఆందోళన సంఘర్షణ**

**అధ్యక్షురాలు పూజిత మిశ్రా**

*భీమదేవరపల్లి డిసెంబర్ 15 ప్రభాతవార్త:*

మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూర్ లో సహారా బాధితుల కోసం పాదయాత్ర నిర్వహించారు. ఆదివారం రోజున ఆల్ ఇండియా జన ఆందోళన సంఘర్షణ అధ్యక్షురాలు పూజిత మిశ్రా పాదయాత్రలో పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సహారా సంస్థలు




2022 మార్చి 3 మూసి వేయడం జరిగిందని కానీ ముల్కనూర్ లాంటి టౌన్లలో అక్రమంగా సహార సంస్థలు నడిపిస్తూ దోచుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అక్రమంగా నిర్వహిస్తున్న సహర సంస్థల్లో మెచ్యూరిటీ అయిన డిపాజిట్లను బాధితులకు ఇవ్వకుండా దాటవేస్తూ మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా వ్యవసాయ కూలీలు కార్మికులు వృద్ధులు మహిళలు సహారా సంస్థలో పొదుపు చేసిన డబ్బులు చెల్లించాలని పాదయాత్ర చేపట్టామని కొత్తగా సహారా సంస్థలో ఎవరూ చేయకూడదని అన్నారు. సహారా సంస్థల ఆస్తులను కేంద్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకుని బాధితులకు చెల్లించామని నిర్మల సీతారామన్ బాధ్యతారహితంగా మాట్లాడడం హాస్యాస్పదమని అన్నారు. సహారా బాధితులపై కేంద్ర ప్రభుత్వం బాధాకరమని కేంద్ర ప్రభుత్వ స్పందించి బాధితులను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలయ్య ఉపాధ్యక్షురాలు రాజేశ్వరి రవీందర్ గౌడ్ నరేష్ సునీత బాలరాజు అరుణ పద్మావతి ముల్కనూర్ సహారా బాధితులు పాద యాత్రలో పాల్గొన్నారు

## స్పీకర్ ను కలిసిన కొండా దంపతుల వీరాభిమాని

*డిసెంబర్ 15, వరంగల్ క్రైమ్ :*



వరంగల్ లోని జేపిఎన్ రోడ్ లో ఆదివారం వైభవ లక్ష్మి షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి విశిష్ట అతిధిగా విచ్చేసిన శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించిన 39వ డివిజన్ కార్యకర్త కొండా దంపతుల వీరభిమాని ఎండి యాకుబ్.

# రైతుబంధు వెంటనే రైతుల ఖాతాల్లో వేయాలి

**-మాజీ ఎమ్మెల్యే సిహెచ్.రాజారెడ్డి**

*రఘునాథపల్లి, డిసెంబరు15 ప్రభాతవార్త :*

కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం ఈ యాసంగి సీజన్లో అయినా రైతుబంధు డబ్బులను వెంటనే రైతుల ఖాతాలో వెయ్యాలని జనగామ మాజీ ఎమ్మెల్యే, సిపిఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ రాజారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం మండలంలోని శ్రీమన్నారాయణపురం గ్రామంలో చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమం పార్టీ జిల్లాకార్యదర్శి వర్గ సభ్యుడు కావటి యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహించగా, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కార్యదర్శి సిహెచ్. రాజారెడ్డి, జిల్లా సహాయకార్యదర్శి ఆది సాయన్న పాల్గొని గ్రామంలో పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు క్యాంపెనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా శ్రీమన్నారాయణపురం గ్రామానికి చెందిన



ఇటుకల హన్మాజీ,తూడి బిక్షపతి, తూడి ఆంజనేయులు, మల్లేష్, శ్రీనివాస్ మరికొంతమంది రాజారెడ్డి సమక్షంలో సిపిఐపార్టీలో చేరగా వారికి సాదరంగా పార్టీకండువాకప్పి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి ఇప్పటికే సంవత్సరకాలం గడిచిపోయింది, కానీ రైతులకు 2లక్షల రుణం మాత్రం కొంతమందికి అందలేదని, ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా రైతులను రుణాలను బేషరతుగా మాఫీచేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జిల్లాలో ఉన్న చెరువులు, కుంటలు కొంతమంది చేతిలో ఆక్రమణలకు గురవుతున్నాయి. సంబంధిత అధికారులు దీనిపై దృష్టి సారించి కబ్జాలబారి నుండి చెరువులు, కుంటలు అన్యాక్రాంతం కాకుండా చూడాలన్నారు. అంతేకాకుండా ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లపథకంలో పూర్తిగా ఇల్లులేని నిరుపేదలకు అందే విధంగా అధికారులు పథకాన్ని పారదర్శకంగా అమలు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అవకతవకలకు పాల్పడితే చూస్తూ ఊరుకునేది లేదని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండలనాయకులు తూడి రేణుబాబు, తూడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కారు-బైక్ ఢీ.. ఇద్దరికి గాయాలు

*జనగామ టౌన్, డిసెంబరు15 ప్రభాతవార్త :*

కారు- బైక్ ఢీకొన్న సంఘటనలో ఇద్దరు గాయపడిన సంఘటన ఆదివారం జరిగింది. సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఇలా ఉన్నాయి... బచ్చన్నపేటకు చెందిన సందెల అశ్విన్, ఎస్. అంజి ఇద్దరుకూడా ఎపీ 36 ఎజి 1935నంబరుగల పల్సర్‌బైక్‌పై బచ్చన్నపేట నుంచి జనగామకు వస్తుండగా మార్గమధ్యంలో ఓబుల్‌కేశ్వాపూర్ స్టేజీ రైస్‌మిల్ దగ్గర జనగామ నుంచి వస్తున్న టీఎస్ 09 ఎఫ్ఎస్ 7493నంబరుగల యాష్ కలర్ కారు అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ ఎదురుగా వస్తున్న బైక్‌ను ఢీకొట్టడంతో బైక్ నడుపుతున్న అశ్విన్ ఎడమచేయి విరిగి తీవ్రంగా గాయాలు కాగా, వెనుక కూర్చున్న అంజి కి కూడా గాయాలు అయినట్లు తెలిపారు. సంఘటనలో గాయపడిన వారినిస్థానికులు 108ద్వారా జనగామ ఆస్పత్రికి చికిత్సనిమిత్తం తరలించినట్లు తెలిపారు. కాగా అతివేగం, అజాగ్రత్తగా కారునడిపి ప్రమాదానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని బాధితుల కుటుంబ సభ్యులు మల్యాల శ్రీధర్ చేసిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

*జనగామ టౌన్, డిసెంబరు15 ప్రభాతవార్త :*

రోడ్డుప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన సంఘటన జనగామ పట్టణంలో జరిగింది. సంఘటనకు సంబంధించి మృతుడి అన్న తాటికొండ నాగరాజు చేసిన ఫిర్యాదు మేరకు పోలీసులుతెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... జనగామ పట్టణంలోని బాణాపురం ఇందిరమ్మ కాలనీకి చెందిన తాటికొండ జగదీష్(40) శనివారం రాత్రి 11.30గంటల సమయంలో ఎపీ36జె 7794 నంబరుగల హోండాషైన్ బైక్‌పై హైదరాబాద్ రోడ్డులో వెళ్లుతూ సురక్ష ఆస్పత్రివద్ద యూ టర్న్ తీసుకొని జనగామ చౌరస్తా వైపు తిరుగుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో బైక్‌పైనుంచి కిందపడిన జగదీష్ తలకు తీవ్ర గాయాలు కాగా స్థానికులు 108ద్వారా జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. ఆస్పత్రినుంచి వచ్చిన సమాచారం మేరకు ఆస్పత్రికి వెళ్లిచూడగా తమ్ముడు జగదీష్ పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు సూచించిన మేరకు వరంగల్ ఎంజీఎంకు తరలించి చికిత్స చేస్తున్న తరుణంలో ఆదివారం తెల్లవారుజామున మృతిచెందినట్లు వైద్యులు తెలిపారన్నారు. కాగా, ఈవిషయమై పోలీసులకు ఫిర్యాదుచేయగా పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా దత్తాత్రేయ జయంతి వేడుకలు

*జూలూరుపాడు, డిసెంబర్ 15 - ప్రభాతవార్త:*



స్థానిక షిరిడి సాయిబాబా మందిరంలో ఆదివారం దత్తాత్రేయ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ పూజారి మాదిరాజు శ్రీరామచంద్రమూర్తి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు వినియోగం చేశారు ఈ కార్యక్రమంలో లేళ్ళ వెంకట్ రెడ్డి కంచర్ల రామారావు పెండ్యాల నగేష్ పెండ్యాల నరసింహారావు వెంకటేశ్వర్లు గణేష్ భక్తులు తదితరులు పాల్గొన్నారు

## ఆర్థికసాయం అందించిన కోడూరు శివకుమార్‌గౌడ్

*బచ్చన్నపేట, డిసెంబరు15 ప్రభాతవార్త :*



అంత్యక్రియలకు ఆర్థికసాయం అందించిన కోడూరు శివకుమార్ గౌడ్. బచ్చన్నపేట మండలం కొన్నె గ్రామానికి చెందిన పిట్టల కేశవులు తండ్రి చంద్రయ్య అనారోగ్యంతో పరమపదించారన్న విషయాన్ని తెలుసుకున్న కోడూరు శివకుమార్ గౌడ్ వారి ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం చెప్పి అంత్యక్రియలకు రూ.5వేలు ఆర్థిక సాయం అందించారు. విషయం తెలిసిన వెంటనే వచ్చి ఆర్థికసాయం అందించినందుకు గాను కోడూరు శివకుమార్ గౌడ్‌కు వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మల్గ సిద్ధిరాములు, ఇటికాలఅభినయ్, సొప్పరి కొమురయ్య, సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు: పెండ్యాల

*జూలూరుపాడు, డిసెంబర్ 15 - ప్రభాతవార్త:*





ప్రత్యేక రాష్ట్ర అవతరణ కోసం అసువులు బాసిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సభ్యులు పెండ్యాల విజయభాస్కర్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ కమిటీ చైర్మన్ కొదుమూరు కోటేశ్వరరావు లు అన్నారు పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా అమరజీవికి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా పెండ్యాల విజయ భాస్కర్ మాట్లాడుతూ ఆర్యవైశ్యుల ఆణిముత్యం మహాత్మా గాంధీ బోధించిన సత్య ము అహింసా హరిజనోద్ధారణ అనే ఆశయాల కొరకు జీవితాంతం శ్రీరాములు కృషి చేశారన్నారు ఆంధ్ర ఉద్యమం కోసం ఆయన చేసిన త్యాగానికి అమరజీవి అనే పేరు బిరుదు లభించిందన్నారు ఉప్పు సత్యాగ్రహం లో పాల్గొని జైలు శిక్ష అనుభవించారని సత్యాగ్రహాలు క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని పలుమార్లు జైలు శిక్ష అనుభవించి గాంధీ జి చే ప్రశంసలు పొందారన్నారు భాషా ప్రాతిపదికన రాష్ట్రాల ఏర్పాటు ప్రాంతీయ భాషల వ్యాప్తికి 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి తాను బలిదానం చేసుకున్నాడని పేర్కొన్నారు గాంధీజీ చెప్పిన నిర్మాణ కార్యక్రమాలు తెలుగు నాట సక్రమంగా సాగాలంటే ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం అవసరమని ఏకంగా పోరాడి అసువులు బాసిన అనంతరం లక్ష్యాన్ని సాధించిన గొప్ప మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని కొనియాడారు

**జనగామ వార్త**



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

**-జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌భాషా**

*జనగామ టౌన్, డిసెంబరు15 ప్రభాతవార్త :*



తెలంగాణ పబ్లిక్‌సర్వీస్ కమిషన్ గ్రూప్-2 పరీక్షల నేపథ్యంలో ఈనెల 16న సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దుచేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలియచేశారు. జిల్లాలోని అధికారులు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్2 పరీక్షల విధులలో ఉన్నందున ప్రజావాణి కార్యక్రమం రద్దుచేస్తున్నామన్నారు. ప్రజలు ఈవిషయాన్ని గమనించి సోమవారం దరఖాస్తులతో కలెక్టరేట్ కార్యాలయానికి రావద్దని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రజలకు విముక్తికల్పించిన వ్యక్తి సర్దార్ వల్లభాయ్‌పటేల్

*స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు15 ప్రభాతవార్త :*



భారతదేశ మొదటి ఉపప్రధాని మొదటి హోంమంత్రి ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 75వ వర్ధంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు బొమ్మ కంటి అనిల్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు మొదటగా సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆనాటి నిజం ప్రభుత్వాన్ని మెడలువంచి నిరంకుశ పాలనుండి తెలంగాణ ప్రజల విముక్తి కల్పించిన గొప్పవ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని ఈరోజు తెలంగాణ ప్రజలు స్వతంత్రంగా ఉంటున్నారంటే అది సర్దార్ వల్లభాయ్ పటేల్ చలవేనని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ హరిశ్చంద్ర గుప్త బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాజ్ యాదవ్, రాష్ట్రనాయకులు కొంతం శ్రీనివాస్, ఉడుగుల రమేష్, మహిళామోర్చా జిల్లా అధ్యక్షురాలు కత్తుల లక్ష్మీ, బింగిరమేష్, కార్తీక్ కోట వినోద్, చందు, ఆకులక్రాంతి. పులిగిల్ల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## భక్తుడి నిలువెత్తు తులాభారం

*పాలకుర్తి, డిసెంబరు15 ప్రభాతవార్త :*

శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామికి ఆదివారం ఓభక్తుడు నిలువెత్తు చిల్లరనాణాలను తులాభారంగా సమర్పించాడు. హైదరాబాద్‌కు చెందిన భక్తుడు పబ్బసోమయ్య ఫస్ట్ వేవ్ కరోనాతో తీవ్ర అనారోగ్యానికి గురికాగా శ్రీ సోమేశ్వరస్వామికి నిలువెత్తు చిల్లరనాణెములతో తులాభారంగా సమర్పిస్తానని మొక్కుకున్నాడు. ఆరోగ్యంనయం కావడంతో నిలువెత్తు 78కేజీల సుమారు రూ.30వేల చిల్లరనాణేలను తులాభారంతో స్వామివారి హుండీలో పోశారు. కోరిన కోరిక నెరవేరడంతో స్వామివారికి మొక్కు సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సల్వాది మోహన్‌బాబు, సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, అర్చకులు డివిఆర్ శర్మ, దేవగిరి అనిల్‌కుమార్, మత్తగజం నాగరాజు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



# నర్సంపేట వార్త

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

*నర్సంపేట, డిసెంబర్ 15, ప్రభాతవార్త*

నర్సంపేట పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆదివారం 24మండల పూజ మహోత్సవంలో ఆలయ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆదేశాల మేరకు ఆలయ అధ్యక్షులు ఆలయ అర్చకుల కేంద్రం మీదుగా దాతలుగా ఉన్న రుద్రోజు సరిత మల్లేశ్వర్ దంపతుల కూతురు నందిని హర్షిని, సైరెడ్డి కృష్ణ సావంత్ శిల్ప తల్లి సరోజన, ఈగ మౌనిక ప్రదీప్ దంపదుల కుమారుడు అయాన్ శ్రీనవ్‌లు పాల్గొనగా నూతన వస్త్రాలు ధరించి స్వామివారి పూజలో పాల్గొని నైవేద్యం శిరస్సు పై ధరించి 18 మెట్ల పై జ్యోతులు వెలిగిస్తూ స్వామివారికి హారతి ఇవ్వగా మాలధర స్వాములకు నైవేద్యం ప్రసాద వితరణ చేశారు. తదుపరి అయ్యప్ప స్వామి జీవిత చరిత్రపై జరిగిన క్విజ్ పోటీలలో బహుమతులు



అందజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడుతూ డిసెంబర్ 9 సోమవారం రోజు పంపారట్టు మదన్నపేట చెరువు సమీపంలో స్వామివారి జలక్ క్రీడల ప్రదర్శనలో మై టెంపుల్ సృష్టికర్త చంద్రశేఖర్ అమెరికా నివాసితులు రెండు రోజులుగా నర్సంపేట యందు తమ అమూల్య సమయాన్ని స్వామివారి కృపలో ఉంటూ మాలధర స్వాములకి అయ్యప్ప స్వామి జీవిత చరిత్ర పై క్విజ్ పోటీలు నిర్వహించగా గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు అని వివరిస్తూ ప్రతి వారము ఫేస్బుక్ యందు మై టెంపుల్ యాప్ డౌన్లోడ్ చేస్తే క్విజ్‌లో పాల్గొని ప్రశ్నలకు సమాధానం వివరించిన వారికి ప్రతి బుధవారం బహుమతులు అందజేయడం జరుగుతుందని చెప్పారు. ఈ యాప్ తెలంగాణ ఇన్చార్జి గందే రమేష్ ఇటుకాలపల్లి గురుస్వాములు అనే తెలపడం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు సైఫా సురేష్, ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా, మాదారపు చంద్రశేఖరం, శ్రీరాం ఈశ్వరయ్య, శ్రీరాముల శంకరయ్య, దొడ్డ వేణు, మల్యాల రాజు తదితరులు పాల్గొన్నారు.

## నల్లబెల్లి ఎస్ఐగా గోవర్ధన్

*నల్లబెల్లి, డిసెంబర్ 15, ప్రభాతవార్త*



నల్లబెల్లి పోలీస్‌స్టేషన్ ఎస్ఐగా వీ. గోవర్ధన్ ఆదివారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు పోలీస్ వారికి సమాచారం అందించడంతో పాటు పోలీస్ శాఖకు సహకరించాలని ఆయన కోరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా 100కు సమాచారం అందించి పోలీస్‌శాఖ సహాయ సహకారాలు పొందడంతో పాటు రక్షణ పొందాలని ఆయన కోరారు.

## నర్సంపేటకు చేరిన ప్రజా రగ్ జోల్ యాత్ర

*నర్సంపేట, డిసెంబర్ 15, ప్రభాతవార్త*



ఈనెల 8వ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని టేకులపల్లిలో ప్రారంభమైన ప్రజా రగ్‌జోల్ యాత్ర ఆదివారం గూడూరు, ఖానాపూర్ వేప చెట్టు తండా మీదుగా నర్సంపేట పట్టణానికి చేరుకుంది. ప్రజా రగ్ జోల్ యాత్రకు గిరిజనులు ఖానాపురం వేప చెట్టు తండాలో ఘనస్వాగతం పలికారు. అనంతరం కోమల్ పల్లి తండాలో వీర జవాన్ మరణం పొందిన గుగులోతు రమేష్ నాయక్‌కి నివాళులు అర్పించి అక్కడి నుండి పాదయాత్ర నిర్వహించి వేప చెట్టు తండా చేరుకొని కార్నర్ మీటింగ్లో సందేశం ఇవ్వడం అనంతరం నర్సంపేట పట్టణ కేంద్రంలో యాత్రకు సంఘీభావంగా ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసు నాయక్, జైత్రం నాయక్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సేవాలాల్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆంగోతు రాంబాబు నాయక్ హనుమకొండ వరంగల్ జిల్లా అధ్యక్షులు కునుసోత్ మురళి, ఉప అధ్యక్షులు మోహన్ నాయక్, సేవాలాల్ సేన వ్యవస్థాపకులు సెంట్రల్ కమిటీ చైర్మన్ ధరావత్ ప్రేమ్చంద్ నాయక్, జాతీయ అధ్యక్షులు భూక్య చిన్న బాబు నాయక్, బాబు నాయక్ యాత్రను ఉద్దేశించి మాట్లాడారు. సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా, గిరిజనులపై జరుగుతున్న భౌతిక దాడులను అరికట్టాలని అలాగే ప్రభుత్వ పాలకులు గిరిజనులకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని పకడ్బందిగా అమలు చేయాలని గిరిజన చట్టాలను అమలు చేయాలని తండాలను రెవెన్యూ గ్రామపంచాయతీలుగా గుర్తించాలని తండా డెవలప్మెంట్ బోర్డును ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ యాత్రలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రవి రాథోడ్, రాహుల్ నాయక్, విద్యార్థి సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుగులోతు సంతోష్ నాయక్, మహిళా సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి నాయక్, రాష్ట్ర కార్యదర్శి భూక్య రామకృష్ణ నాయక్, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి ట్రాన్స్‌ఫార్మర్ వద్ద పరిశీలన

*చెన్నారావుపేట, డిసెంబర్ 15, ప్రభాతవార్త*

మండలంలోని జల్లి గ్రామంలో విద్యుత్ సిబ్బంది మరోసారి ట్రాన్స్‌ఫార్మర్ వద్ద పరిశీలన చేపట్టారు. గ్రామానికి చెందిన సంపంగి రాకేష్ అనే బాలుడు సెల్ చార్జి పెడుతూ విద్యుత్ షాట్‌సర్క్యూట్‌తో మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు విద్యుత్ అధికారుల ఆదేశాలతో విద్యుత్ లైన్ ఇన్‌స్పెక్టర్ వెంకన్న సిబ్బంది మహేష్‌చారి హేమంత్ కుమార్, అశోక్, రవిలు గ్రామానికి చేరుకున్నారు. ఎల్లాయిగూడెం రోడ్డు సమీపంలో ఉన్నటువంటి ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఉన్నటువంటి జేవైర్‌ను పరిశీలించారు. అలాగే ప్రమాదం జరిగిన ఇంటి వద్దకు వెళ్లి మరోసారి సరఫరా ఎలా జరుగుతుందో స్వయంగా తెలుసుకున్నారు. కాగా ఈ ప్రమాదం జరగడానికి గల కారణాలపై స్పష్టత రాలేదని ఏఈ జోగానంద్ పేర్కొన్నారు. ప్రస్తుతం విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఆటంకాలు లేవన్నారు. దీనిపై మరోసారి పరిశీలన జరుపుతామన్నారు.



## కరెంటుపై కాంగ్రెస్ నిర్లక్ష్యం

### -మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

*నర్సంపేట, డిసెంబర్ 15, ప్రభాతవార్త*



కరెంటుపై కాంగ్రెస్ నిర్లక్ష్యం వహిస్తుందని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలోని వ్యవసాయానికి మరియు గృహ అవసరాలకు లో వోల్టేజ్ సమస్య రాకుండా పెరుగుతున్న కరెంటు డిమాండ్‌కు అనుగుణంగా మూడు సబ్ స్టేషన్లు 33/11కెవిలను గతంలో మంజూరు చేయించడం జరిగిందన్నారు. నర్సంపేట మున్సిపాలిటీలోని ద్వారకపేట, నర్సంపేట రూరల్ మండలంలో గురిజాల, నల్లబెల్లి మండలంలోని కొండాపూర్ ప్రాంతాలలో సబ్ స్టేషన్‌లో మంజూరు చేయించడం జరిగిందన్నారు. సబ్ స్టేషన్ల నిర్మాణానికి కావలసిన అన్ని అనుమతులను సంపూర్ణంగా తీసుకురావడం జరిగింది. గత సంవత్సర కాలంగా నిర్మాణ ప్రక్రియ పూర్తిగా నిలిచిపోయి ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదన్నారు. దీంతో రైతులు రెండో పంట వేసుకున్న వారికి కరెంటు సమస్యలో వోల్టేజ్ సమస్య ఎదురవుతూ పంటలు ఎండిపోయే ప్రమాదం ఉంది కావున తక్షణమే సబ్ స్టేషన్ నిర్మాణ పనులను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. రైతులు సమస్యను దృష్టిలో ఉంచుకొని కరెంటు అధికారులు మరియు గెలిచిన ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం చేయకుండా సంబంధిత అధికారులతో మాట్లాడి నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలన్నారు.

## ఇందిరమ్మ కమిటీలను రద్దు చేయాలి: వినయ్‌గౌడ్

*నల్లబెల్లి, డిసెంబర్ 15, ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం అర్హులైన నిరుపేదలకు అందేవిధంగా చూడటంతో పాటు ఇందిరమ్మ కమిటీలను రద్దు చేసి పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందించాలని భారతీయ జనతా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తడుక వినయ్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేద వారికి ఇందిరమ్మ ఇండ్లు అందాలని గత ప్రభుత్వ హయాంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఆవాస యోజన పథకంలో భాగంగా రెండు లక్షల ఇండ్లను కేంద్ర ప్రభుత్వం మంజూరి చేసిందని కనీసం గత బిఆర్ఎస్ ప్రభుత్వం వాటి ఊసే తీయకుండా పేద, మధ్య తరగతి ప్రజలను మోసం చేసిందన్నారు. ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన పేరుతో అధికారం కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వంలాగా దాటవేసే ప్రయత్నం చేయడంతో పాటు పార్టీ కార్యకర్తలను ఇందిరమ్మ కమిటీల పేరుతో కాలయాపన చేసే ప్రయత్నం చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రధానమంత్రి ఆవాస యోజన పథకం ఇండ్లను ఇందిరమ్మ ఇండ్లుగా చెప్పుకుంటూ దాటవేస్తుందని ఆయన దుయ్యబట్టారు. ఇప్పటికైనా ఇందిరమ్మ కమిటీల పేరుతో ఏర్పాటు చేసిన కమిటీలను రద్దు చేసి అర్హులైన పేదలను గుర్తించి ప్రతి ఒక్కరికి ఇల్లు అందేలా చూడాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## అర్హులైన నిరుపేదలందరికీ వెంటనే ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలి

### -సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్(ప్రజాపంథా) డిమాండ్

*నర్సంపేట, డిసెంబర్ 15, ప్రభాతవార్త*



ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో నిరుపేదలందరికీ మొదటి విడతలోనే ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ (ప్రజాపంథా) నర్సంపేట డివిజన్ కార్యదర్శి అడ్డూరి రాజు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన డివిజన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వే మొదట్లోనే నిరుపేదలందరికీ ఇండ్లను కేటాయించేందుకు ప్రజాప్రతినిధులు అధికారులు నిజాయితీగా పని చేయాలని కోరారు. గతంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం అట్టహాసంగా డబల్ బెడ్ రూమ్ ఇళ్లను ప్రారంభించినప్పటికీ నిరుపేదలకు మొండి చెయ్యి చూపారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే నిరుపేదల సమస్యలు తీరుతాయని ఆశతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని గెలిపించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో చిత్తశుద్ధి చూపాలని ఈ సందర్భంగా రాజు కోరారు. రాష్ట్రంలో ఉన్న ప్రజల కార్మికులు కర్షకులు రైతుల సమస్యలు పరిష్కరించడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చొరవ చూపాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ డివిజన్ నాయకులు కత్తుల కొమురయ్య, బానోతు బుచ్చన్న, జవహర్లాల్, కుసుమ మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐని కలిసిన ప్రజాసంఘాలు

*నల్లబెల్లి, డిసెంబర్ 15, ప్రభాతవార్త*



నల్లబెల్లి ఎస్ఐగా వి. గోవర్ధన్ ఆదివారం పదవీ బాధ్యతలు చేపట్టడంతో ప్రజా సంఘాల నాయకులు ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రజా సంఘాల నాయకులు బొట్ల నరేష్ మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ శాంతి భద్రతలను కాపాడాలని నూతన ఎస్ఐని ఆయన కోరారు. వీరి వెంట బొమ్మకంటి అనిల్, ఆగబోయిన రవి, ప్రశాంత్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# సిల్వర్ జూబ్లి అవార్డు అందుకుంటున్న వెంకటేశ్వర్లు

భూపాలపల్లి, డిసెంబర్15, ప్రభాతవార్త
సింగరేణిలో 25 సంవత్సరాల పాటు యాక్టివ్ రెస్క్యూ సర్వీస్ పూర్తి చేసుకున్న సందర్భంగా భూపాలపల్లి ఏరియాకు చెందిన సీనియర్ మైనింగ్ సర్దార్ బత్తుల వెంకటేశ్వర్లు సిల్వర్ జూబ్లి అవార్డుకు ఎంపికయ్యారు. గత 25 సంవత్సరాలుగా సింగరేణిలో ఎన్నో ఎమర్జెన్సి సమయంలో ప్రాపర్టీ కాకుండా ప్రాణాలకు తెగించి సుధీర్ఘమైన సేవలను అందించినందుకు గాను ఈ అవార్డు ఎంపికయ్యారు. కరోనా సమయంలో భూపాలపల్లి ఏరియాలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఇంటింటికి కూరగాయలు, కిరాణం, పాలు వంటి సదుపాయాలు అందించటం జరిగిందించారు. కరోనా సమయంలో కార్మికులు ఇంటి నుండి బయటకు రాకుండా హెచ్చరికలు చేస్తూ అప్రమత్తం చేస్తూ సేవలను అందించటం జరిగింది. అదే విధంగా బత్తుల వెంకటేశ్వర్లు చేసిన సేవలను గుర్తించి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు, బెస్ట్ సిటిజన్ ఆఫ్ ఇండియా అవార్డును సైతం అందుకున్నారు. ఆయన సేవలను గుర్తించిన సింగరేణి యాజమాన్యం భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ బెస్ట్ సర్వీస్ అవార్డుకు ఎంపిక చేశారు. సింగరేణిలో



25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బత్తుల వెంకటేశ్వర్లుకు సిల్వర్ జూబ్లి అవార్డుకు ఎంపిక కావటం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ అవార్డుకు అందుకునేందుకు ప్రోత్సహించిన సీఎండీ ఎన్ బలరాం, భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ రాజేశ్వర్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బత్తుల వెంకటేశ్వర్లుతో పాటు భూపాలపల్లికి చెందిన ఏ రాజారాం, బి లక్ష్మీనారాయణ, జి సంపత్‌లకు కూడా అవార్డు పొందుతున్నట్లు ప్రకటించారు.

జయశంకర్ వార్త

## కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలి

భూపాలపల్లి, డిసెంబర్15, ప్రభాతవార్త



సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలను పెంచాలని సింగరేణి కోల్‌మైన్స్ కాంట్రాక్ట్ అండ్ అవుట్ సోర్సింగ్ లేబర్ యూనియన్ భూపాలపల్లి ఏరియా ఇంచార్జీ కోలా నాగేంద్రబాబు కోరారు. భూపాలపల్లి పర్యటనకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. గడచిన పది సంవత్సరాల నుండి గత ప్రభుత్వం కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలను పెంచనందున ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలను పెంచాలని ఈ సందర్భంగా కోరారు.

## డిసెంబర్ 18న క్రాస్ కంట్రీ ఎంపికలు

భూపాలపల్లి, డిసెంబర్15, ప్రభాతవార్త
జయశంకర్ భూపాలపల్లి జిల్లా స్థాయి క్రాస్ కంట్రీ ఎంపికలు ఈనెల 18న కాటారం మండల కేంద్రంలో చింతకాని క్రాస్‌రోడ్డు సమీపంలో నిర్వహించటం జరుగుతుందని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పూతల సమ్మయ్య తెలిపారు. జిల్లాలోని కాటారం మండల కేంద్రంలో 16, 18, 20 సంవత్సరాల వయస్సు కలిగిన బాలురు, బాలికలకు పలు పోటీలను నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈపోటీలలో 32 మందిని ఎంపిక చేసి ఈనెల 22న నాగర్‌కర్నూల్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేయటం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పొక్కూరి చిన్న రాజయ్య, కార్యదర్శులు సారంగపాణి, సాంబమూర్తి, ప్రసాద్, కోశాధికారి బెడిక రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీ ఆవాసాలకు త్రీఫేస్ విద్యుత్ సరఫరా

భూపాలపల్లి, డిసెంబర్15, ప్రభాతవార్త
నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ భూపాలపల్లి సర్కిల్ పరిధిలో ఎస్‌టిఎస్‌డిఎఫ్ నిధుల కింద ఇప్పటి వరకు 36 ఎస్టీ ఆవాసాలకు త్రీఫేస్ విద్యుత్ సరఫరా అందించామని సర్కిల్ సూపరెండెంట్ ఇంజనీర్ మల్చూర్ నాయక్ ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఇందులో ప్రతిపాదించిన 36 ఎస్టీ ఆవాసాలకు 100 శాతం విద్యుద్దీకరణ పూర్తి చేసినట్లు తెలిపారు. అన్ని మారుమూల గిరిజన పల్లెలకు విద్యుత్‌ను అందించటం లక్ష్యంగా పెట్టుకున్నామని అందుకు కావలసిన చర్యలు తీసుకున్నామన్నారు. విద్యుత్‌ను అందించటం వలన అన్ని రంగాలు అభివృద్ధిలో ముందుకు వెళుతాయని అన్నారు. ఎస్టీ ఆవాసాలకు విద్యుత్ శాఖ పెద్దపీట వేసిందని, వారు ఆర్థికంగా, సామాజికంగా ఎదగటానికి ఎంతగానో దోహదపడుతుందన్నారు. ప్రతి పల్లె విద్యుత్ వెలుగులతో విరాజిల్లాలనే లక్ష్యంగా పెట్టుకుని అందుకు అనుగుణంగా ప్రతి ఒక్కరు కంకణ బద్ధులై పనిచేస్తున్నామని మల్చూర్ నాయక్ వివరించారు.

## ఎల్ఓసి చెక్‌ను అందజేసిన ఎంఎల్ఎ

భూపాలపల్లి, డిసెంబర్15, ప్రభాతవార్త



భూపాలపల్లి ఎంఎల్ఎ క్యాంప్ కార్యాలయంలో కొత్తపల్లిగోరి మండలం జగ్గయ్యపల్లి గ్రామానికి చెందిన గద్దం స్వామిదాస్‌కు రూ. 2,50,000 చెక్‌ను ఎల్ఓసి చెక్‌ను ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు అందజేశారు. స్వామిదాస్ గుండె సంబంధిత సమస్యతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా చికిత్స నిమిత్తం విడుదల చేసిన చెక్‌ను అందజేయటం జరిగింది.

## బాలుర వసతి గృహంలో సహపంక్తి భోజనాలు

భూపాలపల్లి, డిసెంబర్15, ప్రభాతవార్త
భూపాలపల్లి పట్టణంలోని బాలుర వసతి గృహంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సహపంక్తి భోజనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సతీష్‌కుమార్, వెనుకబడిన తరగతుల సహాయ అధికారి క్రాంతికిరణ్, దాసరి ధామస్, రమేష్ ఆధ్వర్యంలో బాలుర వసతి గృహంలో సహపంక్తి భోజనాలు చేశారు.

## రైతులు పండించిన ధాన్యాన్ని సొసైటీ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అమ్మి బోనస్ పొందాలి

### - రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల

పాల్వంచ టౌన్, డిసెంబర్ 15 - ప్రభాతవార్త:
గిరిజన గ్రామం కారెగట్టులో పర్యటించిన కొత్వాలరైతులు పండించిన వరి ధాన్యాన్ని సొసైటీ ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో అమ్మి, ప్రభుత్వం ప్రకటించిన క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ పొందాలని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం పాల్వంచ మండలం పరిధిలోని కారెగట్టు లో ఉన్న కొనుగోలు కేంద్రాన్ని కొత్వాల సందర్శించారు. సొసైటీ కొనుగోలు కేంద్రం ఇంఛార్జిని కొనుగోలు ప్రక్రియ విషయమై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులనుద్దేశించి కొత్వాల మాట్లాడుతూ రైతులు దళారుల బారిన పడకుండా ప్రభుత్వమే ధాన్యానికి మద్దతు ధర ప్రకటించిందన్నారు. రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయమని అన్నారు. రైతుల కోసం ఒకే దఫా రెండు లక్షల రుణమాఫీ, రైతు బోనస్, రైతులకు ఇన్సూరెన్స్ పథకం వంటి పథకాలతో ప్రభుత్వం రైతుల పక్షాన నిలిచిందన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం అమ్మి, అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల కోరారు. గిరిజన గ్రామం కారెగట్టులో పర్యటించిన కొత్వా లఈ సందర్భంగా మారుమూల గిరిజన గ్రామమైన కారెగట్టులో రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పర్యటించి, అక్కడి మహిళలతో, ప్రజలతో సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ ఉండ్రాతి రవి, మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు యాకిరెడ్డి,వై. వెంకటేశ్వర్లు, కొదుమూరి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పదీక్ష ఎంతో పవిత్రమైనది

పాల్వంచ టౌన్, డిసెంబర్ 15 - ప్రభాతవార్త:
అయ్యప్పదీక్ష ఎంతో పవిత్రమైనదని, కఠినమైనదని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, దిదిలీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం పాల్వంచ మండలం పరిధి నాగారం గ్రామంలోని వేణుగోపాలస్వామి దేవాలయంలో ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. సొసైటీ డైరెక్టర్, గురుస్వామి చౌగాని పాపారావుతో పాటు 35 మంది స్వాములు ఇరుముడులు కట్టుకొని శబరిమలై వెళ్లారు. శబరిమలై వెళ్తున్న స్వాములను కొత్వాల అభినందించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... తెల్లవారుఝామునే లేచి, నియమనిష్టలతో పూజలు చేసే అయ్యప్ప మలాదారుల జీవితం ధన్యమన్నారు. వారికి అయ్యప్పస్వామి సాక్షాత్కారం లభిస్తుందని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమాల్లో సొసైటీ డైరెక్టర్ చౌగాని పాపారావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు కాపర్తి వెంకటాచారి, మాలోత్ కోటి, జర్పుల లింగయ్య, నాగారం మాజీ సర్పంచ్ బానోత్ రాజా, మాజీ ఉప సర్పంచ్ చందు, తదితరులు పాల్గొన్నారు.



## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పెంచిన తర్వాత ఎన్నికలు నిర్వహించాలి

భూపాలపల్లి, డిసెంబర్15, ప్రభాతవార్త



బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పెంచిన తర్వాత ఎన్నికలు నిర్వహించాలని బీసీ ఆజాద్ యూత్ ఫెడరేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ క్యాతం మహేందర్ డిమాండ్ చేశారు. ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ ఆదేశాల మేరకు రిజర్వేషన్ పెంచిన తర్వాత ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఈ విషయంలో బీసీలకు అన్యాయం జరిగితే రానున్న రోజులలో బీసీల ఆగ్రహానికి గురికాకతప్పదని హెచ్చరించారు. అన్ని కుల సంఘాలు, రాజకీయ పార్టీలతో కలిసి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్యామల హరీష్, చిలుక సమ్మయ్య, బండి రాజు, గువ్వల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## దత్తాత్రేయ విగ్రహ ప్రతిష్టాపనలో ఎమ్మెల్యే గండ్ర

భూపాలపల్లి రూరల్ , డిసెంబర్ 15, ప్రభాతవార్త:



భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని భాస్కర్ గడ్డ లో కొలువై ఉన్న దుర్గామాత శనేశ్వర ఆలయ గుడి ఆవరణలో దత్తాత్రేయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఆదివారం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గంట సత్యనారాయణ రావు హాజరైనారు. వారికి గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ అర్బన్ నాయకులు గురిజాల రవి మరియు అర్చకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర.సత్యనారాయణ రావు దత్తాత్రేయ విగ్రహానికి పూజలు మరియు అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్లూరి మధు, బుర్ర కొమరయ్య, క్యాతరాజు సాంబమూర్తి, ఉడుత మహేందర్, బౌతు విజయ్ కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్, ముంజాల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సమావేశాలను జయప్రదం చేయాలి

**-ఎస్ఎఫ్ఐ జిల్లా కోకన్వీనర్ సూర్యప్రకాష్**

బయ్యారం,డిసెంబర్15,(ప్రభాతవార్త): ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశాలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కోకన్వీనర్ గుగులోతు సూర్యప్రకాష్ పిలుపునిచ్చారు. ఆదివారం బయ్యారం మండల కేంద్రంలో విద్యార్థులతో కలసి సంబందిత పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగ సమస్యల పరిష్కారమే ఎజెండాగా ఎస్ఎఫ్ఐ పోరాడుతుందన్నారు. దానిలో భాగంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విద్యా




వ్యతిరేక విధానాలపై ఉద్యమ కార్యాచరణ రూపొందించడానికై రాష్ట్ర కమిటీ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు హాస్టళ్లలో ఉండలేని పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌సిప్‌లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో బానోత్ సింహాద్రి, లోకేష్, వినయ్, అఖిల్, తరుణ్, అజయ్, మురళి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం

## తల్లి మందలించడంతో గడ్డిమందు తాగి యువతి మృతి

మహబూబాబాద్,డిసెంబర్15,(ప్రభాతవార్త):



తల్లి మందలిండంతో కూతురు గడ్డిమందు తాగి మృతిచెందిన సంఘటన మహబూబాబాద్ పట్టణంలో శనివారం రాత్రి చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మున్సిపాలిటి పరిధిలోని సైన్‌పోర్టన్‌లో అద్దెకు ఉంటున్న ధరావత్ కవిత తన కూతురు శ్రావ్యని ఫోన్ చూస్తుందని మందలించడంతో శనివారం పురుగుల మందు తాగింది. విషయం తెలుసుకున్న తల్లి స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ అదేరోజు రాత్రి 11గంటల సమయంలో మృతిచెందింది. కాగా యువతి పట్టణంలోని ప్రైవేట్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతుంది. తల్లి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ మన్సూర్‌అలీ తెలిపారు.

## గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించాలి

మరిపెడ,డిసెంబర్15,(ప్రభాతవార్త):



గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించి ప్రజలను ఆదుకోవాలని సిపిఎం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలువాల వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని ఆనేపురంలో సిపిఎం ఆధ్వర్యంలో ఇంటింటా సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సీమలే దేశానికి పట్టుకొమ్మలని గ్రామాలు అభివృద్ధి జరిగినప్పుడే దేశాభివృద్ధి జరుగుతుందని తెలిపారు. గ్రామాల్లో మౌలిక వసతులు, అంతర్గత రహదారులు, సిసిరోడ్లు, సైడ్ డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పర్చాలన్నారు. ఉపాధిహామి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసి రోజు వేతనం రూ.600 ఇవ్వాలని కోరారు. సిపిఎం మండల నాయకులు బాణాల రాజన్న, గ్రామస్థులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో మౌలిక సౌకర్యాలు కల్పించాలి

కురవి,డిసెంబర్15,(ప్రభాతవార్త):



గ్రామాల్లో ప్రజలకు మౌలిక సౌకర్యాలు కల్పించాలని సిపిఎం గ్రామశాఖ కార్యదర్శి కొమ్ము మల్లయ్య, సీనియర్ నాయకులు చెల్లగొల్ల మల్లయ్యలు డిమాండ్ చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన ఇంటింటి కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండలంలోని నేరడ గ్రామంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో అనేక సమస్యలు పెరుకుపోయాయని దీంతో ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. నేరడ పెద్ద చెరువు నుండి పెద్ద కాలువ మారమత్తు పనులు చేస్తే 200 ఎకరాలకు సాగునీరు అందుతుందని అన్నారు. గ్రామాల్లో ప్రజలకు ఇళ్లు, రేషన్‌కార్డులు, పెన్షన్‌లు అందక ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వెంటనే ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామిలను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, వీరన్న, ఐలయ్య, వెంకన్న, ప్రజలు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం నూతన గ్రామ కమిటి ఎన్నిక

దుగ్గొండి, డిసెంబర్ 15, (ప్రభాతవార్త)

పద్మ శాలి సంఘం నూతన గ్రామ కమిటి అధ్యక్షుడిగా గోరంటల లింగమూర్తిని కమిటి సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని వెంకటాపురం గ్రామంలో ఆదివారం పద్మశాలి సమావేశం జరిగింది. గౌరవ అధ్యక్షుడిగా మాటేటి సదానందం, ఉపాధ్యక్షుడిగా మాటేటి యువరాజు, కార్యదర్శి అమాంచ సోమేశ్వర్, ఈగ రమేష్, అడ్డగట్ల ముత్యాలు, మాటేటి సంతోష్, మాటేటి రాజు, బంక సర్వేశం, కూచన సాంబయ్య, దూలం రమేష్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతామన్నారు. ప్రతి ఒక్కరు సంఘంలో సభ్యత్వం పొంది సంఘాన్ని బలోపేతం చేయాలన్నారు. నా ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజా సేవకు తగిన గుర్తింపు

మరిపెడ,డిసెంబర్15,(ప్రభాతవార్త):



మరిపెడ వాసవి క్లబ్ మండల అధ్యక్షుడు గర్రెపల్లి వెంకన్నకు ఆదివారం మదురై పట్టణంలో ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్-2024 వాసవి క్లబ్ అంతర్జాతీయ అధ్యక్షులు ఆర్.రవిచంద్రన్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ గత సంవత్సరకాలంగా పేదలు, బడుగు బలహీన వర్గాలకు వాసవి క్లబ్ తరపున సేవ చేసినందుకు గుర్తింపుగా అవార్డు ఇచ్చారని తెలిపారు. ఈ అవార్డుకు సహకరించిన వాసవిక్లబ్ సభ్యులందరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే కాలంలో ప్రజలకు మరిన్ని సేవలు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ వంగపల్లి భరత్, జిల్లా ఇంచార్జ్ ఉల్లి శ్రీనివాస్, భద్రయ్య, రామ్మోహన్‌రావు, ఉపేంద్ర, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సి,ఎస్టి సబ్‌ప్లాన్ చట్టం ద్వారా దళిత వాడలను అభివృద్ధి చేయాలి

మహబూబాబాద్ రూరల్,డిసెంబర్15,(ప్రభాతవార్త):



ఎస్సి,ఎస్టి సబ్‌ప్లాన్ చట్టం ద్వారా నిధులు కేటాయించి దళిత వాడలను అభివృద్ధి పరుచాలని సిపిఎం మండలపార్టీ కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని మాదాపురంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ఎస్సి కాలనీలో 100కుటుంబాలకు పైగా ఉన్నారని 40కుటుంబాలకు ఇళ్లు లేక టార్పలిన్స్ కప్పుకొని జీవిస్తున్నారన్నారు. గ్రామంలో సిసిరోడ్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గ్రామంలో కొంతమందికి రైతుబంధు, మరికొంత మందికి పెన్షన్‌లు, కరెంట్ జీరో బిల్లు రాక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే ఇచ్చిన హామిలు క్షేత్రస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గణేష్, బ్రహ్మం, శ్రీను, బాబు, కృష్ణ, నాగన్న, వెంకన్న, సూరమ్మ, నీలమ్మ, ఎల్లయ్య, శారధ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సమావేశాలు విజయవంతం చేయాలి

కురవి,డిసెంబర్15,(ప్రభాతవార్త):

మహబూబాబాద్ జిల్లాలోని కురవి మండలకేంద్రంలో ఈ నెల 26,27తేదీల్లో జరుగబోయే ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సమావేశాలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కోకన్వీనర్ గంధసిరి జ్యోతిబసు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక బస్టాండ్ సెంటర్‌లో సంబందిత పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ భవిష్యత్తు కార్యాచరణను రూపొందించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర కమిటీ సమావేశాలకు ముఖ్య అతిధిగా జాతీయ అధ్యక్షుడు విపి సాను పాల్గొననున్నట్లు తెలిపారు. మండల అధ్యక్షుడు కొలిపాక వీరేందర్, నాయకులు మనోజ్, నరేష్, సుమంత్, వరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వల్లభాయ్ పటేల్ వర్ధంతి

మహబూబాబాద్ టౌన్,డిసెంబర్15,(ప్రభాతవార్త):



భారత స్వాతంత్ర్య సమరయోధుడు, భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ 74వ వర్ధంతి సందర్భంగా ఆదివారం స్థానిక మార్కెట్ యార్డ్ సర్కిల్‌లో నేతాజీ సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సేవాసమితి వ్యవస్థాపకులు డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ సర్దార్ పటేల్ జాతిపిత అని వారి కృషి వల్లనే తెలంగాణకు నిజాం అరాచకత్వ పాలన నుండి విముక్తి కలిగిందన్నారు. మహబూబాబాద్ జిల్లాలో వారి విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నేతాజి సమితి ఉపాధ్యక్షులు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి వివేక్, ఉప కార్యదర్శి గంగాధర్, కోశాధికారి రోహిత్, కన్వీనర్ లక్ష్మినారాయణ, రామకృష్ణ, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, మాస్టర్ రుద్రం, కార్తికేయ, నరేష్, భాస్కర్, సాయికృష్ణ, తాతారావు పాల్గొన్నారు.

## మొదటిరోజు ప్రశాంతంగా సాగిన గ్రూప్-2 పరీక్షలు

మహబూబాబాద్ అగ్రికల్చర్,డిసెంబర్15,(ప్రభాతవార్త):

రాష్ట్రవ్యాప్తంగా ఆదివారం ప్రారంభమైన గ్రూప్-2 పరీక్షలు మొదటిరోజు ప్రశాంతంగా జరిగాయి. మొదటి పేపర్‌కు జిల్లాలో 7470మంది అభ్యర్థులకు గాను 3886మంది హాజరుకాగా 3584మంది గైర్హాజరైయ్యారు. పేపర్-2 పరీక్షకు 7470మంది అభ్యర్థులకు గాను 3868 హాజరు కాగా 3602మంది గైర్హాజరైయ్యారు. మొత్తంగా జిల్లాలో 51.78శాతం అభ్యర్థులు పరీక్షకు హాజరైయ్యారు. పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ మేరకు పరీక్ష కేంద్రాలను జిల్లా అధికారులు తనిఖీలు చేశారు.

## కన్నుల పండుగగా అయ్యప్ప స్వాముల నగర సంకీర్తన

బయ్యారం,డిసెంబర్15,(ప్రభాతవార్త):

బయ్యారంలో గురుస్వాములు పెద్దినేని వెంకటేశ్వరరావు, పూర్ణస్వామి, శ్రీనివాసచారి, అయ్యప్పస్వాముల కమిటి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన అయ్యప్ప స్వాముల నగర సంకీర్తన కన్నుల పండుగగా సాగింది. స్వాముల కీర్తనలతో బయ్యారంలో ఆధ్యాత్మికశోభ సంతరించుకుంది. నగర సంకీర్తనతో బయ్యారం మారుమోగింది. ఈ కార్యక్రమంలో తీగలపల్లి సాయి, కేశ సందీప్, రామాచారి, మద్దెల శివ, వీరన్న, రాజేష్, జగదీష్, వీరారెడ్డి, రవి, రామకృష్ణారెడ్డి, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# ఈయేడాదైనా హైలెవల్ బ్రిడ్జినిర్మాణం శంకుస్థాపన జరిగేనా?

**-ఇదిగో సర్వేలంటు మభ్యపెడుతు 10యేండ్లు కాలయాపన చేసిన గులాబి ప్రభుత్వం**

**-కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా నిర్మాణం జరిగేనాని నిత్యగోసలు పడుతున్న ప్రజల ఎదురుచూపు.**

**-సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్**

*గార్ల, డిసెంబర్15 ప్రభాతవార్త:*



కంప్యూటర్ రంగంలో ఎంతో ముందడుగు వేస్తున్న యుగంలో కూడ సరియైన రహదారి మార్గం లేక బడికివెళ్ళే పిల్లలు, పట్టణాలకు కూలీపనులకు వెళ్ళే కూలీలు, అత్యవసర పరిస్థితులు ఎదర్కొంటున్న రోగులు నిత్యం అష్టకష్టాలు పడుతున్నా ప్రభుత్వాలకు పట్టింపు లేకుండా పోతున్నాయని, బ్రిడ్జి నిర్మాణం చేపట్టడంలో కాలయాపన చేస్తు ప్రభుత్వాలు మారుతున్నాయే గాని ఈప్రాంత ప్రజల అష్టకష్టాల గోడు తీరడం లేదని సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ ఆందోళన వ్యక్తం చేశారు. హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ఆదివారం సిపిఐ మండల సమితి ఆద్వర్యంలో పాఖాలయేటి చెక్‌డ్యాం వద్ద దర్నాకార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు మన సమస్యలు, హక్కుల కోసం పోరాడాల్సిన పనిలేదని మనప్రభుత్వంలో తీర్చుకోవచ్చుని, తెలంగాణ ఏర్పడితే ప్రజల కష్టాలు తీరుతాయని స్వరాష్ట్రాన్ని సిద్దించుకొని ఏర్పాటు జరిగిన బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో కూడ సిపిఐ పార్టి ఆద్వర్యంలో, మండల అఖిలపక్షం ఆద్వర్యంలో ఎన్నో దఫాలుగా ఆందోళనలు, ధర్నాలు చేయడం జరిగిందన్నారు. ఇదిగో, అదిగో సర్వేలు, నిధులు మంజూరు అంటు మభ్యపెట్టి 10యేండ్ల పాలనలో ఎన్నికల సమయంలో చివరికి శిలాఫలకంతో కాలయాపనతో సరిపెట్టిందన్నారు. వర్షాకాలం వచ్చిందంటే రాంపురం, మద్దివంచ పంచాయితీల గ్రామాల గిరిజన ప్రజలు అరిగోసలు పడుతున్న విషయం స్థానిక ఎమ్మెల్యేలకు తెలిసినా కనీసపట్టింపు లేకుండా పోతుందని ఆవేధన వ్యక్తం చేశారు. హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి పూనుకుంటామని ఎన్నికల సమయంలో గ్రామాలలో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టి ప్రభుత్వం ఏర్పాటు జరిగిందని, ఈకాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనైనా ఈప్రాంత ప్రజల గోసలు పట్టించుకోవా లన్నారు. ఈయేడాదిలోనైనా ప్రభుత్వం హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి పూనుకోవాలని లేని యెడలా గ్రామాల ప్రజలను ఐక్యం చేసి పెద్దఎత్తున ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పార్టి మండల కార్యదర్శి జంపాల వెంకన్న, రాగం రమేష్, పోతుల నర్సింహరావు, గుండా సుధాకర్ రెడ్డి, దూపాటి జనార్దన్, భట్టు వీరన్న, సింగు రమేష్, దార్ల నాగేష్, మాగం లోకేష్, రేగల్ల మోహన్‌నెడ్డి, పున్నం వెంకన్న, చౌకాల భిక్షం, నరేష్, తదితరులున్నారు.

## ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తి చేయాలి

*గార్ల, డిసెంబర్15 ప్రభాతవార్త:*



రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ శాఖలలో ఖాళ్ళగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తి చేయాలని ప్రగతిశాల యువజన సంఘం(పివైఎల్) రాష్ట్ర నాయకులు సిహెచ్ గణేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో బిఆర్ఎస్ ప్రభుత్వ విధానాలనే అనుసరిస్తుందని ఆయన విమర్శించారు. బిస్వాల్ కమిటి నివేధిక ప్రకారం అన్ని ప్రభుత్వ శాఖలో 1.91లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని ప్రభుత్వం ప్రకటన చేసినప్పటికి నోటిఫికేషన్ ఇవ్వడం లేదన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్‌లను కాంగ్రెస్ ప్రభుత్వం తన ఖాతాలో వేసుకుంటు గొప్పలు చెప్పుకోవడం ధారుణమన్నారు. ప్రభుత్వం ప్రకటించిన జాబ్‌క్యాలెండర్ పచ్చి భూటకమని, ఖాళీఉద్యోగాలపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ వలన బిసి, ఎస్సి, ఎస్టి మైనార్టి నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారని, ఇది బహుజన, దళిత, గిరిజన ప్రజలను మోసం చేయడమేనని, ప్రభుత్వం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు వెంటనే రద్దు చేయాలని, అసెంబ్లిలో తీర్మాణం చేయాలని డిమాండ చేశారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ సులభంగా దొరకడంతో యువత మత్తుకు బానిసగా మారుతున్నారని గ్స్ మహమ్మారిని అరికట్టాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తు ఈనెల16న ఛలో అసెంబ్లీ కార్యక్రమంలో నిరుద్యోగులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## దుగ్గొండిలో ఫెస్టిసైడ్ సీడ్ షాపులు బందు

*దుగ్గొండి, డిసెంబర్ 15, ప్రభాతవార్త*

మండల కేంద్రంలో సీడ్ షాపులను ఆదివారం బంద్ చేశారు. ఈ సందర్భంగా డీలర్స్ యజమాని జన్ను రవి మాట్లాడుతూ నర్సంపేటకు చెందిన లక్ష్మీసీడ్స్ డీలర్ షాపు యజమాని పైడి రాంబాబు మృతిచెందారన్నారు. ఈ సందర్భంగా ఫర్టిలైజర్ షాపులు స్వచ్ఛందంగా బద్ చేసి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో డీలర్ యజమానులు నూనె శ్రీనివాస్, బట్టు నాగరాజు, దేవేందర్, పుల్లూరి హరికృష్ణ, గుండెకారి రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.



## వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు

*నర్సంపేట, డిసెంబర్ 15, ప్రభాతవార్త*



నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం మిని స్టేడియం నర్సంపేటలో ఉచిత వైద్య పరీక్షలు(బీపీ, షుగర్) నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ వాకర్స్ సభ్యులందరూ ఆరోగ్యవంతంగా ఉండాలని ప్రతి నెల నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంఓ హెల్ద్ అసిస్టెంట్ గోళి దామోదర్‌రెడ్డి, గోడిశాల భాస్కర్, మునిగాల రవిచందర్ రెడ్డి, వీరబోయిన శ్రావన్ కుమార్, మేడ రాము, పాలడుగు రవి పర్యవేక్షణలో ఉచిత వైద్య పరీక్షలు(బీపీ, షుగర్) నిర్వహిస్తున్నామని తెలిపారు. నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఆడెపు సదానందం, పుల్లూరి స్వామి గౌడ్, బానోతు శ్యాంసింగ్, నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ కోశాధికారి సంకినేని కృష్ణ, బిక్కు నాయక్, రవీందర్, శంకర్‌లాల్, కోదాటి మోహన్, నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ సభ్యులు మరియు మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప పడిపూజ

*చెన్నారావుపేట, డిసెంబర్ 15, ప్రభాతవార్త*



మండల కేంద్రం చెన్నారావుపేటలోని కట్టయ్యపల్లిలో ఆదివారం అయ్యప్ప పడిపూజ వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక బొనగాల రమేష్‌గౌడ్ ఇంట్లో చేపట్టిన పడిపూజకు అయ్యప్ప గురుస్వామి భద్రు విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక కుటుంబ సభ్యులు స్వాములతో కలిసి అయ్యప్పను స్మరించుకుంటూ భజన చేపట్టారు. అలాగే స్వామివారు చిత్రపటం వద్ద పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్పస్వాములకు బిక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వాములు గొడిశాల సురేందర్, పూశబోయిన సతీష్, మరాటి రవి, బొనగాల రోషణ్, తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## పోలీస్‌స్టేషన్ తనిఖీ : డిఎస్పీ

*నెల్లికుదురు, డిసెంబర్ 15, ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని స్థానిక పోలీస్‌స్టేషన్‌ను వార్షిక తనిఖీల్లో బాగంగా తొర్రూరు సిఐ జగదీష్‌తో కలిసి, తొర్రూరు డిఎస్పీ కె.క్రిష్ణకుమార్ శనివారం నిర్వహించారు. తనిఖీలో బాగంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను, పోలీస్‌స్టేషన్ రికార్డుల నిర్వాహణ, పోలీసుల వ్యక్తి సామాగ్రితోపాటు పలు అంశాలపై తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై రమేష్ బాబు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌టివిఎస్ దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలి

*చిన్నగూడూరు, డిసెంబర్15, ప్రభాతవార్త*



మహబూబాబాద్ జిల్లాకేంద్రంలోని యశోదగార్డెన్‌లో ఈ నెల 16న నిర్వహించే ఎన్‌టివిఎస్ దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు వీరేష్‌నాయక్ తెలిపారు. ఆదివారం మండలకేంద్రంలోని బాలుర వసతిగృహంలో దశాబ్ది ఉత్సవాల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తూ 12వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఉత్సవాలకు జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్‌నాయక్ హాజరవుతున్నారని జిల్లాలోని వివిధ కుల, విద్యార్థి సంఘాల ప్రతినిధులు, మేధావులు, కళాకారులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## శరణుగోషతో మార్మోగిన మండల కేంద్రం

**-మహాన్నదానంలో పాల్గొన్న అయ్యప్ప భక్తులు**

*నల్లబెల్లి, డిసెంబర్ 15, ప్రభాతవార్త*


ఆదివారం మండల కేంద్రంలోని అయ్యప్పశరణుగోషతో మార్మోగింది. మండల కేంద్రానికి చెందిన సట్ల శ్రీనివాస్‌గౌడ్ గురుస్వామి కుమారుడు సందీప్ సట్ల మహేష్‌చంద్ జన్మదినోత్సవం సందర్భంగా మహాన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అయ్యప్ప భక్తులే కాక వివిధ ప్రాంతాల్లోని అయ్యప్పభక్తులు పాల్గొన్నారు. ముందుగా అయ్యప్పశరణుగోషతో అయ్యప్పభక్తులు స్వాములు భజన కార్యక్రమం చేపట్టారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేయగా ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది అయ్యప్పస్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఇంటికన్నె గ్రామ సమస్యలు పరిష్కరించాలి

*కేసముద్రం, డిసెంబర్ 15, ప్రభాతవార్త*

కేసముద్రం మండలంలోని ఇంటికన్నె గ్రామంలో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న డిమాండ్ చేశారు. మండలంలో రెండు రోజులుగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే లో భాగంగా ఆదివారం ఇంటికన్నె గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ గ్రామంలో ముత్యాలమ్మ గుడి నుండి నాగారం ఏటిగడ్డ వరకు రైతుల వ్యవసాయ భూములు ఉన్నందున రాకపోకలు ఇబ్బందులు కలగకుండా తారు రోడ్డును వెంటనే వేయాలని కోరారు. అదేవిధంగా ఆంజనేయస్వామి గుడి ముందు నుండి ఎస్సీ కాలనీకి వెళ్లే కచ్చా రోడ్డును తక్షణమే డాంబర్ రోడ్డు గా



అభివృద్ధి చేయాలని కోరారు. గ్రామంలో ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, మహిళలకు నెలకు రూ. 2500 లు ఇవ్వాలని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆరు గ్యారంటీ పథకాలు పూర్తిస్థాయిలో అమలయ్యే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. రేషన్ కార్డులు లేని వారికి వెంటనే కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు జల్లే జయరాజు, అల్పుగొండ సావిత్ర, సోమారపు ఎల్లయ్య పాల్గొన్నారు.

# షెడ్డు నిర్మాణానికి నిధులు ఇవ్వండి

*కేసముద్రం, డిసెంబర్ 15, ప్రభాతవార్త*

మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో ఉన్న శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో ఒక షెడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రను ఆ గ్రామానికి చెందిన అయ్యప్ప స్వాములు కోరారు. మండలంలోని అమీనాపురం గ్రామంలో జరిగిన ఒక కార్యక్రమానికి ఆదివారం విచ్చేసిన రవిచంద్రను ఉప్పరపల్లి గ్రామ అయ్యప్ప స్వాములు కలిసి వినతి పత్రం అందజేశారు. గ్రామానికి చెందిన సుమారు 50 మంది వరకు అయ్యప్ప స్వామి దీక్షలు తీసుకొని ఉన్నారని వారికి కుటీరము అందుబాటులో లేని కారణంగా రామాలయం ప్రాంగణంలో షెడ్డు నిర్మిస్తే తమకు అదే కుటీరంగా ఉపయోగపడుతుందని వారు రవిచంద్ర కు



విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో అయ్యప్ప స్వాములు పరిపూర్ణాచారి, కుమారస్వామి, రాజు, ఏకాంబరం, రాంబాబు, సందీప్ తదితరులు ఉన్నారు.

# జంపన్న చారిటబుల్ ట్రస్ట్,ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

*కొత్తగూడ డిసెంబర్ 15 ప్రభాత వార్త :*

జిల్లా అందత్వ నివారణ సంస్థ, ఫీనిక్స్ జంపన్న చారిటబుల్ ట్రస్ట్,ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరంమును ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరంను మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ యొక్క ఉచిత కంటి వైద్య శిబిరంకు కొత్తగూడ గంగారం మండలాల గ్రామాల నుండి 300 మంది హాజరయ్యారు.ఈ శిబిరా నికి పెద్దఎత్తున వృద్ధులు వచ్చి వైద్య పరీక్షలు చేయించు కున్నారు.ఈ యొక్క ఉచిత కంటి వైద్య శిబిరంలో కంటి చూపు, ఇతర సంబంధిత సమస్యల తో బాధపడుతున్న 100 మందికి గాను అందులో 77 మంది ని సర్జరీ నిమిత్తం, ఉచిత ఆపరేషన్ కోసం హైదరాబాదులోని నానక్ రామ్ గూడా ,లోగల శంకర కంటి ఆసుపత్రికి ప్రత్యేక బస్సులలో పంపించారు. ఈయొక్క వైద్య శిబిరం విజయవంతం కు పూర్తి సాయ సహకారాలు అందించిన మండల నాయకులకు ప్రజలకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జంపన్న చారిటబుల్ ట్రస్ట్ మెంబెర్ జంపన్న మాట్లాడుతూ ఉచిత కంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రజాసేవే మా లక్ష్యం అని ఈ సందర్భంగా అన్నారు. ఉచిత కంటి వైద్య శిబిరం ను ములుగు నియోజకవర్గం లోని అన్ని



మండల కేంద్రాలలో నిర్వహించినట్లు తెలిపారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కొమ్మణబోయిన వేణు,గంగారాం మండల అధ్యక్షులు ఈర్ప సూరన్న,మాజీ సర్పంచ్ భూపతి తిరుపతి, అధికార ప్రతినిధి బానోతు నెహ్రూ నాయక్, మాజీ ఎంపీటీసీ మోకాళ్ళ సంతోష రాణి వెంకటేష్, సాదిరెడ్డి పెల్లి ఎంపిటిసి ననబోతుల స్వప్న లింగన్న యాదవ్ మొండ్రాయి గూడెం బి ఆర్ ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బంగారి నరేష్, తదితరులున్నారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

*తుర్కపల్లి, డిసెంబర్ 15 ప్రభాతవార్త*

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు .ఆదివారం తుర్కపల్లి మండల కేంద్రంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో 32 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన నూతన రైతు సేవ దుకాణ సముదాయ భవనాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాందేనని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో రైతులకు 54000కోట్ల లబ్ధి చేశామన్నారు వ్యవసాయ రుణమాఫీ కి 22000 కోట్లు నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. రైతులకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి వడ్లు కొన్న నాలుగు రోజుల్లో డబ్బులు జమ చేయడం జరిగిందని అన్నారు. సన్న వడ్లకు బోనస్ 500 చొప్పున ఇవ్వడం జరిగిందని అన్నారు. రాబోవు కాలంలో అందరూ రైతులు సన్న వడ్లను పండించాలని ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని అన్నారు. సన్న వడ్లు పండినచో రాష్ట్రంలో రాబోవు కాలంలో రేషన్ బియ్యం, అంగన్వాడీ కేంద్రాల్లో, హాస్టల్లో, స్కూళ్లలో సన్నబియ్యం ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఎలక్షన్లు వచ్చినప్పుడే రాజకీయంగా ఉండాలని ఆ తర్వాత అందరూ అభివృద్ధి కోసం పాటుపడాలని అన్నారు. మండలంలో ఆరు, ఏడు చెరువులకు కాలువలు లేకుంటే మోటార్ల సహాయంతో చెరువులను నింపుతున్నట్లు తెలిపారు .రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని అన్నారు .రాష్ట్రంలో ఆలేరు అభివృద్ధిలో ముందంజలో ఉందని అన్నారు. ప్రభుత్వం నుండి రావలసిన సబ్సిడీలు అందజేస్తామని అన్నారు. పిఏసిఎస్ ఆధ్వర్యంలో రైతులకు లోన్లు కూడా ఇప్పిస్తున్నట్లు తెలిపారు. మోటకొండూర్ మండలంలో పిఏసిఎస్ ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. పిఏసిఎస్ గోదాము ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు .రైతులకు గిట్టుబాటు ధర, వడ్ల కొనుగోలులో రాష్ట్రంలో ఆలేరు ముందంజలో ఉందని అన్నారు. అందరం కలిసి మెలిసి ఉండి ఆలేరు అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి ,పిఏసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, బొమ్మలరామారం చైర్మన్ గుదే బాల నరసింహ, ఆలేరు చైర్మన్ మొగుల గాని మల్లేష్ గౌడ్, యాదగిరిగుట్ట చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈసారపు యాదగిరి ,ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్ ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ కొండ్ర ముత్యాలు, ఓబీసీ జిల్లా కోఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య, మాజీ సర్పంచులు సోమొల్ల వెంకటేష్, పోగుల ఆంజనేయులు, టౌన్ అధ్యక్షుడు బోరెడ్డి మహిపాల్ రెడ్డి ,బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, నాయకులు బోరెడ్డి రాంరెడ్డి, ఎలగల రాజయ్య, పడాల శ్రీనివాస్, పిఏసిఎస్ డైరెక్టర్లు, పాల్గొన్నారు







# తృటిలో తప్పిన ప్రమాదం

*కొత్తగూడ డిసెంబర్ 15 ప్రభాతవార్త*

మండల కేంద్రం నుండి కొత్తపల్లి మీదుగా వయా రామన్నగూడెం ముస్మి కి బైక్ పై వెళుతుండగా రోడ్డుపై పోసిన వడ్లకుప్పను గమనించకుండా వెళ్లి పడిపోవడంతో గొంది కృష్ణ అనే వ్యక్తికి తీవ్ర గాయాలు, అంబులెన్స్ లో ఆస్పత్రికి నర్సంపేట తరలించారు.

# మృతుడికుటుంబానికి బియ్యం అందజేత

*గూడూరు, డిసెంబర్ 15, ప్రభాతవార్త*

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన గుర్రం సంజయ్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా ఆదివారం ఆయన కుటుంబ సభ్యులను గూడూరు సేవిక సమితి ప్రతినిధులు పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో పింగిలి స్వరూప రాణి తో పాటు పలువురు సేవికాసమితి ప్రతినిధులు పాల్గొన్నారు

# నేడు ఎన్టీవీఎస్ దశాబ్ది సభ

*గూడూరు, డిసెంబర్ 15, ప్రభాతవార్త*

నవ తెలంగాణ విద్యార్థి సంఘం (ఎన్ టి వి ఎస్ ) దశాబ్ది ఉత్సవ సభను ఈ నెల 16న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బానోతు రామన్న నాయక్ తెలిపారు. మహబూబాబాద్ లోని యశోద గార్డెన్స్ లో నిర్వహించే ఈ సదస్సుకు జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ విద్యార్థుల, ప్రజా సమస్యల సాధనకై కృషి చేసిన ఎన్ టీవీఎస్ వ్యవస్థాపన జరిగి 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ దశాబ్ది ఉత్సవ సభ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. విద్యార్థులు విద్యార్థి సంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులు, మేధావులు ఈ సదస్సుకు తరలిరావాలని రామన్న నాయక్ విజ్ఞప్తి చేశారు.

# డబ్బులు పోగొట్టుకున్న ఉపాధ్యాయుడు

*గూడూరు, డిసెంబర్ 15, ప్రభాతవార్త*

ఒక వ్యక్తి మాటల వలలో పడి ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు డబ్బులు పోగొట్టుకున్న సంఘటన గూడూరులో జరిగింది. ఆ తర్వాత తాను మోసపోయానని గుర్తించిన సదరు ఉపాధ్యాయుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మండలానికి చెందిన ఉపాధ్యాయుడు గోపీనాథ్ తనకు రూ.60 వేలు అవసరం ఉండగా ఓ దుకాణ యజమానితో సంప్రదించాడు. తాను ఫోన్ పే చేస్తానని నగదు కావాలని కోరాడు. అయితే అంత డబ్బు తన వద్ద లేదని ఆ వ్యాపారి చెప్పిన తర్వాత కొద్దిసేపటికి తనకు ఒక ఫోన్ కాల్ వచ్చిందని రూ. 60వేలు నగదు సిద్ధంగా ఉందని అంత మొత్తం ఫోన్ పే చేయమని అడగడంతో తాను ఫోన్ పే చేశానని గోపీనాథ్ తెలిపాడు. నగదు తీసుకుందామని ప్రయత్నిస్తే కొద్దిసేపటికి సదరు వ్యక్తి ఫోన్ స్విచాఫ్ పెట్టాడని అప్పుడు తాను మోసపోయానని గుర్తించానని తెలిపాడు. అతను మాట్లాడిన ఫోన్ నెంబర్ ను ట్రూ కాలర్ ద్వారా పరిశీలిస్తే ఏఎస్ఐ హోదాతో ఒక పేరు చూపిస్తున్నదని చెప్పాడు. దీనిపై ఆదివారం రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు గోపీనాథ్ తెలిపారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# అయ్యప్ప పడిపూజలో పాల్గొన్న మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత

*రాజపేట, డిసెంబర్ 15 ప్రభాతవార్త*



రాజపేట మండలం చల్లూరు గ్రామంలో ఆదివారం జరిగిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ పూజల్లో మాజీ ఆలేరు శాసన సభ్యులు, మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. అయ్యప్ప మాల ధారణ ద్వారా స్వాములు దేహ, మనసు శుద్ధి జరుగుతుందని ప్రజల్లో ప్రత్యేకమైన భక్తిశ్రద్ధలు పెంపొందించబడతాయన్నారు .మాల ధారణ చేసిన స్వాములందరు అయ్యప్ప దర్శనానికి క్షేమంగా వెళ్లి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల యువజన అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్ సామల రమేష్ స్వామి నియోజకవర్గ యువజన ప్రధాన కార్యదర్శి కటకం స్వామి మండల యువజన నాయకులు పిట్టల వెంకటేష్ తండా వెంకటేష్ కటకం పృథ్వి తదితరులు పాల్గొన్నారు.

# చలి కాలం.. జర భద్రం..!!

**- అప్రమత్తంగా ఉండాలంటున్న వైద్యులు**

**- రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న వారిపై వైరస్ దాడి**

**- చలితో పెరగనున్న న్యుమోనియా, అస్తమా కేసులు**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

రోజు రోజుకు జిల్లాలో చలి పెరిగిపోతుందని, దీనికి గాను జిల్లాప్రజలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చల్లటి వాతావరణంతో జలుబు, దగ్గు, గొంతునొప్పి, ఫ్లూ జ్వరం, ఆయాసం, స్వైన్‌ఫ్లూ కేసులు పెరుగుతున్నాయి. అస్తమా, సీవోపీడీ (క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మనరీ డీసీజ్), అలర్జీ, న్యుమోనియా తదితర శ్వాసకోశ వ్యాధుల ముప్పు పొంచి ఉంది. శ్వాసకోశ వ్యాధులతో రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న వారిపై వైరస్ త్వరగా దాడి చేస్తుందని హెచ్చరిస్తున్నారు.

**- తేమ శాతం..:** వాతావరణ మార్పులతో చల్లటి గాలులకు శరీరం తెల్లగా పొడిబారినట్లు మారిపోతోంది. పెదవులు పగిలిపోయి, ముఖం కాంతి హీనంగా మారుతోంది. అరికాళ్లు పగుళ్లు ఏర్పడుతున్నాయి. శరీరంలో తేమ శాతం తగ్గడంతో చర్మ రక్షణ శక్తి తగ్గి దురదలు వస్తాయంటున్నారు. ముఖంపై పొడిబారిపోవడం వల్ల పగుళ్లు వస్తాయని వైద్యులు వివరించారు. చేతులపై పగుల మాదిరిగా తెల్లటి గీతలు వస్తాయంటున్నారు. ఈ తరహా సమస్యలు మధుమేహం రోగులకు వస్తే ఇబ్బందులుంటాయని, ఇన్‌ఫెక్షన్ పెరుగుతుందని పేర్కొన్నారు.

**- దగ్గు, ఆయాసం..:** వాతావరణం చల్లగా ఉండడడంతో ప్రజలు ఖీసీవియర్ అలర్జీ బ్రాంకైటిస్‌ఖి బారినపడుతున్నారు. వాతావరణం మార్పుతో వైరస్ శక్తివంతం కావడంతో ప్రజలపై దాడి చేస్తోంది. దీంతో దగ్గు, ఆయాసం, గాలి పీల్చుకోవడం వంటి సమస్యలతో బాధపడే వారి సంఖ్య బాగా పెరిగింది. ఐదారు రోజుల్లో తగ్గే జబ్బు, అలర్జీలు ప్రస్తుతం వారం నుంచి రెండు వారాలు ఉంటున్నాయని తెలిపారు. న్యుమోనియా, అస్తమా వంటి జబ్బులు కూడా పెరిగే అవకాశం ఉంటుందన్నారు.



**- అస్తమా ఉంటే అవస్థే..:** అస్తమా, న్యుమోనియా, సీవోపీడీ, గుండె వ్యాధులతో బాధపడే వారికి చలికాలం కష్టమేనని వైద్యులు అంటున్నారు. చల్లటి ప్రదేశంలో తిరిగినా, చల్లటి ఆహారం తీసుకున్నా, ఏసీ గదుల్లో ఉన్నా అస్తమా సమస్య పెరుగుతుంది. చలికాలంలో దగ్గు, జలుబు వంటి సమస్యలు వస్తే అస్తమా, న్యుమోనియా రోగులకు మరింత అసౌకర్యంగా ఉంటుందని హెచ్చరిస్తున్నారు. అస్తమా, న్యుమోనియాతో బాధపడేవారు మందులు వాడకపోతే సమస్య తీవ్రంగా మారే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

**- నీరు వేడిచేసి తాగాలి..:** శ్వాసకోశ, చెవి, ముక్కు, గొంతు సమస్యలున్నవారు చలికాలంలో జాగ్రత్తగా ఉండాలి. నీరు వేడిచేసి వడపోసుకుని తాగాలి. వెచ్చని దుస్తులు ధరించాలి. శరీరం పూర్తిగా కవర్ అయ్యే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలి. చల్లటి పానీయాలు, ఐస్‌క్రీమ్‌లు తీసుకోవద్దు. గొంతునొప్పి ఉన్న వారు ప్రతిరోజూ రెండుసార్లు వేడి చేసిన నీటిలో కొంచెం ఉప్పు వేసి వాటిని పుక్కిలించి ఉమ్మి వేయాలి. ఐదారుసార్లు చేయాలి. ఇలా ఉదయం సాయంత్రం చేస్తే గొంతు నొప్పి తగ్గే అవకాశముంది. ఫ్రిజ్‌లో పెట్టిన నీరు తాగొద్దు. వేడి ఆహారం తీసుకోవాలి. ఈఎన్‌టీ సమస్యలున్న వారు వైద్యులను సంప్రదించి వారి సలహాలు పాటించాలి.

**- గుండె జబ్బు బాధితులు జాగ్రత్తగా ఉండాలి..:** చలికాలంలో గుండె జబ్బులు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని, బ్లాక్స్, కొలెస్ట్రాల్ ఉన్న వారిలో రక్తనాళాల్లో పగుళ్ల ఏర్పడే అవకాశం ఉండడంతో గుండె వైఫల్యం చెందే ముప్పు ఉంటుంది. కొన్నిసార్లు ఇన్‌ఫెక్షన్ల వల్ల కూడా రక్తనాళాలు రప్చర్ అవుతుంటాయి. చలి ఎక్కువగా ఉంటే వాకింగ్ చేయొద్దు. అధిక బరువు, అస్తమా, గుండె జబ్బులున్న వారు వాకింగ్ విషయలో అప్రమత్తంగా ఉండాలి. చలికాలంలో స్మోకింగ్ చేయడం మానివేయాలి. స్మోకింగ్, విషపదార్థాల వల్ల ముప్పు ఏర్పడుతుంది. ఆల్కహాల్ తీసుకుంటే గుండె సమస్యలు వస్తాయి. గుండె, ఊపిరితిత్తులు, కిడ్నీ బాధితులు అప్రమత్తంగా ఉండాలి. మధుమేహ రోగులు చల్లటి ప్రదేశంలో పడుకోవద్దు. పొగమంచు బారిన పడకుండా ఉండడానికి మాస్కులు ధరించాలి. గోరు వెచ్చటి నీటితో స్నానం చేయాలి. చలిగాలి ఉన్న సమయంలో వృద్ధులు బయట తిరగవద్దని హెచ్చరించారు.

## విద్యుత్ ప్రమాదం పొంచి ఉంది అధికారులు మేల్కొండి

*చెన్నారావుపేట, డిసెంబర్ 15, ప్రభాతవార్త*



నిత్యం రద్దీగా ఉండే ప్రధాన కూడలిలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌తో ప్రమాదం పొంచిఉన్న దుస్తితి చెన్నారావుపేట మండల కేంద్రంలో నెలకొంది. ఇటీవలే ప్రధాన రహదారి విస్తరణ పనులు చేపట్టారు. ఈ క్రమంలో సీసీ రోడ్డు విశాలంగా ఎత్తుగా మారిపోయింది.

**-ఒక ట్రాన్స్‌ఫార్మర్ తీశారు... మరొకటి అక్కడే ఉంచారు...**

గతంలో రోడ్డు విస్తరణ పనులకు ముందు ప్రధాన కూడలిలో రోడ్డుకు ఇరువైపుల రెండు ట్రాన్స్‌ఫార్మర్లు ఉండేవి. వీటిని ఇక్కడి నుండి తొలగించాలని స్థానికులు పులమార్లు అధికారులకు విన్నవించుకున్నారు. దీంతో ఒకవైపున ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను తీసి మరోవైపు అక్కడే ఉంచారని స్థానికులు పేర్కొంటున్నారు. అంతేగాక సీసీ రోడ్డు వేసినప్పటికి రోడ్డుపైనే స్థంబాలు అలానే ఉన్నాయన్నారు.

**-ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్....**

కాగా ఉప్పరపల్లి రోడ్డు మార్గంలో ఉన్నటువంటి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా ఉందని స్థానికులు వాపోతున్నారు. నిత్యం నర్సంపేట, నెక్కొండ, ఉప్పరపల్లి కోనాపురం, అక్కల్‌చెడ మార్గాలకు ప్రధాన కూడలిలో విద్యుత్ సమస్య స్పష్టంగా కనిపిస్తుందంటున్నారు. రోడ్డుపైనే ట్రాన్స్‌ఫార్మర్ స్థంబాలు ఉండటం వల్ల ఎప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుందో అని స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతేగాక ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆనుకొని ఉన్నటువంటి చిరువ్యాపారులు సైతం బిక్కుబిక్కుమంటున్నారు. అంతేగాక రోడ్డు విస్తరణలో పలుచోట్ల విద్యుత్ స్థంబాలు అలాగే ఉన్నాయంటున్నారు.

**-విద్యుత్ అధికారులు స్పందించాలి....**

కాగా ప్రధాన కూడలిలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మూలంగా ప్రమాదం పొంచి ఉన్నందున వెంటనే సంబంధిత విద్యుత్ అధికారులు స్పందించాలని పలువురు కోరుతున్నారు. గతంలో సైతం ఎన్నో ప్రమాదాలు జరిగాయంటున్నారు. ప్రాణాపాయం జరుగక ముందే అధికారులు స్పందించి నివారణ చర్యలు తీసుకోవాలంటున్నారు. రానున్న రోజుల్లో రద్దీ మరింత పెరిగే అవకాశం ఉన్నందున ట్రాన్స్‌ఫార్మర్‌ను ఇక్కడి నుండి తీసి మరోచోట వేయాలని పలువురు కోరుతున్నారు.

## నేటి ప్రజావాణి కార్యక్రమం తాత్కలికంగా రద్దు

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నేడు జరుగనున్న ప్రజావాణీ కార్యక్రమాన్ని తాత్కలికంగా రద్దు పరిచినట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ గ్రూప్-2 పరీక్షల నేపథ్యంలో నేడు నిర్వహించే ప్రజావాణీ కార్యక్రమంను రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. జిల్లా అధికారులు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ గ్రూప్-2 పరీఓల విధులలో ఉన్నందున ప్రజావాణీ కార్యక్రమాన్ని తాత్కలికంగా రద్దు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి నేడు ప్రజావాణీ దరఖాస్తులతో కలెక్టరేట్ కార్యాలయానికి రావద్దని, అధికారులు అందుబాటులో ఉండరని ఆయన తెలిపారు.

## పొరపాటు ఓవైపు.. అధికారుల నిర్లక్ష్యం మరోవైపు..

**తీరా.. ఓ చంటిబిడ్డతల్లి గ్రూప్-2 పరీక్ష రాయకుండా వెనుతిరిగిన వైనం**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



పక్కపక్కనే రెండుపరీక్షా కేంద్రాలు తనకు శాపంగా మారడం ఒకవైపు అధికారుల నిర్లక్ష్యంతో తాను గ్రూప్-2 పరీక్ష వ్రాసే అవకాశాన్ని కోల్పోయిన ఓ బాలింత మహిళా అభ్యర్థి ఆవేదన వ్యక్తం చేసిన సంఘటన జనగామ జిల్లాకేంద్రంలో నెలకొంది. సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.... జనగామ జిల్లా కొడకండ్ల మండలం వస్త్రముతండాకు చెందిన భూక్య సునీత బాలింత అయినా తన చంటిబిడ్డతో కలిసి ఆదివారం ఉదయం గ్రూప్-2 పరీక్షకు అరగంట ముందే జనగామ పట్టణంలోని పక్కపక్కనే రెండు పరీక్షా కేంద్రాలు సెయింట్ మెరీస్, సాన్ మారియా పరీక్షాకేంద్రాలు ఉండగా పొరపాటున అరగంట ముందే సెయింట్‌మెరీస్ పరీక్షా కేంద్రంలోకి అభ్యర్థి భూక్య సునీత వెళ్లినట్లు తెలిపారు. కాగా, పరీక్షా సెంటర్‌లోకి వెళ్లి కోడ్‌నెంబర్, పరీక్షా హాల్‌లోకి వెళ్లగా ఇన్విజిలేటర్‌కూడా నెంబర్‌చూపించి



కూర్చోబెట్టారని, తీరా ఓఎంఆర్ షీటు బయోమెట్రిక్ సమయంలో అభ్యర్థి సెంటర్ మారిందని పరీక్షాకేంద్రం అధికారులు గుర్తించినట్లు తెలిపారు. అప్పటికే 45నిముషాల పాటు సెయింట్‌మెరీస్ సెంటర్‌లో సమయం వృధా అయ్యిందని, వెంటనే పక్కనే ఉన్న సాన్‌మారియా పరీక్షాకేంద్రంకు వెళ్లితే పరీక్షకు అధికారులు అనుమతించలేదని తెలిపారు. చంటిబిడ్డతో ఎన్నో వ్యయ ప్రయసలకోర్చి గ్రూప్-2 పరీక్ష రాసేందుకు 45నిముషాల ముందే పరీక్షాకేంద్రానికి వచ్చి పక్కపక్కనే ఉన్న పరీక్షాకేంద్రాలైన సెయింట్ మెరీస్, సాన్‌మారియాలు ఉండడంతో పొరపాటున వెళ్లినా కోడ్‌నెంబర్, క్లాస్‌రూం ఇన్విజిలేటర్‌కూడా అనుమతించి తీరా అభ్యర్థి సెంటర్ మారిందని అరగంట తరువాత గుర్తించడంపట్ల ఇది ఎవరి నిర్లక్ష్యం అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఎన్నోరోజుల నుంచి పరీక్షకు సిద్ధమై చంటిబిడ్డతో పరీక్ష రాసేందుకు ముందుగానే సెంటర్‌కు వచ్చి పొరపాటున ఒకసెంటర్‌కు బదులు మరోసెంటర్‌కు వెళ్లి తీరా పరీక్ష రాయకుండా వెనుదిరగడంపట్ల అభ్యర్థి సునీత కంటతడి పెట్టినా అధికారులు అనుమతించకపోవడం పట్ల పలువురు అధికారుల తీరుపట్ల అసహనం వ్యక్తంచేస్తున్నారు.